నానాదేశ రాజ్యాంగనిర్మాణములు

3803

342

కల్లూరి చంద్రమౌళి,

బి. యస్. సి. (ఎబర్డీన్)

నవవతి బ్రదర్స్,

బుక్‌సెల్లర్స్ అండ్ పబ్లిషర్స్,

తెనాలి

30.11.'43-
S. K. Thummala.

S. K. Thummala.

నానాదేశ రాజ్యాంగనిర్మాణములు

Village Congress Office.
Kuchipudi.

కల్లూరి చంద్రమౌళి,
బి. యస్. సి. (ఎబర్డీన్)

3803

నిడుబ్రోలు:
తాతా ముద్రాక్షరశాలయందు
ముద్రితము.

1933

సర్వస్వామ్యసంకలితము

వెల 10 అణాలు

సుమతి బ్రదర్స్,
బుక్‌సెల్లర్స్ అండ్ స్టేషనర్స్,
తెనాలి

3803

342
/
250.5 క్ర

వి. గ్రం. సం.
గ్రంథాలయమ్లో
కూచిపూడి

Date Slip.

LOCAL LIBRARY AUTHORITY GUNTUR

DISTRICT CENTRAL LIBRARY

or BRANCH LIBRARY

ACC No 3803 CI No 342

This book should be returned on or before the date last marked below or fines will be incurred.

లన్నియు వాని వాని సంప్రదాయముల కనుగుణ్యముగ ప్రజల స్వాయం నిర్ణయము పైననే గావింపబడిన వని నుడువుట సత్య

Checked '77

దూరము గాదు. ఇందు వలననే యీ ప్రభుత్వము లన్నియు ప్రజాను మతితో, ప్రజా కళ్యాణార్థము సాగింపబడు చున్నవని నుడువుటలో నతిశయోక్తి లేదు. వీనిని సక్రమముగ పరించి, గ్రాహ్యాపఱచుకొనిన తదుపరి మన భావి రాజ్యాంగ నిర్మాణ మెట్లు స్థాపింపబడవలెనో విస్పష్టమగును. మఱియు నా యీ దేశములతో బోల్చి చూచిన, మన రాజ్యాంగ నిర్మాణము నందలి లోటుపాటుల గమనింప గలుగుటయే గాక, వానిని సవరించి, సక్రమ విధానమున నమలు జఱుపు మార్గముల గూడ నరయు సావకాశము లేర్పడును. సంయుక్త ప్రభుత్వ ము లే పునాదులపైన స్థాపింపబడినది; రాష్ట్రములకును, కేంద్ర ప్రభుత్వమునకును గల అధికార, బాధ్యతా సంబంధములు; అన్యోన్యతను గాపాడుటకు గల రక్షణలు మున్నగువానిని గమ నింప గలుగుదుము. వీని నన్నిటిని సుస్పష్టముగ గమనించిననే గాని మన రాజ్యాంగ నిర్మాణ తత్వమును విమర్శించి, యిద మిత్థమని నిర్ణయింపజాలము. సుదృఢములగు కంకర పునాదు లపైగాక, పటుత్వము లేని యిసుక పునాదుల పైననే నిర్మింప బడిన భవన మెంత సుందరముగను, గాంభీర్యముగను బైకి గన్పించినను, కొలది కాలమునకే మూలమట్టముతో నేల గూలు చందమునే రాజ్యాంగ నిర్మాణ భవనమును గూడ ప్రజానుమతియను సుస్థిర పునాదులపై నిర్మింపబడక, కొలది వ్యక్తుల (ఎంత గొప్పవారైనను గావచ్చును) నిరంకుశ బాహ్యాధికార సైకత పునాదులపై నిర్మింపబడినదేయై ప్రజల పై

బలవంతముగ నంటగట్టబడుచో నచిర కాలమునసే నేల గూలక మానదు. తన్నిర్మాణమునకు వ్యయపఱచిన ధన రాసులు, శ్రమ ప్రయాసలు, విజ్ఞానము వృథా యగుటయే గాక అందు నివసింపవలసిన వారేక్షణమున, దాని క్రిందబడి నలిగి మర ణింపవలసి యుండునో యను నిరంతర భయ సంకటములకు గుఱిగాక తప్పదు.

ఈ గ్రంథమున స్విట్జర్ ల్యాండును గూర్చి యొకింత విపులముగ చర్చించితిమి. మన దేశమువలెనే యీ దేశము గూడ ప్రాచీన కాలమునుండియు వ్యవసాయమునే ప్రధాన వృత్తిగ గలిగియుండెను. ప్రజలు నిరాడంబరులు. క్లుప్తజీవిత ప్రియులు. కాబట్టియే కొంత విపులముగ నా దేశమును గూర్చి చర్చించితిమి. ఆదేశ రాజ్యాంగ నిర్మాణమును, తదాచరణ విధానమును, తన్మూలమున బ్రజలపై బ్రసరించు శక్తి, మార్పు లను గమనించినచో నట్టి విధానమే మన దేశ ప్రకృతి సంపదభి వృద్ధికిని, ప్రజల నైతికాభివృద్ధికిని దోడ్పడి, భావిభారతమును వివిధ కళలతో రంజింప జేయుటయే గాక, వివిధ దేశముల యెడ తన కర్తవ్యమును నిర్విఘ్నముగ నిర్వహించి, మానవ కళ్యాణమును, సర్వ మానవ సోదర భావమును నెలకొల్ప జేయుననుటలో నాశ్చర్యము గాని, అతిశయోక్తి గాని యుండదు. ఈ గ్రంథమున వివిధ దేశముల రాజ్యాంగ నిర్మా ణము లందలి ప్రధానాంశములనే బొందుపఱచితిమి. విపుల ముగ వివరముల దెలిసికొన నుత్సహించువారు ఆయా దేశము

లకు సంబంధించిన ప్రత్యేక గ్రంథముల బఠింపనగును. ప్రధానాంశములు సుస్పష్టముగ బోధపడుచో, తదితరాంశముల గ్రాహ్యపఱచుకొనుట సులభసాధ్యము. ఈ దృష్టిని మనమున నిడికొనియే కల్పితముగ ప్రతిదేశ రాజ్యాంగ విధానమున గల ముఖ్య సూత్రముల స్పష్టపఱచుటకు దోడుగ, కొన్ని పదములకు నిర్వచనములను గూడ గ్రంథారంభమున గావించితిమి. ఈ గ్రంథ పఠనము, హిందూ దేశ భావి రాజ్యాంగ నిర్మాణమును బఠశీలించి, సుస్పష్టముగ గ్రాహ్య పఱచుకొనుటకు దోడ్పడుచో నాయాశయము సఫలతను గాంచినదనియే విశ్వసించి, యానందించెదను.

గ్రంథకర్త,

కల్లూరి చంద్రమౌళి,

బి. యస్. సి. (ఎబర్డీన్).

విషయ సూచిక.

—♦ ప్రథమ ఖండము ♦—

		పుట.
1	రాజ్యముయొక్క పరిణామము	1
2	పదముల నిర్వచనము	12
3	ప్రభుత్వ విభజనము	28

—♦ ద్వితీయ ఖండము ♦—

1	ఆంగ్ల దేశ రాజ్యాంగ నిర్ణయము	67
2	కెనడా	80
3	ఆస్ట్రేలియా	87
4	దక్షిణాఫ్రికా	92
5	ఐర్లండు	98
6	అమెరికా	107
7	ఫ్రాన్సు	116
8	స్విట్జర్ ల్యాండు	124

దేశప్రియ

శ్రీ జతీంద్ర మోహన సేనుగుప్త

మహాశయులకు,

6-8-1933. చంద్రమౌళి.

నానాదేశ రాజ్యాంగ నిర్మాణములు.

—♦ ప్రథమ ఖండము. ♦—

రాజ్యముయొక్క పరిణామము.

ప్రాచీనకాలమున రాజ్యము దైవసంబంధమైనదనియు, రాజే భగవత్స్వమానుడనియు భావింపబడెను. ఇందువలన రాజు గావించిన సర్వకార్యములను ప్రజలు ప్రశ్నింపకయే అనుకరించుచుండెడివారు. కాని క్రమముగ సర్వదేశములందు నీభావములు మారెను. హిందూదేశమునగూడ ప్రాచీనకాలమున కొంతకాలము ఏకచ్ఛత్రాధిపత్యమును, తదుపరి కొంతమంది సామంతరాజులు వివిధప్రాంతముల పాలించుటయు, కొంతకాలము రాజు నామమాత్రుడుగనుండి, ప్రజానుసారము పాలించుటయు జరిగెను. ప్రస్తుతము పాశ్చాత్య ప్రభుత్వముల గూర్చియే నుడువుచుంటిమి గాన ఆదేశములలో రాజ్యాంగ భావపరిణామ మెట్లేర్పడినదియు, ముఖ్యముగ 16-వ శతాబ్దము నుండి నేటివఱకు జరిగిన మార్పులను సంగ్రహముగ వివరింతము.

16-వ శతాబ్దాంతమున రాజ్యమున ప్రజలకును, రాజునకును మధ్య గావింపబడిన యొక ఒడంబడిక యని భావింపబడెను. ఈఒడంబడిక సిద్ధాంతమునై (Social Contract Theory) ముగ్గురు ప్రధాన రాజకీయవేత్తల భావముల నిట వివరింతము.

1 థామస్ హాబ్సు 1588-1679 :— ఈ ఆంగ్ల రాజకీయవేత్త తన సిద్ధాంతములను (Leviathan) లీవియాథన్ అను గ్రంథమున బ్రకటించెను. ఈయన కాలమున ప్రజలు తమలో తాము కలహాముల బెంపొందించుకొని యుద్ధముల (Civil Wars) గావించుకొని పెక్కు బాధలకు గురియైరి. ప్రజల బాధలను గాంచి, హాబ్సు జాలిజెంది తన దేశీయుల భావి సుఖము—ముక్తి ఏకచ్ఛత్రాధిపత్యమునందే గలదని విశ్వసించెను.

ప్రథమమున ప్రజలు 'ఎవరికివారే' యను భావముల గలిగియుండి, మృగములవలె నొకరి నొకరు హింసించుకొనసాగెదలిడిరి. ఇందువలన తమకు వినాశము సంభవించునను భీతినిజెంది తమలో తామేకమై యొక ప్రభుత్వమును స్థాపించుకొనిరి. ప్రజలెల్ల రొకచో సమావేశమై, తమతమ వ్యక్తిగతములగు హక్కులను, అధికారములను, ఒక వ్యక్తికో-కొందఱివ్యక్తుల కూటమికో ఒప్పగించిరి. ఈ వ్యక్తియే రాజుగను, వ్యక్తుల కూటమియే పరిపాలనమును గావించు ప్రభుత్వముగను భావింపనగును. కాని "వీరు ప్రజల ఒడంబడికకు

సంబంధించినవారు గాక అట్టి ఒడంబడిక యొక్క ఫలితమే గాన వీరిపై — అనగా అట్టి రాజుపై తిరుగు బాటును గావించుటకు ప్రజలకు హక్కుగాని, అధికారముగాని లేదు. రాజు అతీతములగు నధికారములను కలిగియుండును గావున వానిని ప్రజ లనుకరింపక తప్పదు" అని హాబ్సు వాదించెను.

హాబ్సు సిద్ధాంతము శాసనిక సర్వాధికారమును మాత్రమే ప్రకటించెను గాని, రాజ్యాంగ సిద్ధాంతము నెంత మాత్రమును గమనింపలేదు. కాని వాస్తవమునకు శాసనిక సర్వాధికారమునకు మూలము — పునాది రాజ్యాంగ సర్వాధికారమే; అనగా ప్రజలయొక్క యిచ్ఛాశక్తియే. కావున రాజు ప్రజల యొక్క ప్రతినిధి యని నుడువదగును. ప్రజలు రాజునకు శాసనికాధికార మొసగవచ్చును. కాని అంత మాత్రమున రాజు నైతిక ధర్మములను గమనింపక, ప్రజల నణచివేయు నధికారమును గలిగియుండెనని నుడువజనదు. పౌర సంఘములు ప్రజలయొక్క రక్షణకొఱకును, క్షేమము కొఱకును ఏర్పఱుపబడినవి. ఈ యుద్దేశ్యములను రాజు నెఱవేర్పనిచో, ఈ సంఘమట్టి రాజును తొలగించి వేఱొకని నియమించుకొనుటకు సంపూర్ణాధికారమును గలిగియుండును. అట్టి రాజును తొలగించుట యన పౌర సంఘమును మార్పు గావించుటయని భావముగాదు. అనగా రాజ్యము, ప్రభుత్వమునకు పైసోపానమని భావింపవలెను. ప్రభుత్వమును మించినది రాజ్యము. వ్యక్తి యిచ్ఛకంటె రాజ్యము యొక్క యిచ్ఛ

గొప్పది. దీనిని బట్టి చూచినచో హాబ్సు, ప్రభుత్వమునకును, రాజ్యమునకును గల భేదమును గమనింపకపోగా, అట్టి భేదము లేదనియే భావించెను. రాజు మరణించిన వెంటనే రాజ్యము నశించునని హాబ్సు భావించెను. ఈయన గావించిన తప్పిద మిదియే.

2 జాక్‌లాక్ 1632-1704 :— ఈయన కూడ ఆంగ్లేయ రాజకీయ వేత్తయే. ఆంగ్ల దేశములో విప్లవము జరిగిన రెండు వత్సరములకు 1690-వ సంవత్సరములో 'పౌర ప్రభుత్వమను' గ్రంథమున తన సిద్ధాంతముల ప్రకటించెను. రాజు గావించిన దుండగములవలన తమకు సంభవించిన కష్టములను, బాధలను గమనించి, రాజ్యాంగనిర్మాణముపై ప్రభుత్వమును స్థాపించు టకు 2-వ జేమ్సు రాజును ప్రజలు దొలగింప యత్నించిరి.

"స్వభావసిద్ధముగ ప్రజలు ప్రాణము, ఆస్తి మున్నగు హక్కులను గలిగియున్నారు. వీనిని కాపాడుటకు న్యాయబద్ధ మగు వ్యక్తి గాని, కొందఱు వ్యక్తులు గాని అవసరము. వీనిని సంరక్షించుకొనుట కొఱకే ప్రజలు తమ హక్కులను, అధి కారములను రాజుయొక్క- హస్తగత మొనరించిరి. కాబట్టి ప్రజలు సహజముగ గలిగియుండిన హక్కుల యొక్క రక్ష ణము కొఱకే రాజ్య మేర్పడెను. ప్రజలు తమకుగల హక్కు లలో కొన్నిటిని మాత్రమే రాజు హస్తగత మొనరించి తస్మా లమున మిగిలిన హక్కులను సంరక్షించుకొన వాంఛించిరి. ప్రజలు ప్రాణము, ఆస్తి మున్నగువానిపై నతీతమగు నధికార

S. R. Thummala.

మును గలిగియుండలేదు గావున, హద్దులేని అధికారమును రాజున కొసఁగజాలరు. కాబట్టి హాబ్సు భావించినట్లు రాజు సర్వాధికార సంపన్నుడు గాజాలడు. రాజు నియమములు గల అధికారములను మాత్రమే గలిగియున్నాడు. రాజు తన ధర్మ మును సక్రమముగ నెఱవేర్పక, అక్రమ మార్గముల నవలం బించుచో, చట్ట సమ్మతముగ గూడ ఆయన వెంటనే తొల గింపబడవలసి యుండును. ఇట్టి స్థితిలో ప్రజలు తమ స్వభావ సిద్ధములగు నధికారములను, హక్కు-లను తాము మఱల తమ హస్తగత మొనరించుకొని, అట్టిరాజును పదభ్రష్టుని గావించి నూతన ప్రభుత్వమును స్థాపించుకొనవచ్చును." ఇదియే లాక్ సిద్ధాంతము. ఈ సిద్ధాంతము కొంత రాజనీత్యభివృద్ధిని జూపు చున్నది. రాజు ప్రజలతో సంబంధములేక సర్వ స్వతంత్రు డుగ నుండుననువాదము తప్పని యీ సిద్ధాంతము ధ్రువపఱచు చున్నది. అనగా, రాజును, ప్రజలును పరస్పరసంబంధమును గలిగియున్నారని నుడువుటచే, రాజ్యమునకును, ప్రభుత్వము నకునుగల భేదమును స్పష్టముగ వివరించెను.

మఱియు రాజు ప్రజలను శాసనానుసారముగ గూడ నణచవచ్చునను సిద్ధాంతమును గూడ లాక్ సమ్మతింపలేదు. శాసనాధికారానుసారము ప్రజలను రాజు బాధించుట, అణచి వేయుట నైతికముగ తప్పు గావచ్చునేమోగాని శాసనికముగ తప్పుగాదు గాన ప్రజ లట్టితఱి చట్టాను కూలముగ రాజును తొలగింప జాలరసి కొందరు వాదింపవచ్చును. కాని, రాజు

నకు తన అధికారమునకు పునాదిగ కొంత శక్తిగలదనియు, ప్రజలు పూర్తిగ రాజుయొక్క సర్వాధికారమును సమ్మతించి ననేగాని, ఆ సర్వాధికారమును రాజు చెలాయింప జనదనియు లాక్ వాదించెను. అనగా రాజ్యముయొక్క సర్వాధికారము రాజు (ప్రభుత్వము) యొక్క సర్వాధికారము గాజాలదు. లాక్ శాసనిక సర్వాధికారమును సమ్మతింపక, రాజ్యాంగ సర్వాధికారమును మాత్రము పూర్తిగ సమ్మతించెను. హాబ్సు శాసనిక సర్వాధికారమును, లాక్ రాజ్యాంగ సర్వాధికారమును సమ్మతించిరి.

జీన్ జాక్ రూసో— 1712 - 1777 :— ఈ స్విస్ రాజ్యాంగవేత్త తన సిద్ధాంతమును 'సాంఘిక ఒడంబడిక' (Social Contract) అను తన గ్రంథమున 1762 లో ప్రకటించెను. ఈయన హాబ్సు, లాక్, ల యొక్క సిద్ధాంతములను సమన్వయ మొనరింప యత్నించెను. అనగా రాజు యొక్క సర్వాధికారమును, ప్రజలయొక్క సంపూర్ణ స్వాతంత్ర్యముతో సమన్వయ మొనరించుటయే యీయన యాదర్శము. "ఒక సంఘము నేర్పఱిచి, యా సంఘము యొక్క సర్వశక్తితో, ఆ సంఘమునకు జెందిన ప్రతి వ్యక్తిని ఆ వ్యక్తియొక్క ఆస్తిని సంరక్షింపవలెను. ఇట్లు ప్రతి వ్యక్తియు, అందఱితో నైక్యమగుచు తన వ్యక్తి స్వాతంత్ర్యమును మాత్రము పూర్వమువలెనే స్థాపించుకొనవచ్చును". ఇది యే రూసో యొక్క ఆదర్శము.

"ప్రకృతి స్వభావ మానంద దాయకము. మానవ జీవితములో నిదియే సుఖదాయకమగు కాలము. ఈ కాల మున ప్రతి వ్యక్తియు సాంఘిక నియమములనుండి విముక్తుడై, సుఖమును సంపాదించుకొని కాపాడుకొనగలిగి యుండెను. ప్రకృతి స్వభావ మాదర్శనీయము గాన, ఈ స్థితికి మనమెంత సమీపముగనుండిన నంత సౌఖ్యవంతులుగ నుందుము కాని జనసంఖ్య అభివృద్ధిగాంచిన కొలదియు, మాన వుడు సంఘములో నిర్బంధముగ జేరవలసివచ్చెను. అందుపై తన సహజ స్వాతంత్ర్యమును విడిచిపెట్టవలసి వచ్చెను. మాన వుడు స్వతంత్రుడుగ జన్మించెను గాని సర్వదా బంధములలో దగులొ్కొని యుండెను".

కావున సాంఘిక ఒడంబడికవలన సహజ స్వాతంత్ర్య స్థానమున, పౌర స్వాతంత్ర్యము (Civil Liberty) స్థాపింపబడెను. ఈ ఒడంబడిక సంఘములో గల వ్యక్తులచే గావింపబడెను. అందు ప్రతి వ్యక్తియు సంఘమునకు తన వ్యక్తిత్వమును, సర్వశక్తిని, సమష్టి యిచ్చాను సారముగ నర్పించి, ప్రతి వ్యక్తిని సంఘమునుండి విభజింపజాలని భాగ ముగ గావించెను. కాబట్టి ప్రతి వ్యక్తియు తన హొక్కును సర్వ ప్రజలయొక్క స్వాధీనమునకే విడిచిపెట్టును గాని యొక వ్యక్తియొక్క స్వాధీనమునకు విడచిపెట్టడు. కావున హాబ్సు తలంచినట్లు రాజునకు గాక సంఘమునకే సర్వాధికారము గలదు.

సంఘము యొక్క యిట్టి సర్వాధికారమును విభజించుటకుగాని యితరుల హస్తగత మొనరించుటకుగాని వీలులేదు. కావున రాజు సామంతాధికారి — సేవకుడు మాత్రమే యై యున్నాడు. రాజ్యమును పాలించు శక్తి — ప్రభుత్వము — ఒక కమిషనువంటిది. దీని అధికారమును ప్రజలు తమయొక్క సర్వాధికార శక్తివలననే చెలాయించుచుండ వలయును. కాబట్టి ప్రజలీ యధికారమును తమ యిష్టాను సారము హద్దులలో నుంచవచ్చును; సవరింపవచ్చును; లేదా పూర్తిగ తొలగింపవచ్చును. ప్రభుత్వమునకు కార్య నిర్వాహకాధికారము మాత్రమే గలదుగాని శాసనికాధికార మెంతమాత్రమును లేదు. శాసనికాధికారము పూర్తిగ ప్రజల హస్తగతమై యున్నది. ప్రజలందఱొకచో సమావేశమైన వెంటనే సర్వాధికారమును వీరు స్వాధీనపఱచుకొని, రాజును వాని యధికారములనుండి తొలగించినట్లే తలంపవలయును. ఈ విధముగ రూసో సమష్టి సర్వాధికారమును, వ్యక్తులయొక్క పరిపూర్ణ స్వాతంత్ర్యముతో సమన్వయించెను. ఒక వ్యక్తి తా నొనరించిన దుష్టకార్యమునకు శిక్ష ననుభవింపవలసి యుండుచో, నట్టి తన శిక్షకు తానుగూడ, సమ్మతించిన సంఘమునకు జెందిన యొక వ్యక్తియే యని భావింపవలయును. ఏలన; తనకు శిక్షను విధించిన చట్టమును గావించిన సర్వాధికారిత్వమునకు ఈ వ్యక్తిగూడ నొక భాగస్వామియే.

ప్రజల సమష్టి ఇచ్ఛా ప్రాధాన్యమే రూసో యొక్క ప్రధాన సిద్ధాంతము. ఈ సిద్ధాంతము రాజ్యాంగ విధాన భావ పరిణామమునకు వికాసము నొసగెను. శాసనాధికారము ప్రజలదే. సమష్టి ఇచ్ఛానుకూలతను బొందిన చట్టమే నిక్కువమగు చట్టము. ఈ సమష్టి ఇచ్ఛను ప్రకటించుట కవకాశము ప్రజల సమావేశమునందే గలదు. ప్రతినిధుల సభ దీనిని పరిపూర్ణముగ ప్రకటింపజాలదు ఎన్నికల యనంతరము ప్రతినిధుల సమావేశములు సేవకులుగ గాక యజమానులుగ మారిపోవును. ప్రజల సమష్టిత్వమే నిక్కువమగు ప్రభువు. ప్రకృతి మానవులకు తన సభ్యులపై నధికార మొసగునటులే సాంఘికపు టొడంబడిక సభ్యులపై సంఘమునకు పరిపూర్ణాధికార మొసగును. సమష్టి ఇచ్ఛతో చెలాయింపబడినప్పుడీ పరిపూర్ణాధికారమే సర్వాధికార మనబడుచున్నది.

దీనిని బట్టి ప్రజలెల్ల నేకగ్రీవముగ నామోదించిన విషయములే చట్టములు గావలయునని భావింపవచ్చును. కాని సమష్టి ఇచ్ఛ సర్వసాధారణముగ నేకగ్రీవముగనుండ సవసరములేదని రూసో నుడివెను. ప్రథమమున గావించుకొనిన ఒడంబడికకు మాత్రమే సంపూర్ణముగ నేకగ్రీవత అవసరము. తదుపరి రాజ్యము స్థాపింపబడిన వెంటనే అందు నివసించు ప్రతి వ్యక్తియు నా ప్రభుత్వ విధానమును సమ్మతించెననియే భావింపవలయును. ఒక ప్రదేశమున నివసించుట యన, ఆ ప్రదేశమును పాలించుచుండు ప్రభుత్వమునకు లోబడి యుండు

K. R. Thummala.

టయే యని భావము. అట్టి రాజ్యమున ప్రభుత్వ మొక చట్ట మును గావింపవలయుననిన అధికసంఖ్యాకుల సమ్మతి చాలును. సమష్టి ఇచ్ఛయే (సమష్టి క్షేమమును వాంఛించును గాన) సకర్తృమగు సిద్ధాంతము.

హాబ్సు సిద్ధాంత మేకచ్ఛత్రాధిపత్యమును ప్రకటించెను. లాక్, సిద్ధాంతము రాజ్యాంగ నిర్మాణ ప్రభుత్వమును వాంఛించెను. కాని రూసో మాత్రము ప్రజల సర్వాధికారమును స్థాపించు సిద్ధాంతమును ప్రకటించెను. రూసో రాజ్యమునకును, ప్రభుత్వమునకు గల భేదమును స్పష్టపఱచెను. ఈయన ప్రజల సర్వాధికారమును స్థాపింపవలయునను వాంఛత్రో ప్రభుత్వ స్థిరత్వము నాశనమొనరించెను. ఈయన సిద్ధాంతసారము "ప్రభుత్వమునకు శాసనాధికారము లేదు. కార్య నిర్వాహకాధికారము మాత్రమే గలదు. ప్రభుత్వము చట్టముల గావింపజాలదు. అనగా, రాజ్యము యొక్క యిచ్ఛను ప్రకటింపజాలదు. ప్రబలంద ఱొకచో సమావేశమైన వెంటనే ప్రభుత్వము రద్దుపడును." కాని ప్రభుత్వము శాసనిక, కార్య నిర్వాహకాధికారముల రెంటిని గలిగియుండవలయును. హాబ్సు వలెనే రూసో కూడ సర్వాధికారము అతీతము — అవిభజనీయము అని నుడివెను. కాని హాబ్సు, ఈ సర్వాధికారము రాజు (ప్రభుత్వము) నకే చెందియుండ వలయునని నుడివెను. రూసో మాత్రము ప్రజలదే యని వక్కాణించెను.

Repalle. శ్రీరాములు

లాక్ వలెనే రూసో ప్రభుత్వమును, ప్రభుత్వమునకు పునాదిగనున్న అధికారమును అనగా శాసనిక సర్వాధికారమును, రాజ్యాంగ సర్వాధికారమును సమ్మతించెను. కాని లాక్ వ్యక్తుల హక్కులను భంగపరచని ప్రభుత్వపు సర్వ చర్యలు చట్ట సమ్మతములే యనియు, ప్రజలు అవసరము కొఱకు కొన్ని అధికారములను మాత్రము తామే యుంచు కొనిరనియు భావించెను. కాని రూసో సిద్ధాంతాను సారము చట్టము లన్నియు సమష్టి ఇచ్ఛపైననే ఆధారపడియుండును. ఈ యిచ్ఛను ప్రజల సమావేశమందు మాత్రమే ప్రకటింప వలయును. ప్రజలు తమ కవనరమైనపుడు మాత్రమే గాక సర్వదా సర్వాధికారులనియే ఈయన సిద్ధాంతము.

రూసో గావించిన ఈ సమష్టి ప్రజేచ్ఛా సిద్ధాంతమే ఫ్రెంచి విప్లవమునకు పునాది యాయెను. మఱియు అమెరికా వాసులను బూర్తిగ నాకర్షించెను. అమెరికా స్వాతంత్ర్య యుద్ధమిూ సిద్ధాంతములపైననే ఆధారపడి యుండెను. అమెరికా ప్రభుత్వ రాజ్యాంగ నిర్మాణ పత్రమునందు నేటికిని రూసో సిద్ధాంతములను స్పష్టముగ గాంతుము. ఈవిధముగ ప్రభువుల చిత్తాను సారముగగాక ప్రజల సమ్మతిపైననే ప్రభుత్వములు స్థాపింపబడవలయునని రూసో సిద్ధాంతమును ప్రకటించి నవీన ప్రజా ప్రభుత్వమునకు సుస్థిరమగు పునాదుల నేర్పరచెను.

నేడు ప్రతి స్వతంత్ర దేశమును తన యౌన్నత్యమును, గౌరవమును నిలువబెట్టుకొనుటకును, కాలము ననుసరించి

నాగరికతను బెంపొందించు కొనుటకును నేదో యొక విధమగు రాజ్యాంగ విధానమును గలిగియున్నది. ఈరాజ్యాంగ నిర్మాణ మేదో యొక రూపమున ప్రజాయత్తమై యున్నది. ఇట్టి రాజ్యాంగ నిర్మాణము వివిధదేశములయం దెట్లాచరణమం దున్నదో వివరించుటకు పూర్వము కొన్ని పదములకు వివర ముగ నిర్వచనము గావించుట యవసరము.

రాజ్యము (State).

"ఒక నిర్ణీత ప్రదేశమున నివసించుచు, నెల్లర కన్వ యించు చట్టములచేతను, సంప్రదాయముల చేతను ఐక్య మొనరింపబడి, తన హద్దులయందు గల ప్రజలపైనను, పదా ర్థములపైనను సర్వాధికారమును ప్రభుత్వము ద్వారా చెలా యించుచు, నితరదేశములతో యుద్ధములను, ఒడంబడికలను గావించుకొని పరస్పర సంబంధమును గలిగియుండు ప్రజయే రాజ్యము." ఫిల్లిమోర్.

హద్దులను గలిగియుండిన ప్రదేశములో సర్వాధికార మును గలిగియుండి, తన సౌకర్యము కొఱకు చట్టములను గావించుకొను ప్రజయే రాజ్యమనబడును. అనగా రాజ్యము నకు ప్రధానాంగములు, ప్రజలు, దేశము, చట్టములు, సర్వాధి కారము లనియే భావముగదా! ఇట్లు తాము గావించుకొనిన చట్టములను ప్రజలను సరించుటయే రాజ్యము యొక్క సారాంశము.

చట్టము - (Law.)

ప్రజా సౌకర్యార్థము ప్రభుత్వముచే గావింపబడి, యట్టి ప్రజలచే గౌరవింపబడు నియమములే చట్టము లనబడును. అనగా 'సమష్టి ప్రజేచ్ఛయే చట్టము'. ఇట్టి చట్టములకు మూడు మూలాధారములు గలవు.

(1) ఆచారము :— వంశపరంపరగను, సంప్రదాయాను సారముగను ఆచరణయందుంచబడు కార్యములే ఆచారము లగును. ఇది అధికసంఖ్యాకులగు ప్రజలయొక్క దృఢవిశ్వాస ముపై నాధారపడియుండును.

(2) న్యాయాధికారి గావించు చట్టము (Case Law). లోగడ న్యాయాధికారులచే గావింపబడిన తీర్పుల నాధార ముగ గొని, తన యెదుటనున్న నేరముపై తీర్పుజెప్పిన, అది ముందు రానున్న సమస్యలకు చట్టముగ నన్వయించును.

(3) శాసనసభలచే గావింపబడునవి (Statuatory Laws). ప్రజలచే నెన్నుకొనబడిన ప్రతినిధులు శాసనసభలలో సమా వేశమై గావించు నిర్ణయములే యీ చట్టములుగ మారును. ఇట్టి చట్టములను (శాసనములను) కాలానుగుణ్యముగ ప్రజాభి ప్రాయానుసారముగ ప్రతినిధులు శాసనసభలయందు గావించు చుందురు.

సర్వాధికారము (Sovereignty)

"ప్రజలయొక్క సమష్టి ఇచ్ఛానుసారము ప్రజా శ్రేయస్కరమునకే వినియోగించుటకు, సాంఘికనిర్ణయముచే రాజ్యమున కొసగబడిన సుప్రసిద్ధాధికారమే సర్వాధికార మనబడును." రూసో.

రాజ్యమునకు సంబంధించిన సకల వ్యవహారము లందును సర్వాధికారమును గలిగియుండి, యెల్లచట్టముల నమలు జరుపుటయే సర్వాధికార మనబడును. రాజ్యములో ఈ సర్వాధికారము ద్వివిధముగ బ్రకటితమగుచుండును.

(1) శాసనిక సర్వాధికారము (Legal Sovereignty).

(2) రాజ్యాంగ సర్వాధికారము(Political sovereinty)

(1) ప్రతిదేశమునందును చట్టములను గావించి, హాని నమలు జరుపునట్టి యధికారముండవలెను. చట్టమునకు సంబం ధించిన సర్వవిషయములందు నిదియే అంత్యాధికారము. దీనినే శాసనిక సర్వాధికార మందురు.

(2) చట్టమునకు మూలాధారమై, రాజ్యమునందలి సర్వశక్తుల మొత్తమునైయుండు సర్వాధికారమే రాజ్యాంగ సర్వాధికార మనబడును. అనగా ప్రజాశక్తియని వేరొకన వచ్చును.

ఉ:- ఒక చిన్నరాజ్యము గలదని భావింపుడు. అందు ప్రజాప్రతినిధులు గల శాసనసభగూడ నున్నదని భావింపుడు.

ఈ రాజ్యమునగల ప్రజలెల్ల రొకచో సమావేశమై, సక్రమ రూపముగల యొక తీర్మానము నేకగ్రీవముగ నామోదించి నప్పటికిని, ఆ తీర్మానమును న్యాయాధికారి అమలు జరుప జాలడు. కాని అదే తీర్మానము శాసనసభచే నామోదింప బడిన వెంటనే న్యాయాధికారి కది యిష్టమైనను, కాకుండి నను, ఆతీర్మానము ప్రకారమే తన తీర్పులను గావించుచుండ వలెను. అనగా ప్రజల సమావేశములో ప్రజాశక్తిని దెల్పు తీర్మానమే రాజ్యాంగ సర్వాధికారము. శాసనసభాతీర్మానమే శాసనిక సర్వాధికారము, శాసనసభకు ప్రజాశక్తి మూలా ధారమైనప్పటికిని, ఆశక్తి - నిర్మాణవంతమగు శాసనసభ ద్వారా ప్రకటింపబడనంతవఱకును అమలుజరుప వీలులేదు.

మఱియు నిట్టి సర్వాధికారము ద్వివిధముగ చెలా యింప బడుచుండును.

(1) ఆంతరంగికము (Intenal)

(2) బాహ్యము (External)

(1) దేశములోనున్న, ప్రజలందఱి పైనను, సర్వ విషయ ములందును సంపూర్ణాధికారము గలిగియుండుటయే ఆంత రంగిక సర్వాధికార మనబడును.

(2) ఇతర దేశముల వ్యవహారములలో - అనగా పరదేశ వర్తక, వ్యాపారముల విషయమునను, యుద్ధములు, సంధి, ఒడంబడికలు మున్నగు విషయములందును - సంపూర్ణాధి కారమును గలిగియుండుటయే బాహ్యసర్వాధికార మనబడును.

16 శ్రీరాములు. నాగాదేశ రాజ్యాంగ నిర్మాణములు

ప్రభుత్వము (Government).

చట్టములను గావించి, వాని నాచరణయందుంచి, అమలు జఱుపు అధికారమే ప్రభుత్వము. అనగా ప్రభుత్వము రాజ్యమునకు యంత్రము వంటిది. దీనికి మూడు ప్రధాన శాఖలు గలవు.

(1) శాసనాధికారశాఖ :— శాసన సభలద్వారా చట్టములను గావించుటయే. ఈ శాసనసభలు ప్రజలచే నెన్నుకొన బడిన ప్రతినిధులను గలిగియుండును. ఈ ప్రతినిధులు ప్రజాభిప్రాయమున కనుకూలముగ శాసనములను అవసరమైనప్పుడెల్ల గావించుచుందురు.

(2) న్యాయాధికార శాఖ :— శాసనసభలచే గావింపబడిన చట్టములను ధిక్కరించిన వ్యక్తులను విచారించి, వారికి చట్టానుసారము (క్రమమగు) తగు శిక్షలను విధించుచుండును.

(3) కార్య నిర్వాహక శాఖ :— శాసనసభ గావించిన సర్వ చట్టముల నమలు జఱుపుచుండును. శాసనసభలు గావించిన చట్టానుసారము న్యాయాధిపతులు విధించు శిక్షల ననుభవింపజేయుచు, జరిమానాల వసూలు పఱచుచు, తీర్పులనెల్ల నమలు జఱుపుచుండును. అనగా, దేశముయొక్క సర్వపరిపాలనాధికారమును ప్రభుత్వ హస్తగతమై, ప్రభుత్వముచే నిర్వహింపబడుచుండును.

K. R. Thummala.

రాజ్యాంగ నిర్మాణము (Constitution)

"చట్టముల ద్వారా, చట్టములవలన నేర్పఱుపబడిన రాజ్యాంగ సంఘ నిర్మాణమే రాజ్యాంగ నిర్మాణ మనబడును; అనగా దీనిలో చట్టముచే సమ్మతింపబడిన ధర్మములను, ప్రజల హక్కులను గాపాడుటకు శాశ్వతమగు సంస్థలను చట్టము గావించును." బ్రయిన్ ప్రభువు.

ప్రభుత్వాధికారములు, ప్రజల హక్కులు నీరెండింటికిని గల సంబంధములను నిర్ణయించు సిద్ధాంతములే రాజ్యాంగ నిర్మాణ మనబడును. రాజ్యాంగ నిర్మాణము వ్రాతమూలకముగగాని, ప్రత్యేకాధికారములను గలిగిన ప్రత్యేక చట్టముల సమూహాముగగాని యుండవచ్చును. నిక్కువమగు రాజ్యాంగ నిర్మాణమునకీ క్రింది అంగము లుండవలెను.

(1) ఏయే విధముగ వివిధ సంస్థలు నిర్మింపబడినవి?
(2) ఈ సంస్థల కొసగబడిన అధికారము లేవి?
(3) ఈ అధికారము లేవిధముగ చెలాయింపబడును?

ప్రభుత్వపు నిరంకుశాధికారమును హద్దులలోనుంచి, ప్రజలయొక్క ప్రధాన హక్కులను(Fundamental Rights) తాము నిరాటంకముగ వినియోగించు కొనుటకు గ్యారంటీ కొసగుటయే రాజ్యాంగ నిర్మాణముయొక్క ప్రధానోద్దేశమై యున్నది. ఇట్టి రాజ్యాంగ నిర్మాణమును సవరింపవలయు ననిన, నాల్గు విధానములు గలవు.

(1) శాసనసభ ద్వారా (కొన్ని హద్దులకు, నియమము లకు లోబడి) :— శాసనసభద్వారా మూడువిధములుగ సవరణ గావింపవచ్చును.

(అ) సవరణను విచారించుటకు కావలసిన సభ్యుల సంఖ్యను, ఆమోదించుట కవసరమగు నిర్ణీతసంఖ్యను, స్పష్ట ముగ వివరించి, ఆవిధముగ నామోదమును బడసిన సవరింప వచ్చును.

(ఇ) సవరణవిషయమై శాసనసభలో వివిధకక్షలకు తగాదా జనించుచో, సవరణను దీసికొనినచ్చిన సభ్యులు తమ సభ్యత్వమునకు రాజీనామా నొసగి, శాసనసభను రద్దుపఱి పించి, ఆసవరణపై క్రొత్త ఎన్నికలను జరిపించి, నూతన శాసనసభ నేర్పఱచుదురు. అప్పు డావిషయమున కనుకూలు రగు సభ్యులధిక సంఖ్యతో జయమును గాంచినచో, ఆసవ రణ శాసనము గావలయునని తప్పక ధ్రువపడునుగదా!

(ఉ) రెండుశాసనసభల సభ్యులు కలసి, సమావేశమై అధికసంఖ్యాకుల సభ్యులచే సవరణ నామోదించుట.

(2) నూటిగ ప్రజలవలన:— ఈవిధానము ద్వారించి విప్లవ సమయమున, ఆదేశమునందు పూర్తిగ నాచరణమునందుం డును. నేడు ముఖ్యముగ స్విట్జర్‌ల్యాండు, ఆస్ట్రేలియా, ఐర్లాండు దేశములందు గాననగును.

(3) సంయుక్తప్రభుత్వములోని అధిక సంఖ్యాకములగు రాష్ట్రముల వలన.— ఈవిధానము సంయుక్తప్రభుత్వము

లకు మాత్రమే అన్వయించునని వేఱుగ నుడువనక్కఱలేదు గదా! సర్వసంయుక్త ప్రభుత్వములందును (జర్మనీలోదప్ప) నేడీవిధానమమలులో నున్నది. ఈ నిర్ణీతము వివిధరాష్ట్రీముల లోని ప్రజలవలనగాని, వాని శాసనసభల సభ్యులవలనగాని గావింపబడును.

(4) ప్రత్యేకసమావేశము (Convention) వలన :— ఏసవరణను గావింపవలసియుండునో దాని కొఱకు మాత్రమే ప్రత్యేకసంఘము నొకదానిని నియమించి, దాని యిష్టానుసారము గావించుట.

స్వాతంత్ర్యము. (Liberty).

మానవులు తమ యభీష్టత్వమును స్థాపించుకొనుటకు (కాపాడుకొనుటకు) ఏర్పఱచుకొను వాతావరణమే స్వాతంత్ర్యమనబడును. అనగా హక్కులయొక్క ఫలితమే స్వాతంత్ర్యము. హక్కులు లేనిచోట, స్వాతంత్ర్యముండ జాలదు. స్వాతంత్ర్యము లేనిచో, మానవులు తమ వ్యక్తిత్వమును గమనింపక, కేవలము చట్టములకు బానిసలగుదురు. ఇందు వలననే, ఓటింగు అధికార మెక్కువగనుండి, రాజ్యాంగాధికారములు స్వల్పముగగల శాసనసభ కంటె, ఓటింగు (సమ్మతులు) అధికారము కొలదిగనున్నను, రాజ్యాంగాధికారములు ఎక్కువగల శాసనసభ ప్రజలయనుమతి నెక్కువగబడసి, వారిచే బ్రేమింపబడి, గౌరవింపబడును.

ఈ ప్రపంచమున జన్మించిన ప్రతి వ్యక్తియు, తన శ్రేయస్సుకొఱకు, స్వయముగ నాలోచించుకొనుటకు మనస్సును, ఈభావముల నాచరణయం దుంచుకొనుట కిచ్ఛాశక్తిని గలిగియున్నాడు. ఒక వ్యక్తిని, తన సమ్మతిలేనిదే మఱియొక వ్యక్తి బానిసగ గావించుకొనుట ప్రకృతి విరుద్ధము, నైతిక దూరమునై యున్నది. తమతమ సౌఖ్యముల నేర్పఱచు కొనుటకు, సర్వజనులు సమానమగు హక్కులతో జన్మించిరి. ప్రతి వ్యక్తియు తన స్వాతంత్ర్యమును స్థాపించుకొని, హక్కులను గాపాడుకొనుటకే ప్రభుత్వ మేర్పఱుపబడెను. కాన ప్రజానుమతిపైననే ప్రభుత్వ మేర్పడవలెను. స్వాతంత్ర్య స్థాపనమే సమానత్వము. ఈ విషయములు ప్రతివాని హృదయము నందును సుస్థాపితములు గావున, నివి సర్వ యుగములందును, సర్వ ప్రదేశములందును సత్యములే యైయున్నవి.

స్వాతంత్ర్యము వ్యక్తి సత్ప్రవర్తనము నభివృద్ధిగావించి సంఘశ్రేయమును బెంపొందించును. కాబట్టియే యిది వాంఛనీయము. ఒకవ్యక్తిగాని, కొలదిమంది వ్యక్తుల సమూహము గాని, మిగిలిన ప్రజలపై పరిపాలనాధికారమును చెలాయించునపుడు, సామాన్యప్రజలలో బెక్కుమంది దీనిని గర్హింపకమానరు. అందువలన దేశశాంతికి భంగము గలుగును. ఏయొక్క వ్యక్తికిగాని, పరిపాలనమునందు నియమములులేని యధికారము నొసగ జనదు. అట్టివ్యక్తి యెట్టి మహానుభావుడైనను, కొలదికాలమున కెప్పుడో యొకప్పుడీ అధికారమును

దుర్వినియోగ మొనరింపవచ్చును. తన వ్యవహారములను జక్కబఱిచు కొనుటలో బ్రతి వ్యక్తియు నిపుణత్వమును గలిగి యుండును గావున, తన కెట్టి ప్రభుత్వము — ఎట్టి శాసన ములు లాభదాయకములో బాగుగ గమనింపగలడు. కాబట్టి సర్వ ప్రజలచే (కనీసము గరిష్ఠసంఖ్యచే) నామోదింపబడిన శాసనములు, ప్రభుత్వములును మాత్రమే ఉత్తమోత్తమములు.

అసమానత్వము ద్వేషమును - అసంతృప్తిని - బెంపొందించును. అసంతృప్తి దేశశాంతిని భంగపఱిచి, కల్లోలముల కును, విప్లవములకును, కారణమగును. సమానత్వ మన్ననో, వికాసవంతములగు నూతన భావములను బెంపొందించి, దేశ మునకు శ్రేయము నొనగూర్చుటయే గాక ప్రజలలో సేవా భావమును, శాంతి భావమును బెంపొందించును.

ప్రజా ప్రభుత్వమే, న్యాయ్యమును, శాంతిని స్థాపింప గలదు. ఇందు నే యొక వ్యక్తిగాని, తెగగాని, తదితరుల కప కారమును గావింపగలుగునంత బలవత్తరముగ నుండజాలదు గాన, న్యాయము గలుగును. ప్రతి వ్యక్తియు తనకు శ్రేయము నొనగూర్చు విషయములనే నిర్ణయించుకొని వాని నాచరణ యందుంచును కావున శాంతి యేర్పడును. స్వాతంత్ర్యము, సమానత్వము, మున్నగు సిద్ధాంతముల పటుత్వమును, వాని ఫలములను బట్టియే విశ్వసింపనగును.

స్వాతంత్ర్యములోని తెగలు (Various kinds of Liberty).

(1) వ్యక్తి స్వాతంత్ర్యము:- పెక్కు- మందికి, చాల విషయములలో నీ స్వాతంత్ర్యము నేడు లభించుటలేదు. పేదవాడు గనున్న యొక వ్యక్తి న్యాయము కొఱకు, న్యాయస్థానమున కేగవలయు ననిన చో కొంత ధనవ్యయ మవసరము. కావున పేదవాని ధనాభావమీ యవకాశము నొసగమిచే, తనకు అక్రమమును, అన్యాయమును జఱుగుచుండి నప్పటికిని, చేతులు ముడుచుకొని కూర్చుండవలసినదే గదా! ఇట్టి సందర్భమున ప్రభుత్వమీ వ్యక్తికి వలయు ధనమునైనను, అవకాశమునైనను, ఒసగవలయును. లేదా ప్రభుత్వము తన న్యాయవాదులచే నుచితముగ కేసును వాదించు నట్లుచేసి, యితర వ్యయములు లేకుండ జేయవలెను.

కొన్ని నేరములలో ప్రభుత్వము హామీలను, జామీనులను గోరుచుండును. పేదవానికి జామీను దొరకుట దుర్లభము. హామీనొసగుట అసంభవము. ఇట్టితఱి తాను నిశ్చయముగ నేరస్తుడు గాకపోయినను, శిక్ష ననుభవింపకతప్పదు. ఈ విషయమున గూడ పేదలకు ప్రభుత్వము తగు సాయమొనరింపవలయును.

(2) రాజ్యాంగ స్వాతంత్ర్యము:- రాజ్యమునకు సంబంధించిన సర్వ విషయములందును చురుకుగ పాల్గొనుట కధికారమును గలిగియుండుటయే దీని ప్రధానోద్దేశము. దీనికి గాను రెండు విషయము లవసరములు.

(1) నిర్బంధోచిత విద్య ప్రతివ్యక్తికి నొసగవలయును. ఇందువలన ప్రభుత్వ వ్యవహారములను బాగుగ గమనింప గలుగుట కవకాశమును, తమ భావముల స్పష్టపఱచుటకు శక్తిని ప్రతి వ్యక్తియు గలిగియుండును.

(2) ప్రతివ్యక్తికిని సత్యమైనట్టి వార్తలనే లభింపజేయ వలయును. ఇందుపై తాను సత్యమగు వ్యాఖ్యానమును గావిం చుట కవకాశమును గలిగియుండును.

(3) ఆర్థిక స్వాతంత్ర్యము :- ప్రతి వ్యక్తియు తన జీవనో పాధికి వలయు నాహార పదార్థములను సంపాదించుకొనుట కవకాశములను, రక్షణలను ప్రభుత్వ మొసగవలయును. అనగా వాణిజ్య, వ్యాపారములందు పూర్తిగ ప్రజల కవకాశ ముల నేర్పఱచుటయే. ప్రజలచే వివిధవృత్తుల నవలంబింపజేసి వానిని అభివృద్ధిపఱచులాగున జేయవలెను. ఆర్థిక ప్రభుత్వము గూడ ప్రజల వ్యక్తిగత హక్కులకు లోబడియే యుండవలెను. చట్టములను నిర్బంధముచే గాక సహకారము తోడనే గావించు చుండవలయును.

(4) సమానత్వము :- వ్యక్తులకు ప్రత్యేకమగు హక్కు లను, అధికారములను ఒసగక అందఱికిను సర్వ విషయము లందును సమానమగు నవకాశముల నొసగుచు, నవి విరివిగ వారికి లభ్యపడునట్లు చేయవలయును.

(5) స్వాతంత్ర్యము :- ఆలోచనములకును, భావములకును, సమావేశములకును, ఉపన్యాసములకును, సంపూర్ణ స్వాతం

త్ర్యమును ప్రభుత్వ మొసగవలయును. తమకు వ్యతిరేకముగ కొంతమంది ప్రజలకు బోధింతురను సాకు ప్రభుత్వము చెప్ప వచ్చును. కాని, కొంత నైతికలోపము లేనిదే యే ప్రభుత్వ మును ప్రజల భక్తివిశ్వాసములను గోల్పోవజాలదు. వాక్స్వా తంత్ర్యము నరికట్టుచో, దేశమున రహస్య విప్లవము ప్రబలును. ఇది, స్వేచ్ఛాభావ ప్రకటనము కంటె వేయిమడుగుల హానిని గావించును. మఱియు తనతో నిరంతరము సహకారమును గావించి, తన్ను భూషించుచు నుండువారివలన గాక, తనకు వ్యతిరేక కక్షలోనుండి, నిర్మల హృదయముతో తనను విమ ర్శించు వ్యక్తులనుండియే, ప్రభుత్వ మెక్కువగ నేర్చుకొనును. ఇట్టివారి సద్విమర్శనా పూరితములగు సత్యభావముల నణచి వేయుట యన ప్రభుత్వము తన శ్మశానమును స్వయముగ నిర్మించుకొనుటయే. ప్రజ లెప్పుడును విప్లవములను, తిరుగు బాట్లను గావింప నొల్లరు. ప్రస్తుత ప్రభుత్వము లోపభూయిష్ఠ మనియు, కొలదిమంది వ్యక్తుల స్వార్థముకొఱకు ప్రజాకంటక ముగ పాలించుచున్నదనియు విశ్వసించినప్పుడే ప్రజలట్లు గావిం తురు. ఇట్లు చేయుటలో ప్రజ లెప్పుడైన పొరపడి తప్పు గావింపవచ్చునేమో గాని, యది వారల నేరము మాత్రము గాదు. కావున సర్వ విషయములందును ప్రభుత్వము ప్రజలకు సంపూర్ణ స్వాతంత్ర్యము నొసగుటయే యుక్తమును, శ్రేయ స్కరమునై యున్నది.

ప్రజా పరిపాలనము. (Democracy).

రాజ్యములోని పరిపాలనాధికారమును, ఒక తెగకు గాని, కొన్ని తెగలకుగాని గాక, దేశములోని ప్రజల కందఱికు చట్ట సమ్మతముగ నొసగునట్టి ప్రభుత్వమే ప్రజా పరిపాలన మనబడును.

ప్రజలకొఱకు ప్రజలచే నేర్పఱుపబడిన ప్రజాప్రభుత్వ మును ప్రజాపరిపాలన మనవచ్చును. దేశములోని ప్రతి వ్యక్తియు రాజ్యాంగ విధానమునం దధికారమును గలిగి యుండి, ప్రభుత్వనిర్మాణ నిర్వహణములయందు తన సమ్మ తిని బ్రకటింప నవకాశమును గలిగియుండును.

ప్రజాపరిపాలనము వలన లాభములు.

1 ప్రతివ్యక్తియు శాసనసభల ద్వారా తన భావములను స్వేచ్ఛగ బ్రకటింపజేయు నధికారమును గలిగియుండును. అనగా ప్రతివ్యక్తియు పరిపాలనా విధానమున బాధ్యతను గలిగియుండును.

2 సామాన్యముగ దేశము, ప్రభుత్వము విప్లవములకు గుఱిగాదు.

కొలదిమంది దీనిని పామరులయు, అజ్ఞానులయు ప్రభుత్వమనియు, అందువలన నష్టదాయక మనియు నుడువు దురు. కాని సామాన్య ప్రజలకు బాధ్యతను బెక్కు అవకాశ ములను ఒసగుటయేగాక సక్రమవిద్యావిధానమును, అద్దానిని

ప్రతివ్యక్తియు సంపాదించుకొను నవకాశము నొసగుచో; నిట్టి యాటంకముల కవకాశముండదు.

ప్రజాపరిపాలమును దుర్వినియోగపరచకుండుటకు రక్షణలు.

నేటి ప్రజాపరిపాలనమునం దిట్టి రక్షణలు త్రివిధములు.

1 శాసనములను, సవరణలను సూటిగ ప్రజల యెదుట బెట్టి వారి యిష్టానుసార మమలు జరుపుట (Referendum).

2 ప్రజలే స్వయముగ శాసనములు మున్నగు వానిని ప్రవేశపెట్టి అమలుజరుపుట (Initiative).

3 ప్రజాప్రతినిధులు వారి యధికారములను దుర్వినియోగ పరచినపుడు వారి సభ్యత్వమునుండి మానుకొనునట్లుచేయుట (Recal).

రక్షణల వలన లాభములు.

1 ప్రజలు తమ సమ్మతుల నొసగు నధికారము నపుడపుడు మాత్రమే గలిగియుందురు. కాని భావనాచర్యలు ఎడతెగక నిరంతరము జరుగుచుండుటచే ఒక యెన్నికకును మఱియొక యెన్నికకును మధ్యకాలమున భావములలో బెక్కు మార్పులు జరుగుచుండ వచ్చును. రక్షణమూలమున సమయానుకూలముగ ఈ భావములను ఆచరణయం దుంచుట కవకాశము లభించును.

2 ప్రజలు తమ ప్రతినిధులయందు విశ్వాసమును గోల్పో యి నపుడు వారిని తొలగించి మరల యెన్నికలను జరపించుట కవకాశముండును.

3 ప్రజాప్రతినిధి, ప్రజాభావములకు విరుద్ధమగు భావము లను తాను హృదయపూర్వకముగ విశ్వసింపవచ్చును; లేదా ప్రజలభావములకు విరుద్ధముగ చెడుతలంపుతో ప్రవర్తింప వచ్చును; లేదా ప్రజల భావములకు బుద్ధిపూర్వకముగ నపార్థ ములను గల్పింపవచ్చును. రక్షణలు ఇట్టివాని కవకాశ మొసగవు.

4 పెక్కు ప్రభుత్వములలో ప్రస్తుతము ప్రతినిధులు అవ కాశము లేమిచే తమంతట దాము శాసనములు మొదలగు వానిని ప్రవేశపెట్టక, ప్రభుత్వము ప్రవేశపెట్టిన శాసనములను, సవరణలను, ఆమోదించుటయో లేక త్రోసిపుచ్చుటయో గావించుచుందురు.

5 రాజ్యాంగకర్తల కూటమి, వ్యక్తుల స్వతంత్రభావము లను బ్రకటించుట కవకాశము నొసగక పోవచ్చును.

పైన బేర్కొనబడిన లోపములలో కొన్నిగాని, అన్ని యుగాని నవీనప్రజా ప్రభుత్వములయందు గాంతుముకాబట్టియే ప్రజాప్రభుత్వములలో పైరక్షణలయొక్క యావశ్యకత యేర్పడెను.

నేడు ప్రజాపాలనము ననుభవించుచుండిన ప్రతిదేశమును ఐదు ప్రధాన విభజనములుగ విభజింపవచ్చును. వానిని దిగువ వివరింతము.

1 రాజ్యాంగనిర్మాణ మన్వయించు రాజ్యముయొక్క స్వభావము.

ప్రపంచమున నేడు స్వాతంత్ర్యము ననుభవించుచుండిన ప్రభుత్వములను ద్వివిధములుగ విభజింపవచ్చును.

(అ) ఏకప్రభుత్వము (Unitarism).

(ఆ) సంయుక్తప్రభుత్వము (Federalism).

వీని నాచరణమునం దుంచుటలో ప్రతిదేశమును తన నైజస్వభావమును, పరిస్థితులను, సంప్రదాయములను బట్టి వివిధములగు మార్పులతో తన ప్రభుత్వమును నడిపించుకొనుచున్నది.

(అ) ఏకప్రభుత్వము (Unitary Government).

ఏకప్రభుత్వవిధానమునందు సర్వవిధములగు నధికారములను కేంద్రప్రభుత్వమే గలిగియుండును. శాసనముల రద్దుపఱచుట, సవరించుట, నూతనశాసముల గావించుట, స్థానిక సంస్థల కధికారముల నొసగుట, వానిని అవసరమైనప్పుడు రద్దుపఱచుట మున్నగు సర్వాధికారములను కేంద్రప్రభుత్వమే కలిగియుండును. అనగా కేంద్రప్రభుత్వము దేశమునకు సంబం

ధించిన సర్వ ఆంతరంగిక వ్యవహారములను, పరదేశములతో సంబంధించిన బాహ్యవ్యవహారములను, తన హస్తగతము గావించుకొని తన యిష్టమువచ్చినట్లు వ్యవహారములను నడపుచు సర్వాధికారములను చలాయించుచుండును. తన అధికారములను క్రింది స్థానిక సంస్థల కిచ్చిపుచ్చుకొనుటయందును, ఇతర ప్రభుత్వములతో సంధిషరతులను గావించుకొనుటయందును, తానే సర్వాధికారములను గలిగియుండును. ఇట్టితెగకు చెందిన ప్రభుత్వమును ఆంగ్లదేశమునందును దక్షిణాఫ్రికా, న్యూజిలాండు, ఐర్లండు దేశములందును, ఫ్రాన్సు, ఇటలీదేశములందును నేడు గాంచనగును. ఈదేశములందలి స్థానిక సంస్థలు చట్టనిర్మాణాధికారములను గలిగియుండక కేంద్రప్రభుత్వపు చట్టములకు లోబడి శాసనములను గావించుకొనుటకే అధికారములను గలిగియుండును. ఆంగ్లదేశమున కేంద్రప్రభుత్వము పార్లమెంటే. ఇచ్చట స్థానిక సంస్థలు పెక్కు అధికారములను గలిగియుండినప్పటికిని ఇవన్నియు పార్లమెంటునకు లోబడియేయుండును.

స్వపరిపాలనము, శాసనాధికారము, కార్యనిర్వాహకత్వము, న్యాయాధికారము పార్లమెంటు హస్తగతమైయున్నవి. పార్లమెంటు తన చిత్తానుసారము పరివర్తింపవచ్చును. ఏకప్రభుత్వము యొక్క ముఖ్య లక్షణములు :—

1 కేంద్ర ప్రభుత్వమగు పార్లమెంటు సర్వాధికారములను గలిగియుండుట.

2 స్థానిక సంస్థలలో నిట్టి సర్వాధికారము లోపించి యుండుట.

సంయుక్త ప్రభుత్వము. (Federal Government).

కొన్ని రాష్ట్రములుకలసి తమలో తాము కొన్ని షరతులను గావించుకొని, కేంద్ర ప్రభుత్వము నేర్పరచు కొనుటయే సంయుక్త ప్రభుత్వ మనబడును. అనగా రాష్ట్రాధికారములను స్థాపించుకొనుచు, జాతీయైక్యతను, అధికారమును, సుస్థిరముగ స్థాపించుకొనుట కేర్పడిన కేంద్ర ప్రభుత్వము. సంయుక్త ప్రభుత్వమునందు కేంద్ర ప్రభుత్వము సర్వాధికారములను గలిగియుండక కొన్ని నియమములకు లోబడిన అధికారములను మాత్రమే కలిగియుండును. అనగా సంయుక్త ప్రభుత్వము యొక్కయు, అట్టి ప్రభుత్వమును గావించుకొనిన రాష్ట్రములు, లేక సంస్థానముల యొక్కయు, అధికారములు విడివిడిగ విశదీకరింపబడి యుండును. ఈ విభజనమును గావించుటకొక అధికారి గావలసియుండును. ఈ యధికారియే రాజ్యాంగ నిర్మాణ పత్రము (Constitution). సంయుక్త ప్రభుత్వ మొక సంధివంటిది. రాజ్యాంగ నిర్మాణ పత్రములో రాష్ట్రములు-సంస్థానములు-సంయుక్త ప్రభుత్వము వీని అధికారములు స్పష్టముగ వివరింపబడియుండి, ఉభయ ప్రభుత్వములును, రాజ్యాంగ నిర్మాణ పత్రమునకు లోబడియుండును. అనగా రాష్ట్ర శాసనసభలు గాని, సంయుక్త ప్రభుత్వ శాసనసభలు గాని, రాజ్యాంగ నిర్మాణ పత్రమును మార్పు గావించునట్టి యధికారమును కలిగియుండ జాలవు. రాష్ట్రము

లకు, రాష్ట్రములకు మధ్య నేర్పడు వివాదములను, రాష్ట్రము లకు సంయుక్త ప్రభుత్వమునకు మధ్య నేర్పడు వివాదములను పరిష్కరించుటకును, రాజ్యాంగ నిర్మాణ పత్రమును నిర్వ చించుటకును అధికారమును కలిగియుండు సంస్థ యొకటి యేర్పడి యుండవలయును. దీనినే న్యాయాధికారులు గల సర్వాధికార న్యాయస్థాన మందుము. (Supreme court of judges).

పరిపూర్ణావస్థను గలిగియుండు సంయుక్త ప్రభుత్వము త్రివిధములగు ప్రధాన పద్ధతులపై నాధారపడి యుండును.

1 రాజ్యాంగ నిర్మాణ పత్రము యొక్క సర్వాధికా రము:- అనగా సంయుక్త ప్రభుత్వ స్థాపనమునకు మూలకా రణమగు రాజ్యాంగ పత్రము యొక్క సర్వాధికారము.

2 రాష్ట్రముల యొక్కయు, వాని సంయోగముచే నేర్పడిన సంయుక్త ప్రభుత్వము యొక్కయు అధికార విభజ నము. ఏ యే యధికారములను విడివిడిగ రాష్ట్రములును, సంయుక్త ప్రభుత్వమును గలిగియుండవలయును.

3 రాష్ట్రములకు, సంయుక్త ప్రభుత్వమునకు మధ్యను, రాష్ట్రములకు రాష్ట్రములకు మధ్యను తటస్థించు వివాదము లను బరిష్కరించుటకు సర్వాధికారములను గల న్యాయ స్థానము. సంయుక్త ప్రభుత్వ విధానమును గల దేశము లీ ప్రధానాంశముల నెల్ల గలిగియుండవలెను. కాని దీనిలో గూడ కొన్ని మార్పులతో తమ తమ పరిస్థితులకును, సంప్రదాయ

ములకును, అనుకూలముగ గావించుకొనిన సంయుక్త పరిభుత్వములను గల దేశములు గలవు.

అమెరికా, స్విట్జర్ల్యాండు, జర్మనీ, కెనడా, ఆస్ట్రేలియా మున్నగు దేశము లిట్టి సంయుక్త పరిభుత్వములను గలిగియున్నవి.

స్థానిక పరిభుత్వమునకు, రాష్ట్ర పరిభుత్వమునకును గల భేదము నిట మనము స్పష్ట పఱుపవలెను. బలవత్తరమగు స్థానిక పరిభుత్వములను గలిగియున్న ఏక పరిభుత్వములు గలవు; సంయుక్త పరిభుత్వములును గలవు. ఏక పరిభుత్వమగు ఆంగ్ల దేశమును, సంయుక్త పరిభుత్వమగు అమెరికాయు నిట్టి స్థానిక పరిభుత్వములను గలిగియున్నవి. కాని ఏక పరిభుత్వమగు ఫ్రాన్సులో నిట్టి బలవత్తరమగు స్థానిక పరిభుత్వములేదు. కేంద్రపరిభుత్వమునకు సర్వవిధముల లోబడి, తన పరిపాలనమును, ఆ హద్దులలో గావించుకొను ప్రభుత్వమే స్థానిక ప్రభుత్వము. కాని రాష్ట్ర ప్రభుత్వమన, కేంద్ర పరిభుత్వమునకు పూర్తిగ లోబడక, తన వ్యక్తిత్వమును కొంత వఱకు స్థాపించుకొనుచు, జాతీయైక్యతకొఱకు కేంద్ర ప్రభుత్వమగు సంయుక్త పరిభుత్వమునకు కొన్ని అధికారముల నొసగుటయే.

సంయుక్త పరిభుత్వములోని భిన్న విధములు :-

కాల పరిస్థితులను బట్టియు, దేశములను బట్టియు, సంయుక్త పరిభుత్వము వివిధములగు మార్పులను గలిగియుం

డును. తమ వలన నేర్పడిన సంయుక్త ప్రభుత్వము, వివిధ రాష్ట్రములకును ప్రధాన లక్ష్యముగదా! సంయుక్త ప్రభుత్వములు తమలో దాము త్రివిధములగు విభేదములను గలిగి యుండును.

(1) రాష్ట్రములకును, సంయుక్త ప్రభుత్వమునకును మధ్య అధికారములను విభజించు విధానమునందు.

(2) రాష్ట్రములును, సంయుక్త ప్రభుత్వములును గావించు కొనిన నిర్మాణ పత్రము యొక్క సర్వాధికారమును కాపాడు విధమునందు.

(3) రాజ్యాంగ నిర్మాణ పత్రములోని చట్టములను (సూత్రములను) మార్పు గావించుటకును, రద్దు పరచుటకును, నూతన చట్టములను గావించుటకును ఏర్పఱచుకొను మార్గములందు.

అధికారములు.

అధికార విభజనము ద్వివిధముగ గావింపవచ్చును.

(1) రాజ్యాంగ నిర్మాణ పత్రమే, సంయుక్త ప్రభుత్వమునకు గల అధికారములను స్పష్టపఱచి, మిగిలిన వానిని రాష్ట్రములకు విడిచిపెట్టవచ్చును; లేదా రాష్ట్రముల అధికారములను స్పష్టపఱచి, మిగిలిన వానిని సంయుక్త ప్రభుత్వమునకు విడిచిపెట్టవచ్చును. ఈ విడచిపెట్టబడిన అధికారములే "Residuary Powers" "మిగిలిన అధికారములు" అనబడును. ఈ అధి

కారములను స్పష్టపఱచుటలో నుద్దేశ్యము మాత్రమట్టి యధి కారములకు లోబడి, హద్దులను గలిగియుండునట్లు గావించు టకే. కెనడాలోవలె రాష్ట్రీముల అధికారములను స్పష్టపఱ చుటయందలి రాజ్యాంగ నిర్మాణ పత్రము యొక్క ఆదర్శము రాష్ట్ర ప్రభుత్వముయొక్క అధికారములకు హద్దుల నేర్పఱచి సంయుక్త ప్రభుత్వమును బలపఱచుటయే. ఇందువలననే కెన డాలో సంయుక్త ప్రభుత్వమును గావించుకొనిన వ్యక్తి గత ప్రభుత్వములు సంస్థానము లని పిలువబడక రాష్ట్రీము లనియే పిలువబడుచున్నవి. రాష్ట్రీముల అధికారములను నిర్ణయించి, వానికి హద్దుల నేర్పఱచి, కేంద్ర ప్రభుత్వమగు సంయుక్త ప్రభుత్వమును బలపఱచి మిగిలిన యధికారములన్నెల్ల సంయుక్త ప్రభుత్వమునకే యొసగినచో జాతీయైక్యత బలపడి, కేంద్రీకరింపబడిన అధికారములను, ఆదర్శములను గలిగియుండి జాతీయ వికాసము అభివృద్ధిగాంచును. ఇందువలన ఐకమత్య మేర్పడుటయే గాక రాష్ట్రీములు తమ చిత్తానుసారము, విడి విడిగ సంచరించి, స్వల్ప విషయములలో గూడ తమ మాట పట్టింపులకు వివాదములను గల్పించుకొని జాతీయైక్యతను నాశన మొనరించి, స్వాతంత్ర్యమును పరుల కొప్పగించుట కవకాశమును గలిగియుండవు. మఱియు తమ తమ స్వాతంత్ర్య ములను, అధికారములను శక్తులను విచ్ఛిన్న మార్గములను విని యోగించి కోలోపోవటకుగూడ అవకాశములుండవు. పూర్వము

హిందూదేశ మిట్టి జాతీయైక్యతను గలిగియుండక, చిన్న చిన్న సామంత రాజులు తమలో దాము వివాదములు పడి దేశమును పర రాజుల హస్తగతము గావించి, తమ స్వాతంత్ర్యమును దేశ స్వాతంత్ర్యమును గోల్పోయి బానిసత్వమునకు లోనైరి.

ఇట్టి మిగిలిన యధికారములను కలిగియుండిన సంయుక్త ప్రభుత్వము, ఏక ప్రభుత్వమునకు దగ్గఱగ నుండును. ప్రస్తుత పరిస్థితులలో హిందూదేశ కేంద్ర ప్రభుత్వ మిట్టి యధికారములను గలిగియుండినచో, జాతీయ వికాసమునకును దేశ ఐక్యతకును ఎంతయు తోడ్పడును. ఇందువలన రాష్ట్రములు తమ వ్యక్తిత్వమును గోల్పోయి తమ జాతి మత వినష్టతలను పూర్తిగ బెంపొందింపజాలవని కొంతమంది నుడువవచ్చును. కాని హిందూ దేశములో నిట్లేర్పఱచుట యసంభవము. మన దేశ పరిస్థితులను, సంప్రదాయములను, జాగరూకతతో పరిశీలించిన నిది సుస్పష్టమగును. ఒక్కొక రాష్ట్రమును మహమ్మదీయ రాష్ట్రముగగాని, హిందూ రాష్ట్రముగగాని విభజించుట దుర్లభము. ఒక రాష్ట్రమున హిందువు లధిక సంఖ్యాకులుగ నుండవచ్చును. వేఱొక రాష్ట్రమున మహమ్మదీయు లుండవచ్చును. అంత మాత్రమున ఆ రాష్ట్రమును మహమ్మదీయ రాష్ట్రమని గాని, హిందూ రాష్ట్రమని గాని పిలుచుట అసంభవము. మరియు చిరకాలము నుండియు మన హృదయముల నానందసాగరమున నోలలాడించి, ఆదర్శ భావముల బెంపొందించి, మనలను కార్యోత్సాహమునకు దింపిన

జాతీయైక్యతను విచ్ఛిన్నము గావించుట యగును. ఇంత వఱకు ప్రభుత్వముగాని ప్రజలుగాని యేకగ్రీవముగ భాషా ప్రయుక్త రాష్ట్రములనే యంగీకరించిరి. కాని మత ప్రయుక్త రాష్ట్రములను వాంఛింపలేదు. అట్టి రాష్ట్రములకు, మాతృభాషను పెంపొందించుకొని తన్మూలమున సర్వ రాష్ట్ర వ్యవహారములను గావించుకొను నధికార ముండవచ్చును. కాని అంత మాత్రమున జాతీయైక్యతను చూరగొను వాంఛయేల గలుగ వలయును ?

దేశమునకు సంబంధించు సర్వవ్యవహారములు అనగా ఎగుమతి, దిగుమతి, సుంకములు, జైళ్లు, పోస్టాఫీసులు, తంతులు, సైన్యము, సముద్రయానము, వాయువిమానములు, మారకము, టంకసాల, పరదేశములతో వర్తక వ్యాపారములు రాజ్యాంగ సంధి షరతులు గావించుకొనుట, యుద్ధముల గావించుట, సివిల్, క్రిమినల్ చట్టములు, వివిధరాష్ట్రములు సంయుక్త ప్రభుత్వమునుండి తమతమ యిష్టానుసారము విడిపోకుండుట మున్నగు విషయములు సంయుక్త ప్రభుత్వమునకు చెందియుండును. రాష్ట్రములకు సంబంధించిన విద్య, వ్యవసాయము, అటవీశాఖ, స్థానిక పరిపాలనము, జైళ్లు, కల్లు - సారా మున్నగు మత్తుపదార్థములు రాష్ట్రములకు చెందియుండును.

అమెరికా దేశములో సంయుక్త ప్రభుత్వాధికారము లను స్పష్టపఱచి, మిగిలిన యధికారములను రాష్ట్రముల కొసగుటచే కేంద్రాధికారము క్షీణించినది. సమష్టికంటె వ్యక్తులకే అధికార మొసగినట్లాయెను. ఈ రెండువిధములలో నేవిధముగ గాంచినను, సంయుక్త ప్రభుత్వము యొక్కయు రాష్ట్రప్రభుత్వముల యొక్కయు అధికారములు హద్దులకు లోబడియే యుండును. ఈ రెండును కలసి కావించుకొనిన సంధిపత్రము, రెండింటిని కలుపుచు, రెండింటిపైనను అధికారము కలిగియుండును. వీని హక్కులు, ధర్మములు, అధికారపత్రములో ఒప్పందలపై వ్రాసికొని యొసగబడిన యధికారములకు మించియుండవు. ఈ రెంటి షరతులను స్పష్టపఱచుటకును, తగాదాలను పరిష్కరించుటకును సంయుక్త న్యాయస్థాన మొకటి యుండును. ఈ న్యాయస్థానాధికారములలో గూడ సంయుక్త ప్రభుత్వములలో విభేదములు గలవు. కొన్ని సర్వాధికారముల నొసగును. కొన్ని తగు అధికారములనే యొసంగును. అమెరికా దేశములో సంయుక్త న్యాయస్థానమునకు సర్వాధికారము లొసగబడెను. వివిధ రాష్ట్రములకును, సంయుక్త ప్రభుత్వమునకును రాష్ట్రములకును మధ్య నేర్పడు నెల్ల విభేదములను పరిష్కరించుటకే న్యాయస్థానమునకు సర్వాధికారము కలదు. ఇదియే అంత్యన్యాయస్థానము. దీని తీర్పులకు పైన అపీలు లేదు. దీనికి శాసనసభల పైనను కార్యనిర్వాహక వర్గముపైనను పెక్కు అధికారము లొసగ

బడెను. సంయుక్త ప్రభుత్వములో గల యేరాష్ట్రిముగాని, కేంద్రప్రభుత్వముగాని రాజ్యాంగ నిర్మాణ పత్రముచే, తన కొసగని విషయమునకు సంబంధించిన చట్టమును గావించుచో అది యమలులోనికి రాజాలదు. ఏలన; కోర్టులు దీని నమలు జరుప నిరాకరించును. ఇది తన అధికారములకు మించిన శాసనముగాన అమలులోనికి రాజాలదు.

కొన్ని చోట్ల ఈ సర్వాధికారము సంయుక్త న్యాయ స్థానమునకు గాక, సంయుక్త శాసనసభ కొసగబడినది. స్విట్జర్లాండులో నిట్టి యధికారములను సంయుక్త శాసనసభలే కలిగియుండుటచే, నివి గావించిన చట్టములను పరిశ్నించుటకు న్యాయస్థానమున కధికారము లేదు. ఆస్ట్రేలియా చాల విషయములలో అమెరికాను పోలియున్నను, కొన్ని మార్పులను శాసన సభలే గావించుకొనుటకు సర్వాధికారములను కలిగియున్నది. ఇంత మాత్రమున సంయుక్త పరిభుత్వము రాష్ట్రిములపై పూర్తిగ నధికారమును చెలాయించు చున్నదని గాని, రాష్ట్రాధికారములను ధిక్కరించుచున్నదని గాని నుడువజనదు. నవీన జర్మనీలో రాష్ట్రిములకు, రాష్ట్రిములకును, రాష్ట్రిములకు సంయుక్త ప్రభుత్వమునకును జనించు కొన్ని తగాదాలలో మాత్రమే, సంయుక్త ప్రభుత్వము అధికారము గలిగియున్నది. కెనడాలో సర్వాధికారములను సంయుక్త పరిభుత్వము గలిగియుండినప్పటికిని రాష్ట్రాధికారములను ధిక్కరించినపుడు, సంయుక్త న్యాయస్థానమే తగాదాలను పరిష్కరించును.

ఈ విధముగ సంయుక్త ప్రభుత్వము లన్నిటియందును నేదో యొక విధమగు శాసనత్వ (legalism) మున్నది. ఏక ప్రభుత్వమునం దిట్టి శాసనత్వమును గాంచము. ఈ వాదనను బట్టి రాజ్యాంగ నిర్మాణ సంధి పత్రిమును మార్చు పెట్లను ప్రశ్న రాకమానదు. సంయుక్త రాజ్యాంగ విధానము పత్రి రూపమునసే యుండితీరవలయును. దీనిని సంప్రదాయములు, ఆచారములు మున్నగువానినలన మార్పు వీలులేదు. అందు వలననే ఈ రాజ్యాంగ నిర్మాణము కాఠిన్య రాజ్యాంగ నిర్మాణ మనబడును. ఈ రాజ్యాంగ విధానమును మార్పుచేయుట కేర్పడు షరతులు, విస్పష్టముగ నట్టి పత్రిమునందే లిఖింపబడి యైననుండును ; లేదా ఇమిడియైన నుండును. ఈ మార్పులను గావించు షరతులు విస్పష్టముగ లిఖింపబడి యున్నచో నది కాఠిన్య రాజ్యాంగ విధానమను విషయము సుస్పష్టమే గదా! అట్టి షరతు లిమిడియున్నచో దాని మార్పు విప్లవముల వలన నైన జరుగవలయును ; లేదా సంధి షరతులను వ్రాసికొనిన ఉభయ కక్షలవారు సమావేశమై ఒప్పుదలకు వచ్చి, ఆ మార్పులను లిఖిత రూపముగనైన దేవలయును.

సంయుక్త ప్రభుత్వ లక్షణములు.

1 సంయుక్త ప్రభుత్వములు ఆయా దేశముల పరిస్థితులను, వాతావరణమును బట్టియు, ఆ దేశములలోని రాష్ట్రములలోగల ఆచారములు, సంప్రదాయములను బట్టి

యు, లోగడ అమలులోగల ప్రభుత్వ విధానమును బట్టియు, భిన్నభిన్న దేశములలో వివిధ విధములుగ స్థాపింప బడినవి.

2 సామాన్యముగ కేంద్రప్రభుత్వమగు సంయుక్త ప్రభుత్వములో రెండు శాసనసభలుండును. అందు క్రిందిసభలో ప్రజలకు సమాన ప్రాతినిధ్యమును, పైసభలో రాష్ట్రములకు ప్రాతినిధ్యమును తఱచుగ గాంతుము. ఒక్క జర్మనీలో మాత్రము రాష్ట్రములకు సమానప్రాతినిధ్య మొసగక వైశాల్యమును, జనసంఖ్యను బట్టి తగిన ప్రాతినిధ్య మొసగబడెను.

3 ఉన్నత ప్రభుత్వముక్రింద కొన్ని సంయుక్త ప్రభుత్వములు గలవు. ఆంగ్లదేశముక్రింద కెనడా, ఆస్ట్రేలియా మున్నగు అధినివేశ స్వాతంత్ర్యము ననుభవించుచున్న సంయుక్త ప్రభుత్వము లిట్టివి.

సంయుక్త ప్రభుత్వమువలన లాభములు.

1 సంఘీభావము :— సంఘీభావమే బలము. చిన్నచిన్న రాష్ట్రములు, దేశములు తమంతట తాము తమస్వాతంత్ర్యమును నిలువబెట్టుకొనుట కష్టముగాన, ఇవి తమలో దాము ఐక్యమై సంయుక్త ప్రభుత్వమును స్థాపించుకొని, తమ గౌరవమును ప్రతిష్ఠను నిలువబెట్టుకొనుచున్నవి. స్వదేశమునందును పరదేశము లందును, ఎక్కువ ప్రాపకము గౌరవమును బడయుచున్నవి.

2 ఆర్థికలాభములు:— స్వతంత్రముగనున్న చిన్న దేశములు అపారమగు సైనికవ్యయమునకును, పరిపాలనా విధానమునందు బెక్కుమంది యుద్యోగుల కొసగు వేతనములకగు వ్యయమునకును గుఱి యగుచుండును. సంయుక్త ప్రభుత్వము నేర్పఱచుకొనుచో నిట్టి వ్యయము చాల తగ్గును. మరియు నితర దేశములతో వ్యవహారములను నడుపుటకు ప్రతినిధులను నియమించుకొనుటకు వ్యయ మధికముగ నగును. సంయుక్త ప్రభుత్వము లన్ననో యొకే వ్యక్తి యీ వ్యవహారములను గావింపగలడు గాన వ్యయము తగ్గును.

3 స్థానికలాభములు :— రాష్ట్రములు తమ రాష్ట్ర వ్యవహారములలోనే యావచ్ఛక్తిని వినియోగించి స్థానిక వ్యవహారములను బాగుగ చక్కబెట్టుకొన గలుగును. కేంద్ర ప్రభుత్వము సర్వరాష్ట్రములకు సంబంధించి నట్టియు, పరదేశములతో సంబంధము గలట్టియు, వ్యవహారముల నెల్ల జూచుచుండుటచే, రాష్ట్ర ప్రభుత్వములకు రాష్ట్ర వ్యవహారములను చక్కబెట్టుకొనుటకు బెక్కు కాలమును అవకాశములును లభించుటయే గాక, ధనముగూడ ఎక్కువగ లభించును.

మొత్త మీ ప్రభుత్వములు రెండింటికి గల భేదమును సంగ్రహముగ చూతము.

సంయుక్త ప్రభుత్వము.	ఏకప్రభుత్వము.
1 కేంద్రీకరణమును సాధ్యమైనంతవఱకు తగ్గించి ప్రజాపాలనమును, వ్యక్తిస్వాతంత్ర్యమును బెంపొందించును.	1 ఇయ్యది అధికారము నంతయు నొకే ప్రాంతమున గాని యొకే వ్యక్తిహస్తమున గానీ తన రక్షణకై కేంద్రీకరించును. వ్యక్తి స్వాతంత్ర్యభావమునకు గాని; సర్వదా అభివృద్ధిని గాంచుచున్న నవీనాదర్శములకు గానీ అనుకూలముగ నుండదు.
2 సర్వాధికారములు ప్రజలనుండియే విజృంభించును.	2 తక్కువ జనసంఖ్యను గలిగియున్న చిన్న దేశములకు మాత్రమే అనుగుణముగ నుండును. వర్తక వ్యాపారములను గావించుచు, ఆసరకుల విక్రయముల వలన ఆహార పదార్థములను బడయుచుండు వాణిజ్యదేశములకనుకూలించును గాని వ్యావసాయిక దేశముల కనుకూలింపదు.
3 గ్రామములు సర్వాధికారమును గలిగియుండును. కేంద్రీకరణమన, ఏకొలది వ్యక్తులకో సర్వాధికారమును గట్టిపెట్టి స్వాతంత్ర్య వినాశమును గావించుటయే. కేంద్రీకరింపని గ్రామాధికారము జీవితవికాసమును స్వాతంత్ర్యాభివృద్ధిని గావించును.	

3 జాతీయ శక్తిసంపద నంతయు సైనిక పరిపాలక శాఖలయందే వ్యయపఱచి కేంద్రీకరణమును పెంపొందింపజేయును.

4 జాతీయ నైతిక మానసికాభివృద్ధి నంతయు రాజ్యాంగ యంత్రనిర్మాణమునందే వ్యయపఱచుచు, నద్దానికి ఊడిగము కావించును. మిగిలిన శక్తినంతయు యుద్ధములకై వ్యయపఱచు చుండును. కార్యనిర్వాహక వాతావరణము - అధికార మమకారముల తో నింపబడి యుండును.

ఇక మనము రాజ్యాంగ నిర్మాణ విషయములను గూర్చి యు, శాసనసభలు, కార్యనిర్వాహక వర్గము, న్యాయస్థాన ములను గూర్చియు వివరముగ విచారింతము.

(Documentary constitution).

(పత్ర రూపకమగు రాజ్యాంగ నిర్మాణము).

ఈ విధాన మమలులోనికి వచ్చుటకు నాలుగు ప్రధాన కారణములు గలవు.

1 ప్రభుత్వము ప్రజల హక్కులను ధిక్కరించినపుడు వానిని సంరక్షించు కొనుటకును, అట్టి ప్రభుత్వపు నిరంకుశ చర్యల నణచివైచుటకును జనించు కోర్కె వలన —

2 లోగడ అస్పుటముగనున్న రాజ్యాంగ నిర్మాణమును ముందు చిక్కులు రాకుండనుండుటకు, సక్రమమగు గట్టి పునా దులపై నుంచుటకు ప్రజలలో జనించు కోర్కెవలన గాని, ప్రభుత్వమే తన ప్రజలను సంతుష్టి పఱచవలయునను అభిలా షను గలిగియుండుట వలనగాని —

3 నూతన రాజ్యాంగ నిర్మాణమును, ప్రజా శ్రేయస్సు కొఱకును, ప్రభుత్వము యొక్క స్థిరత్వము కొఱకును నిర్మించు కొన వలయునను నభిలాషవలన —

4 లోగడ విడి విడిగ నుండిన సంస్థానములు గాని, రాష్ట్ర ములుగాని, పూర్తిగ తమ స్వాతంత్ర్యమునకు భిన్నము గాకుండ కొన్ని హక్కులను తమ వశమున నుంచుకొని, తమ యందటి

శ్రేయస్సు కొఱకును, సౌకర్యము కొఱకును, సంయుక్త ప్రభుత్వమును స్థాపించుకొన వలయునను అభిలాషవలన —

పై సూత్రములలో నేదో యొక దానివలన గాని, కొన్నింటివలన గాని, పత్ర రూపకమగు రాజ్యాంగ నిర్మాణమములోనికి రావచ్చును.

పత్రరూపకమగు రాజ్యాంగ నిర్మాణ మేర్పడుటకు మార్గములు.

I రాజు, లోగడ జరుగుచుండిన పరిపాలనా లోపములను సవరించి, క్రమమగు పద్ధతులపై పరిపాలనమును తానును, తన సంతతియు నికముందు గావించెదమని, తన ప్రజలకు మంజూరు చేయవచ్చును.

2 ఒక దేశము తన ప్రాచీన ప్రభుత్వవిధానమును పూర్తిగ రద్దుపఱచుకొని, దాని స్థానమున నూతన ప్రభుత్వ విధానమును నిర్మించుకొన వలయునను భావమును గలిగియుండినప్పుడు. ఫ్రెంచి విప్లవమువలన స్థాపింపబడిన ప్రజాస్వామ్య (Republic) ప్రభుత్వమును, అమెరికాలో ప్రథమమున 13 రాష్ట్రములచే నేర్పఱచుకొనబడిన సంయుక్త ప్రభుత్వమును ఇట్టివే.

3 ఇది వఱకు స్వపరిపాలనమును గలిగియుండక, నూతనముగ తమ స్వంత పరిపాలనమును స్థాపించుకొని, తన వ్యక్తిత్వమును నిలువబెట్టుకొన వలయునను భావమొక దేశమునకు గలిగినప్పుడును.

4 లోగడ స్వాతంత్ర్యము ననుభవించుచు, తమలో తా మొక విధమగు సఖ్యతను తాత్కాలికముగ గలిగియుండిన రాష్ట్రములు గాని, సంస్థానములు గాని, పూర్తిగ తమ సంబంధ ములను గట్టిపఱచుకొన వలయునను అభిలాష గలిగినప్పుడు.

ఆంగ్ల దేశముదప్ప మిగిలిన స్వతంత్ర దేశము లన్నియు పై మార్గములలో దేనికొ యొక దానికి జెందియున్నవి. కాని ప్రస్తుత మే ప్రభుత్వమును పూర్తిగ పత్రరూపకమగు రాజ్యాంగ విధానము పైననే యాధారపడి యుండలేదు. కొలది గనో, గొప్పగనో, సంప్రదాయానుసార రాజ్యాంగ విధానమును గూడ గలిగియున్నవి.

II రాజ్యాంగ నిర్మాణ స్వభావము :-

సామాన్యముగ చట్టములు ద్వివిధములు.

1 శాసనిక చట్టములు (Statutory laws).

పౌరుల యొక్క జీవిత విధానములను సక్రమముగ నడపుటకు రాజ్యములోని శాసనసభలచే గావింపబడి అమలు జరుపబడు చట్టములే శాసనిక చట్టములు.

2 రాజ్యాంగనిర్మాణ చట్టములు (Constitutional laws).

ప్రభుత్వము యొక్క ఉన్నత ఆదర్శములతో గూడిన ప్రధాన సిద్ధాంతములను, విధానమును నిర్ణయించు సూత్రములే రాజ్యాంగ నిర్మాణ చట్టములు.

నేడు స్వతంత్ర ప్రభుత్వములలో గల రాజ్యాంగ నిర్మాణ విధానమును ద్వివిధములుగ విభజింపవచ్చును.

1 సౌలభ్య (Flexible) రాజ్యాంగ నిర్మాణము.

సులభముగ మార్పుచేయుటకు వీలగునదే సౌలభ్య రాజ్యాంగ నిర్మాణము. ఇందు మార్పులను, సవరణలను ప్రత్యేకమగు యంత్రి నిర్మాణము లేకయే గావింపవచ్చును. అనగా రాజ్యాంగ నిర్మాణ చట్టములు గాని, శాసనిక చట్టములు గాని, సామాన్య చట్టములు గాని యొకే విధముగ, ఒకే యంత్రి నిర్మాణముచే సవరణ గావింపబడును. ఆంగ్ల దేశమున రాజ్యాంగ నిర్మాణపు సవరణలు గాని, మఱి యేస్వల్ప విషయమునకు సంబంధించిన చట్టములు గాని, కేంద్రి ప్రభుత్వమగు పార్లమెంటు చేతనే గావింపబడును. సామాన్యముగ సర్వ శాసనములు గావించు శాసనసభలే రాజ్యాంగ నిర్మాణపు మార్పులను, సవరణలను గూడ గావించుచుండును. ఆదాయపు పన్నును వృద్ధిచేయుటకు అవలంబింపబడు సామాన్య విషయమును, రాజ్యాంగ నిర్మాణ విధానమును మార్పు గావించు ప్రధాన విషయమును, పార్లమెంటునందు ఒకే విధముగ నిర్ణయింపబడును. ఇది సామాన్యముగ సులభముగ మార్పు గావింపబడు రాజ్యాంగ నిర్మాణమును గల సర్వ దేశములకును అన్వయించును.

2 కాఠిన్య (Rigid) రాజ్యాంగ నిర్మాణము.

దీని మార్పులకును, సవరణలకును, ప్రత్యేక యంత్ర నిర్మాణ మవసరము. సామాన్య చట్టములను గావించు విధమున గాక, రాజ్యాంగ నిర్మాణపు మార్పులు, ప్రత్యేక యంత్ర నిర్మాణముచే గావింపబడును.

కాఠిన్య రాజ్యాంగ విధానమును, గలిగియుండిన అమెరికా మున్నగు సంయుక్త ప్రభుత్వములయందు రాజ్యాంగ విధానమును మార్పు గావించుటకు, ప్రత్యేక విధానమును—యంత్రమును ఏర్పరుపవలయును. అమెరికాలో శాసనిక చట్టములు మున్నగు సామాన్య చట్టములను, అధిక సంఖ్యాకుల సమ్మతితో, కాంగ్రెస్ (రెండు శాసనసభలు) నిర్ణయించును. కాని రాజ్యాంగ నిర్మాణ చట్టపు మార్పులకు ప్రత్యేక విధానమును అవలంబించును. ఇట్టి మార్పులు కాంగ్రెస్‌లో 2/3 వంతు సభ్యులును, సంయుక్త ప్రభుత్వములోని 3/4 వ, వంతు రాష్ట్రములును, సమ్మతించినచే గాని జరుగవు.

ఫ్రాన్సులో గూడ రాజ్యాంగ నిర్మాణపు మార్పులకు ప్రత్యేక విధానము గలదు. సామాన్య శాసనిక చట్టములను పై సభ, దిగువ సభ, ప్యారిస్‌లో సమావేశమై గావించును. కాని రాజ్యాంగ నిర్మాణపు మార్పులకు, జాతీయ సమావేశము (రెండు సభలు కలసినవి) వర్సైల్స్‌లో సమావేశమై రెండు సభలు ప్రథమమున ప్రత్యేకముగను, తదుపరి కలసియు ఆమోదముల నొసగి మార్పులను గావించును.

పై దేశములలో సామాన్య చట్టములకంటె రాజ్యాంగ నిర్మాణ చట్టములు, ఎక్కువ ప్రాధాన్యము, విలువను, గలిగి యున్నవి. కావునసే వీనితో సులభముగ జోక్యమును గలిగిం చుకొను నవకాశము నొసగవు.

కష్టతరముగ మార్పును వాంఛించు, రాజ్యాంగ నిర్మాణ విధానము సర్వాధికారమును గలిగియుండిన ప్రజల యొక్క ఇచ్ఛా ప్రకటనమే గావున నిది సుస్పష్టముగను, వివరముగను, ఉండవలయును. ఇందు వలన అందలి విషయములు సులభ గ్రాహ్యముగ నుండి వివాదములకును, విరుద్ధ భావములకును తావు నొసగవు. ఇట్టి కష్టతరమగు మార్పును వాంఛించు రాజ్యాంగ నిర్మాణ విధానము మూడు ప్రధానాంశములను గలిగియుండును.

1 పౌర సంబంధమైనట్టియు, రాజ్యాంగ సంబంధమైన ట్టియు ప్రధాన హక్కులవివరములు.

2 ప్రభుత్వము దీనిని నిర్మించు విధానములు.

3 రాజ్యాంగ నిర్మాణపు మార్పులకు అవకాశములు. అనగా స్వాతంత్ర్యము, ప్రభుత్వము, సర్వాధికారము అనునవే ఇట్టి రాజ్యాంగ నిర్మాణమునకు ప్రధానాంశములు. కాబట్టి వీనిని స్పష్టముగను, తగినంత క్లుప్తముగను, రాజ్యాంగ నిర్మా ణమునందు వివరింపవలయును. కష్టతరమగు మార్పును గావింపబడు రాజ్యాంగ విధానము ద్వివిధముగ నమలు లోనికి రావచ్చును.

1 జాతీయసమావేశము వలన:—స్వాతంత్ర్య యుద్ధానంతరము అమెరికా యందును, విప్లవానంతరము ఫ్రాన్సునందును, ప్రపంచ మహాసంగ్రామానంతరము జర్మనీయందును, ఇట్టి జాతీయసమావేశములు జరుపబడి అందు ఆయా దేశముల రాజ్యాంగ నిర్మాణ విధానములు నిర్ణయింపబడెను.

2 ఉన్నతాధికారమును కలిగి యుండిన ప్రభుత్వము వలన:— ఆంగ్లప్రభుత్వము అధినివేశన స్వాతంత్ర్యము నొసగిన కెనడా, ఆస్ట్రేలియా మున్నగు దేశములయందు ఆంగ్ల పార్లమెంటుచే నీరాజ్యాంగ విధానముల గావించెను. ఇట్టి ప్రయత్నములే నేడు హిందూదేశమున జరుగుచున్నవిగదా! ఇట్టి రాజ్యాంగ విధానమే ముందుముందు సర్వస్వతంత్ర దేశములందును, అమలులోనికివచ్చు సూచనలు స్పష్టముగ గన్పించుచున్నవి.

వీలయన:—

1 నవీనప్రజా ప్రభుత్వములలో ప్రజలు, ప్రభుత్వాధికారములను తగ్గించి, తమ హక్కులను స్పష్టముగ వివరింపజేసికొని వానిని కాపాడుకొన వాంఛించుచుండుటవలన;

2 ప్రజలలో స్వతంత్రేచ్ఛ పెంపొందుట వలన రాష్ట్రీములకును, స్థానిక సంస్థలకును బెక్కు అధికారములను కేంద్ర ప్రభుత్వములచే నొసగునటులు చేసి, వీనిద్వారా తమ ప్రధాన హక్కులను సురక్షితముగను, సులభముగను, స్థాపించు

కొనుటకును, కేంద్రప్రభుత్వముతో సాధ్యమైనంత వఱకు సంబంధములను, వివాదములను తగ్గించుకొనుటను వాంఛించుట వలనను ;

3 ప్రస్తుత మమలునందున్న ప్రభుత్వమును తొలగించి నూతన ప్రభుత్వమును ప్రజలు స్థాపించుకొనునపుడు ఈప్రభుత్వ మునకు గల ఆధారములను—పునాదులను స్పష్టముగ వివరింప వాంఛించుట వలనను ;

4 సంయుక్త ప్రభుత్వవిధానము పెక్కు దేశములందు అమలులోనుండి అభివృద్ధి గాంచుటచే, కష్టతరమగు మార్పులను వాంఛించు రాజ్యాంగ నిర్మాణ విధానము పూర్తిగ నమలులోనికి వచ్చుచున్నది. సంయుక్త ప్రభుత్వములో కేంద్ర ప్రభుత్వము యొక్కయు, రాష్ట్రముల యొక్కయు నధికారములు స్పష్టముగ వివరింపబడవలయును గావున మున్ముందు సకల స్వతంత్ర దేశములందును కాఠిన్య రాజ్యాంగ విధానమే అమలులోనికి రావచ్చును.

III శాసనసభల స్వభావము.

ప్రజల యిచ్ఛను ప్రకటించుటయును, దీర్ఘాలోచనము లేకుండ తాత్కాలికముగ తోచిన యుద్దేశముల త్వరపడి ప్రకటింపకుండ యుండుటయును, నవీన శాసనసభల యొక్క ప్రధానోద్దేశములై యున్నవి. తీవ్రత, కాంక్ష, మమకారము లేని కారణమే చట్టమనబడును. కాని ప్రజలు తమచుగ

తాత్కాలికోద్రేకములకు తావొసగుచుండదు. శాసనములను గావించుటయందు కాంక్ష, తాత్కాలికోద్రేకము మున్నగు నవి అపాయకరమగు సాధనములుగ నేర్పడును. ఇట్టి కష్టములను తొలగించుటకు, అనుభవజ్ఞులగు పెద్దలు ప్రాచీన కాలము నుండి, నేటికిని, కేంద్ర ప్రభుత్వమున రెండు శాసనసభల విధానము నమలుపఱచిరి. ఇందువలన తాత్కాలికోద్రేక ప్రేరణ ముచే త్వరపడి యొక సభయందు గావింపబడిన శాసనములను, మఱియొక సభ ఆటంకపఱచి, దీర్ఘాలోచనమునకు అవకాశము నొసగును. మఱియు అల్ప సంఖ్యాకుల సంఘములకును, వివిధ వృత్తులకును ప్రాతినిధ్యమున కవకాశము నొసగును. విజ్ఞాన సంపన్నులును, అనుభవజ్ఞులును, శక్తిమంతులును పై సభకు సభ్యులుగ నుండుటకు గూడ నవకాశముండును. సంయుక్త ప్రభుత్వములలో రాష్ట్ర ప్రాతినిధ్యమున కవకాశమొసగి తన్మూలమున రాష్ట్ర ఐక్యతను, సంయుక్త ప్రభుత్వమునకు బలమును జెగూర్చును.

కావున శాసనసభల స్వభావమును నేటి స్వతంత్ర ప్రభుత్వములందు విచారించినచో ద్వివిధములుగ విభజింపనగును.

1 క్రింది శాసనసభా సభ్యుల ఎన్నిక విధానము:- ఓటరుల నిర్ణయమును, ఎన్నికల విధానమును తర్కింపవలెను.

2 పై సభలయొక్క స్వభావము :-

1 క్రింది శాసనసభ సభ్యులు (అ) ఓటరుల నిర్ణయము,

మొన్న మొన్నటి వఱకును బెక్కు స్వతంత్ర దేశములలో ఓటింగు హక్కు చాలవఱకు పురుషులకే గాని, స్త్రీలకు లేదనియే చెప్పవచ్చును. కాని ప్రస్తుతము మాత్రము బెక్కు స్వతంత్ర దేశములలో స్త్రీ, పురుష విచక్షణ లేకయే, యుక్త వయస్కుల కెల్లరకును ఓటింగు హక్కుగలదు. ఈ విధానము నాచరణమం దుంచుటలో మాత్రము, వివిధ దేశములు వివిధవిధానముల నవలంబించుచున్నవి. నేటికిని ఫ్రాన్సులో మాత్రము స్త్రీలకు పూర్తి ఓటింగు హక్కు లేకున్నది.

యుక్త వయస్కుల కందఱకు ఓటు నొసగుటవలన లాభములు.

1 ప్రతి వ్యక్తికిని సమానమగు రాజ్యాంగ హక్కులు లభించును. అందువలన ప్రతి వ్యక్తికిని పాలనా విధానమున కొంత బాధ్యత యేర్పడును.

2 ప్రజ లందఱికిని బాధ్యులుగనుండు ప్రతినిధులే శాసన సభలయం దుందురు.

3 ప్రభుత్వములు ప్రజాద్వేషమునకును, విప్లవములకును, సామాన్యముగ గుఱిగాక యుండుటచే, దేశమున శాంతియు, ప్రజలలో తృప్తియు ప్రబలును.

4 భాగ్యవంతులకును, పేదలకును, స్త్రీలకును నిమ్నజాతులకును, అల్ప సంఖ్యాకులకును, కులతత్వవాదులకును ఉచితమగు ప్రాతినిధ్యము నొసగి, విభేదముల నంత మొందించి, జాతీయతను బెంపొందించును.

5 కార్మికులు, నిమ్నజాతులు, స్త్రీలు మున్నగువారికి ప్రత్యేకపు ఎన్నికల విధానమును గావింపవలసిన యగత్యమును తొలగించి. సులభ సాధ్యమగు ఎన్నిక విధానయంత్రమును స్థాపింప వీలగును. ఇందువలన వివిధములగు తెగల కక్షలుగాక, రాజ్యాంగ విధాన భావములను గలట్టి పక్షములేర్పడి, వికాస వంతమగు రాజ్యాంగ జీవితమును దేశము నందంతటను వ్యాపింపజేయును.

(ఇ) ఎన్నికల విధానము.

ప్రజా పరిపాలనముగల దేశములలోని నేటి యెన్నికల విధానమును ద్వివిధములుగ విభజింపవచ్చును. (1) వోటు నొసగు విధానము. (2) ప్రతినిధుల స్థానమును నిర్ణయించు విధానము— అనగా ఎన్నికవర్గమును నిర్ణయించు విధానము.

1 వోటు నొసగు విధానము.

ఇది పెక్కువిధములుగ నాచరణమునందున్నది. ఇందు నాల్గు ప్రధాన విధములు గలవు. వీనిని గూర్చి యిట క్లుప్తముగ వివరింతము.

1 సంకుచితమగు వోటు విధానము (Restrictive vote). ఒకొక్క ప్రదేశమున కెంతమంది సభ్యుల నెన్నుకొను అధికారము వోటరుల కుండినప్పటికిని, ప్రతివోటరును ఒకేవోటును మాత్ర మొసగుట కవకాశమును గలిగి యుండును. ఇందువలన తన ప్రదేశము ఇద్దరు - ముగ్గురు ప్రతినిధుల నెన్నుకొన

వలసి యుండినప్పటికిని, తన సమ్మతి నొకే వ్యక్తిపై కేంద్రీకరింపవలసి యుండుటచే ఇతర ప్రతినిధుల నెన్నుకొను విషయమున తనకు బాధ్యత లేనట్లే వోటరు భావింపవలసియుండును. ఇట్టి సంకుచిత విధానము ప్రజాస్వాతంత్ర్యము నరికట్టును గావున ప్రస్తుతము పెక్కు దేశములయం దీవిధానము రద్దు పఱుప బడెను.

2 కూటమి వోటు (Cumulative vote):— ఒక ప్రదేశము నుండి యెంతమంది ప్రతినిధుల నెన్నుకొనవలయునని నిర్ణయింపబడునో, అన్ని వోట్లను ప్రతివోటరు గలిగియుండును. కాని తనవోట్ల నన్నిటి నొకేవ్యక్తి (ప్రతినిధి) కొసగవచ్చును. తక్కిన ప్రతినిధులు వోట్లనుబొందు అర్హతను హక్కును గలిగియుండినప్పటికిని, వోటరుమాత్ర మొకే వ్యక్తిపై గాఢమగు ప్రేమను గలిగియుండి, మిగిలినవారి అర్హతను గూడ త్రోసిపుచ్చి, యొకేవ్యక్తికి గట్టిపెట్టుట న్యాయవిరుద్ధము. ఇది సంకుచిత భావమును, కుత్సితభావమును బెంపొందించును. ఇతరుల అర్హతలను జూఱగొని, జయమును గాంచుట సమంజసము గాదు. ఈవిధానముగూడ నేడేదేశమునను అమలు నందు లేదనియే చెప్పవచ్చును.

3 క్రమమగు వోటువిధానము (Preferential vote).— ఈవిధానమున అభ్యర్థుల కందఱికిని క్రమమగు వరుసను వోటు నొసగ వచ్చును. అనగా మొదటి, రెండవ, మూడవ, నాల్గవ యను క్రమమగు వరుసను ప్రతి వోటరు సభ్యులకు తాను

వోట్లు నొసగవచ్చును. ఇందువలన వోట్లను గుణించి, సంఖ్యను నిర్ణయించి, జయమును ప్రకటించుటలో బెక్కు చిక్కులకును గష్టములకును లోనుగావలసి యుండును. మఱియు నీవిధానము వోటరుల కందఱికిని సులభగ్రాహ్యముగాదు. కావుననే యీ విధానము సామాన్యముగ విద్యాధికులకు సంబంధించిన కళాశాలల సెనెటు సభ్యుల యెన్నికల యందును, పట్టభద్రుల తరఫున ప్రతినిధుల నెన్నుకొనుట యందును మాత్రమే నేడమలు జఱుపుచున్నారు.

4 ఒకొక్కక వోటువిధానము (Alternative vote) ;- నిర్ణీతస్థానమున కెంతమంది సభ్యుల నెన్నుకొనవలయునో, అన్నివోట్లను ప్రతివోటరు గలిగియుండి, ఒకొక్కక ప్రతినిధి కొకొక్కక వోటును మాత్రమే యొసగు నధికారమును గలిగియుండును. జనసామాన్యమునకు సంబంధించిన సర్వమైన ఎన్నికల యందును, ఈ విధానము నేడములలో గలదు. మనదేశమున ఎన్నికలలో నమలునందున్న విధానమిదియే. నవీన ప్రజాప్రభుత్వములలో నమలునందుండిన విధానము లన్నిటికంటె నిదియే యుత్తమమైన మార్గము.

2 ప్రతినిధుల స్థానమును నిర్ణయించు విధానము.

జన సంఖ్యను బట్టియు, ప్రదేశవైశాల్యమును బట్టియు, కొన్నిచోట్ల ఏక సభ్య నెన్నుకొను విధానమును, కొన్నిచోట్ల ఒకనికంటె నెక్కువమంది సభ్యుల నెన్నుకొను విధానమును

నేడు ఆచరణమునం దున్నవి. ఈ రెండింటిలో నిర్ణీత ప్రదేశ మున కేకసభ్య నెన్నుకొను విధానమే పెక్కు విషయము లందు శ్రేయస్కరము.

1 ఏకసభ్యని విధానమున, సభ్యుడు తక్కువ వైశాల్యముగల ప్రదేశమునుండి యెన్నుకొనబడుటచే, తన ప్రత్యేక ప్రాంతమును బాగుగ నెఱిగియుండి, అ ప్రాంతవాసుల వాంఛలను, అవసరములను శాసనసభలయందు వివరముగ నుంచు అవకాశమును గలిగియుండును. ఇంత మాత్రమున సభ్యుడు సంకుచిత భావమును గలిగి తన ప్రాంత సౌకర్యము కొఱకు మొత్తమునకు సంబంధించిన వ్యవహారములను లక్ష్యపెట్టకుండ యుండ నవసరములేదు.

2 ఓటరులు సభ్యుని పరివర్తనమును, విద్యాబుద్ధులను బాగుగ నెఱిగియుండి, క్రిమమగు సభ్యునే యెన్నుకొను నవకాశమును గలిగియుందురు. సామాన్యముగ, అభ్యర్థి ఆ ప్రాంతమున జన్మించిన వాడుగనో, దీర్ఘకాలము నుండియు నట నివసించుచుండిన వాడుగనో యుండుటచే ఓటరుల కిట్టి యవకాశము లభించును.

3 అన్ని కక్షలును సమానావకాశములను గలిగియుండును. కొంత మంది సభ్యుల కూటమియే యగుచో, ఒకే కక్షకు జెందిన వారందఱును జయమునుగాంచి, తక్కిన కక్ష లపజయమును బడయుటకు పెక్కు అవకాశములుండును. ఏక

సభ్యుని విధానమున నన్నినో వివిధ ప్రాంతములయందు వివిధ కక్షల కవకాశము లభించును. అందుచే పూర్తిగ ప్రజల యిచ్ఛను బ్రికటించుట కవకాశము లభించును. మఱియు అల్పసంఖ్యాకులకు గూడ నెక్కువ కష్టముండక పోవుటయే గాక, చాలవఱకు వారుకూడ తృప్తిపడు నవకాశముల నొసగును.

4 ప్రచారమునకగు ధన వ్యయము, మానవుల శక్తి వ్యయమును చాల తగ్గును. అందువలన కేవలము ధనవంతులకు మాత్రమే గాక, బుద్ధిమంతులకును, శక్తి మంతులకును అవకాశము లుండును. కాబట్టి ఏక సభ్యుని విధానమే వాంఛనీయము.

(2) పైసభల స్వభావము.

ఈ సభకు సభ్యులు వివిధ దేశములందు వివిధ విధములుగ నేర్పడుచున్నారు. కొన్ని దేశములందు సంప్రదాయాను సారము వంశపారంపర్యముగను, కొన్ని దేశములందు నామినేషనులవలనను, కొన్నిచోట్ల కొంతమంది ఎన్నికలవలనను, కొంతమంది నామినేషనువలనను, కొన్నిచోట్ల పూర్తిగ ఎన్నికలవలనను ఏర్పడుచున్నారు. కాని సామాన్యముగ ఎన్నికల రూపముగ నేర్పడిన పై సభలకుగల ప్రాముఖ్యము, గౌరవము, అధికారము నామినేషనువలన గాని, సంప్రదాయము వలన గాని యేర్పడిన పై సభలకులేదు. అమెరికా, ఫ్రాన్సు మున్నగు దేశములందు ఎన్నికలవలననే పైసభ లేర్పడుటచే, వీనికి అధి

కారములు పెక్కులు గలవు. కాని ఆంగ్ల దేశమునంబలి ప్రభువుల సభ సంప్రదాయము వలనను, నామినేషనుల వల, ననుఁ ఏర్పడుటచే, దీనికి గల అధికారములు నామ మాత్రములే యని నుడువవచ్చును.

IV కార్య నిర్వాహక వర్గ స్వభావము (Nature of the Executive).

కార్యనిర్వాహక వర్గము ప్రభుత్వ శాసనముల నమలు జఱిపుచు, సర్వ పరిపాలనమునకు సంబంధించిన వ్యవహారముల నెల్ల నాచరణయం దుంచుటయే గాక, ప్రభుత్వ విధానమును సూచించునదిగ గూడ నుండును. కార్య నిర్వాహక వర్గము శాసనసభకు (పార్లమెంటునకు) లోబడినదిగనైనను, లేక సూటిగ ప్రజలకు లోబడినదిగనైనను నుండును. శాసనసభకు లోబడి, దానిచే తొలగింపబడు కార్యనిర్వాహక వర్గము మంత్రుల కూటమి (Cabinet) గ నుండును. ప్రజలచే నెన్నుకొనబడి వీరికే బాధ్యుడగనుండు అధ్యక్షుని గలిగి యుండును.

ప్రాచీన కాలమున ప్రభుత్వపు ప్రధానాంగములగు, శాసన, కార్యనిర్వాహక, న్యాయాధికారములు ఒకే వ్యక్తి (రాజు) హస్తగతమై యుండెను. కాని క్రమముగ ప్రజాపాలన మేర్పడిన కొలదియు నీ యధికారములు ప్రజాయత్తమై, వేఱు వేఱుగ, స్పష్టముగ విభజింపబడినవి. ఇందువలన ప్రజల హక్కులు స్పష్టముగ నిర్వచింపబడి గౌరవింపబడుచున్నవి.

"శాసనాధికారమును, కార్యనిర్వాహకాధికారమును ఒకే వ్యక్తియొక్క గాని, సమితియొక్క గాని హస్తగతమగు చో, నిక్కువమగు స్వాతంత్ర్యము ప్రజల కుండజాలదు. ఏల యన, ఈ అధికారములను గలిగియుండిన వ్యక్తిగాని, సమితి గాని దుర్మార్గపు చట్టములను గావించి, వీని నాధారముగ గొని ప్రజలను బాధించు చుండవచ్చును." మాంట్స్‌క్యూ. 1765-వ సంవత్సరములో బ్లాక్‌స్టన్‌గారు కూడ నిట్లే నుడి విరి. "శాసనములను గావించు నధికారమును, వీని నమలు జఱుపు అధికారమును ఒకే వ్యక్తిగాని, సమితిగాని గలిగి యున్నచో ప్రజాస్వాతంత్ర్య ముండజాలదు."

ఇట్టి విధానమును నేటి ప్రజాపాలనమునం దెచ్చుటను మనము గాంచము. నేటి కార్యనిర్వాహక వర్గము ప్రాముఖ్య మును గలిగియుండి, యీ క్రింది అధికారములను చలాయించు చున్నది.

1 పరదేశములతో సంబంధించిన వ్యవహారములు :— పరదేశములతో వర్తక వ్యాపారములకు సంబంధించిన నియ మముల గావించుట, యుద్ధములు, సంధిషరతులు గావించుట మున్నగు విషయముల జఱుపుచుండును.

2 పరిపాలనాధికారము :— శాసనసభలు గావించిన చట్టముల నమలుజఱుపుచు ప్రభుత్వమునకు సంబంధించిన సర్వపరిపాలనమును నడపుచుండును.

3 సైనికాధికారము:— సైన్యనిర్మాణమును, యుద్ధము లను గావించుచుండును.

4 న్యాయాధికారము:— న్యాయాధిపతులు శిక్షించిన నేరస్థులను క్షమించి విడచిపెట్టుచుండును.

5 శాసనాధికారము:— చిత్తుచట్టములను గావించుట యందు సూచనలను, సలహాల నొసగుచు, వానిని శాసన సభల అనుమతికి బంపుచుండును.

కార్యనిర్వాహక వర్గము ద్వివిధములగు భావములతో వాడుక యందున్నది.

(1) సివిలుసర్వీసు, పోలీసు, సేన మున్నగు సర్వ ప్రభుత్వ వ్యవహారములను నిర్వహించుచుండు విధానము.

(2) కార్యనిర్వాహక శాఖయొక్క సర్వాధికారము. నవీన ప్రభుత్వములలో కార్యనిర్వాహక వర్గమన, కార్య నిర్వాహక శాఖయొక్క యీ సర్వాధికార వర్గమే యని భావము.

ఈ సర్వాధికార మంతయు నొకేవ్యక్తి హస్తగతమై యుండవచ్చును. అమెరికాలోని అధ్యక్షు డిట్టివాడే. కొంత మంది కలసి యీ వర్గముగ నేర్పడవచ్చును. ఆంగ్లదేశ మున మంత్రుల కూటమి (Cabinet) యిట్టివర్గమే.

దీనినిబట్టి కార్యనిర్వాహకవర్గము నేటి ప్రభుత్వములందు (1) అధ్యక్ష కార్యనిర్వాహక వర్గమనియు, (2) మంత్రుల కూటమి కార్యనిర్వాహక వర్గమనియు ద్వివిధముగ విభజింప వచ్చును.

వీని ప్రధాన లక్షణముల నిట వివరింతము:—

మంత్రులకూటమి కార్యనిర్వాహక వర్గము.

1 శాసనసభా ప్రతినిధులనుండి శక్తిమంతులును, విజ్ఞాన సంపన్నులు నగు నాయకులే కార్యనిర్వాహక వర్గమునకు మంత్రులుగ నియమింపబడుదురు. వీరిలో ప్రధానమంత్రి నేర్పరితనమును, పలుకుబడిని, వ్యక్తిత్వమును గలిగియుండ వలెను. ప్రధానమంత్రి తన కక్షకు నాయకుడుగ నుండుటయే గాక, శాసనముల నామోదింపజేసి, వాని నమలుజరుపుటలో ప్రధానపాత్రగ నుండును. కావున నేర్పరులనే మంత్రులుగ ప్రధానమంత్రి నియమించుకొనును.

2 కక్షలవిధానము బలవత్తరమగు నిర్మాణశక్తిని గలిగి యుండవలెను. ఇందువలన పాలనావిధానము నలవఱచుకొను టకు బెక్కుర కవకాశము లభించును. ప్రజలనుండి ఎన్నికల మూలమునసే కక్షాబలమును సంపాదించుకొనవలయును గావున సర్వకక్షలును తమతమ విధానమును సుస్పష్టముగను, సులభ గ్రహణయోగ్యముగను ప్రజల యెదుట నుంచెదరు. ఇందువలన ప్రజలా విధానముల మంచి చెడుగులను దెలిసి

కొని, యుక్తమార్గమునే యవలంబించుటకు (మార్గదర్శకముగ నుండును) అవకాశము గలవారై యుందురు.

3 కార్యనిర్వాహణమునకు మకుటముగ నుండుటవలనను, శాసనసభల విధానమును సూచించి, నడపుచుండుట వలనను, మంత్రుల కూటమి తన కవసరమగు వ్యవహారములను సులభముగ గావించుకొను పరిస్థితుల నేర్పఱచుకొనును.

4 పాలనానిర్వాహణమున కంతయు మంత్రుల కూటమియే బాధ్యతను వహించియుండును గదా! వీరి విధానము నంతయు శాసన సభ్యులు ప్రశ్నల రూపమునను, ఇతర మార్గముల వలనను తఱచుగ పరీక్షించుచు నుందురు.

5 శాసన సభలం దిరు కక్షులకు వాగ్వాదములు జఱుగుచుండును గావున సక్రమమగునట్టియు, న్యాయబద్ధమగు నట్టియు విధానమునే శాసన సభలలో బ్రవేశపెట్టుటకు మంత్రుల కూటమి ప్రయత్నించు చుండును.

అధ్యక్ష విధానము.

యుద్ధకాలమునందును, దేశములో ప్రధానములగు చిక్కు సమస్యలు, క్లిష్ట పరిస్థితు లేర్పడినప్పుడును ఈ విధానము లాభదాయకముగ నుండును. అధ్యక్షుడు స్వయముగ కార్య విధానమును త్వరితముగ నిర్ణయించుకొని, దీని కను గుణముగ వెంటనే అమలు జఱుపుట కవకాశమును గలిగి యుండును. మంత్రుల కూటమిలోవలె వాగ్వాదములకు తా

వొసగక, కక్షుల బలాబలములకు లొంగక, వ్యక్తుల వివిధ భావముల సద్దుబాట్లకవకాశము నొసగక, అధ్యక్షుడే స్వయం నిర్ణయాధికారమును చలాయించు చుండవచ్చును.

దేశములో శాంతి పరిబలి యుండినంత కాలము మంత్రిల కూటమి విధానమును; యుద్ధకాలమందును, క్లిష్ట పరిస్థితులయందును అధ్యక్ష విధానమును లాభదాయకములుగ నుండును.

V న్యాయశాఖ స్వభావము:—

దీనిని గూడ ద్వివిధములుగ విభజింప వచ్చును.

(1) సామాన్య చట్ట విధానము (Rule of Law) ప్రత్యేక చట్ట విధానము (Prerogative Law).

సామాన్య చట్ట విధానము.

ఈ విధానము క్రింద ప్రజలు గాని, ప్రభుత్వోద్యోగులు గాని యొకే విధమగు నేరమున కొకే చట్టము క్రింద విచారింపబడి, యొకే విధముగ శిక్షింపబడుదురు. అనగా చట్టపు దృష్టిలో నందఱు సమానులే; చట్టమునకు మించి యెవ్వరును నుండజాలరు. ప్రతి వ్యక్తియు చట్టమునకు లోబడియే ప్రవర్తించుచుండ వలయును. ప్రత్యేక వ్యక్తులకు ప్రత్యేక చట్టపు సౌకర్యములుండవు. ఈ విధానము న్యాయాధికారులకు, కార్య నిర్వాహక వర్గమునుండి సంపూర్ణాధికారము నొసగుటయే

గాక, దీనిపై గూడ సర్వాధికారము నొసగును. ఇందువలన న్యాయాధికారులు నిష్పాక్షికముగ ప్రవర్తించుట కనుకూల వాతావరణము ఏర్పడును. ఈ విధానము నాంగ్ల దేశము నందును, ఆంగ్లదేశము క్రిందనున్న బాధ్యతాయుత ప్రభుత్వ ములందును గాంతుము. ఇందువలననే ఆంగ్లదేశ న్యాయ శాఖకు పేరు ప్రతిష్ఠలు గలవు.

ప్రత్యేక చట్ట విధానము.

ఈ విధానము ప్రజలను, ప్రభుత్వోద్యోగులనుండి వేరు పఱచి, వీరికి ప్రత్యేక పరిపాలనా చట్టముల నేర్పఱచి, వీరు నేరములను గావించినపుడీ ప్రత్యేక చట్టముల క్రిందనే విచారింపబడునట్లుచేయును. ప్రజాపీడనమును గావించు నుద్యోగులు ఈ విధాస రక్షణమును బడయుటచే నిరంకుశముగ ప్రవర్తింతురు. ప్రభుత్వమునకు తన ఉద్యోగులపై గల అభిమానముచే, నిష్పాక్షికన్యాయము జఱుగకుండ యుండుట కవకాశ మేర్పడును. ఈ విధానము ఫ్రాన్సు మున్నగు దేశములందు గాంతుము. ఈ విధానము ప్రజాపాలనా సిద్ధాంతములగు సమానత్వము, భ్రాతృత్వము మున్నగు వానికి పూర్తిగ వ్యతిరేకమే గదా! తానే నేరమును గావించి, తనకు శిక్షను జెప్పుకొనుట న్యాయ సమ్మతమా?

ఇంత వఱకు మనము పైన తర్కించిన విషయములను బట్టి ప్రజాపాలనము ననుభవించుచుండిన నవీన ప్రభుత్వము లను ఈక్రింది పట్టికలో జూపించిన విధముగ నిర్ణయింపవచ్చును.

	విభజనాధారము	మొదటి రకము	రెండవ రకము
1	రాజ్యాంగనిర్మాణ మన్వయించు రాజ్యము యొక్క స్వభావము.	ఏకప్రభుత్వము	సంయుక్త ప్రభుత్వము.
2	రాజ్యాంగ నిర్మాణము యొక్క స్వభావము.	సౌలభ్య రాజ్యాంగ నిర్మాణము	కాఠిన్య రాజ్యాంగ నిర్మాణము.
3	శాసనసభల స్వభావము	(1) పురుషులకు మాత్రమే ఎన్నిక హక్కు (2) ఏకసభ్య నియోజక వర్గము. (3) పూర్తిగగాని కొంతవరకు గాని ఎన్నుకొన బడిన సభ్యులుగల పైసభ	(1) యుక్తవయస్కులకు ఎన్నిక హక్కు. (2) బహుసభ్య నియోజకవర్గము (3) ఎన్నికలేని పైసభ.
4	కార్యనిర్వాహక వర్గము యొక్క స్వభావము.	పార్లమెంటు విధానము.	పార్లమెంటేతర విధానము.
5	న్యాయస్థాన స్వభావము	సామాన్యచట్ట విధానము.	ప్రత్యేక చట్ట విధానము.

—♦ ద్వితీయ ఖండము. ♦—

ఆంగ్లదేశ రాజ్యాంగ నిర్మాణము.

పూర్వస్థితి.

ప్రాచీన కాలము నుండియు, ఆంగ్లదేశము తదితర పాశ్చాత్య దేశములవలె తఱచుగ విప్లవములకు గుఱిగాక, కాలమును ప్రజల భావవికాసమును అనుసరించి, తన ప్రభుత్వ విధానమును మార్చుచేసికొనుచు క్రమముగ బరిణామమును పొందెను. రోమను పరిభువులు ఆంగ్ల దేశమునుండి వెడలి పోయిన పిమ్మట జాట్సు, శాగ్జనులు, ఆంగ్లేయులు బ్రిటనుల నోడించి తమతమ ప్రభుత్వములను, బ్రిటనులో స్వతంత్రముగ స్థాపించుకొనిరి. ఆంగ్లు, శాగ్జనుల సమ్మేళనము దీని ఫలితమే. యుద్ధనైపుణ్యమును గలిగి సేనాధిపతులుగ నున్నవారే రాజులుగ నేర్పడుచుండిరి. రాజునకు విజ్ఞానసంపన్నుల సలహా సంఘమొకటి యుండెను. దీనికి సేనానాయకులను, రాజ కుటుంబములోని పెద్దలను, మత గురువులను సభ్యులుగ రాజే నియమించి వీరి సలహాతో సర్వాపరిపాలనమును గావించుచుండెను.

ఒకొక్కపుడీ సంఘమే రాజు నెన్నుకొనుటగూడ గలదు. కాని రాజుయొక్క వ్యక్తిత్వమును బట్టి రాజాధికారము చలాయింప బడెడిది. దీనికి దోడు స్థానిక సంస్థలు తమ వ్యవహారములనెల్ల రాజునకు లోబడియే గావించుచుండెడివి.

తదుపరి నార్మనులు జయమును గాంచి రాజులైన వెంటనే, సామంత రాజులయు, జమీందారులయు, అధికారములు గట్టిపడెను. రాజే సర్వాధికారిగ నుండి తన యిష్టాను సారము అధికారములను చెలాయించుచుండెను. విలియమ్ (William the Conquerer) రాజు అయినవెంటనే భూముల నెల్ల స్వాధీనపఱచుకొని తనకు లోబడిన జమీందారుల కొస గెను. ఇట్లు క్రమమగు వరుసగ, సామంత రాజులు, జమీందారులు, భూఖామందులు, ఏర్పడి రాజాజ్ఞనుగొని తమ తమ ప్రదేశములను పాలించుచుండిరి. విలియమ్ రాజైన వెంటనే కేంద్రప్రభుత్వమును బలపఱచి రెండు ప్రభుత్వ శాఖలను స్థాపించెను.

1 న్యాయశాఖ :— దీనికి ప్రధానాధికారి లార్డ్ చాన్సెలర్.

2 కోశశాఖ:— దీనికి కోశాధికారి ప్రధానాధికారి.

ఈ శాఖలకు జెందిన ప్రధానోద్యోగులు బారన్సు (Barons) అనబడుదురు. విలియమ్ లోగడనున్న సలహా సంఘమును మార్చి, దాని స్థానమున పెద్ద సభను స్థాపించెను.

దీనికి జమీందారులు, మతవేత్తలు సభ్యులుగ నియమింప బడిరి. కాని భూస్వాములకు మాత్రమే సభ్యత్వము లభ్యపడు చుండెను. మతవేత్తలు కూడ భూస్వాములుగ నుండినపుడే సభ్యులుగ నియమింపబడు చుండిరి. ఈ పెద్దసభకు కార్యభార మెక్కువగుటచే, ఈ సభనుండి కొలది సభ్యులుగల శాశ్వత సంఘ మొండు స్థాపింపబడెను. దీనికి సభ్యులను రాజే నియమించుకొని వీరి సలహాతో దేశమును పాలించుచుండెను. ఈశాశ్వతసంఘము క్రమేణ విభజింపబడి ప్రథమమున ప్రీవి కౌన్సిల్‌గను, తుదకు క్యాబినెట్‌గను మారెను. దీనికి న్యాయ వాదులను సభ్యులుగ రాజు నియమించుచుండెను. దీనినుండియే వివిధ న్యాయస్థానము లేర్పడెను. కాని చివరి అపీలుమాత్రము శాశ్వత సంఘముతో గూడిన రాజుదే.

ఈలోపల పెద్దసభ శాసనసభగ మారెను. మొదటి హెన్రీ 1100-ల సంవత్సరములో ప్రజల ప్రధానహక్కులకు పూచీ నొసగెను. మఱియు స్థానిక ప్రభుత్వమునుగూడ సక్రమముగ స్థాపించెను. మొదటి రిచర్డ్ కాలములో ఏకచ్ఛత్రాధిపత్యము (Monorchy) ప్రబలెను. దీని ఫలితముగ జాన్ ప్రభువైన వెంటనే నిరంకుశముగ ప్రవర్తించి ప్రజలయొక్క ముఖ్యముగ భూస్వాముల విశ్వాసమును గోల్పోయెను. ఇట్టి స్థితిలో బ్యారనుల హక్కులను స్థిరపఱచి వారి యిష్టానుసారమే పన్నులను విధించుటకు సమ్మతించెను. తరువాత మాంట్‌ఫర్డ్, ప్రథమ ఎడ్వర్డుల కాలములో భూఖామందులు

ప్రజానాయకులు మతవేత్తలు మున్నగు వారిని సలహా సంఘముగ నేర్పఱచి, వీరి సలహాల ననుసరించి పాలించు చుండిరి. క్రమముగ ఈ సంఘములో గల పెద్దలకును, సామాన్యులకును పూర్తిగ విభేదములు జనించుటచే పెద్దలు ప్రభువుల సభను, సామాన్యులు సామాన్యసభను (House of Commons) స్థాపించుకొనిరి. పార్లమెంటు (ఈ రెండుసభల) అధికారము పెంపొంది, దీని సమ్మతి లేనిదే రాజు పన్నులను విధింపరాదనియు, పన్నులను విధించు అధికారము పార్లమెంటుదే యనియు ధ్రువపరుపబడెను. కోశాధికారమును గట్టి పఱచుకొని తదుపరి కార్యనిర్వాహకాధికారమును, శాసనాధికారమును పార్లమెంటు సంపాదించుకొనెను. రాజునకు మాత్రము శాసనములను త్రోసిపుచ్చు (Vetoing) నట్టియు, సమ్మతించు (Assent) నట్టియు అధికార మొసగెను. రెండవ ఎడ్వర్డు కాలమున రాజు, ప్రభువులు, సామాన్యులు శాసనములను గావించుటయందు సమానాధికారమునే గలిగి యుండిరి కాని శాసనములను స్వయముగ ప్రవేశపెట్టు అధికారము సామాన్యులకు లభింపలేదు. వీరు కేవలము విన్నపములను మాత్రము గావించుకొనుచుండిరి. తుదకు 6-వ హెన్రీ కాలమున శాసనములను ప్రవేశపెట్టు అధికారమును బడసిరి. ట్యూడర్, స్టూవార్టు ప్రభువుల కాలములో ఆంగ్లదేశము నిరంకుశాధికారమునుండి రాజ్యాంగ నిర్మాణ విధానమునకు మారెను. ట్యూడర్ల పాలనము కొంతవఱకు నిరంకుశముగ

నున్నను దేశమునకు నెక్కువ లాభదాయకముగ నుండెను. అందువల్లనే ఎలిజబత్ కాలమున భాషావిజ్ఞానము పెం పొందెను.

స్టూవార్టు రాజుల పాలనమున రాజులకును పార్ల మెంటునకు పరస్పర విభేదములు జనించెను. మొదటి జేమ్సు రాజు స్కాట్లండువాసి. ఈయన నిరంకుశాధికారమును సమ ర్థించుచుండెడివాడు. శాసనములను గావించుట, పన్నులను విధించుట మున్నగు విషయములందు పార్లమెంటు అనుమతి లేకయే నిరంకుశముగ ప్రవర్తించు చుండుటచే పార్లమెంటు నకు వీనిపై స్పర్ధ కలిగెను. తదుపరి ఈయన పుత్రుడగు మొదటి చార్లెస్ రాజాయెను. పార్లమెంటుతో విరోధములు ప్రబలు టచే రెండుసార్లు రాజు పార్లమెంటును రద్దుపఱచెను. 3-వ సారి పార్లమెంటు ఏర్పడి ప్రజల హక్కుల చట్టము ప్రవేశపెట్టెను. అందుపై స్పర్ధలు పెఱిగి 1642 లో దేశము విప్లవమునకు గుఱియాయెను. తత్ఫలితముగ 1649 లో రాజును చంపిరి. తదుపరి రెండవ చార్లెస్ రాజై దేశమును సక్రమముగ పాలించెను. కాని 2-వ జేమ్సు కాలమున మఱల దేశ ములో విప్లవములు జనించుటచే ఈరాజును వెడలగొట్టి ప్రజల హక్కుల ప్రకటనము, హక్కుల చట్టము (Declaration of rights & Bill of Rights) అను రెండు ప్రధాన రాజ్యాంగ పత్రములను గావించిరి.

శాశ్వతసభనుండి ప్రీవీకౌన్సిల్ ఏర్పడెనని లోగడ నుడివియుంటిమిగదా! రాజు దీనికి అధ్యక్షుడుగనుండి కేసులను విచారించి తీర్పుల నొసగుచుండెడివాడు. తరువాత దీని నుండి మఱియొక చిన్న సభ యేర్పడెను. దీనిని క్యాబినెట్ (Cabinet) అని పిలిచెదరు. పెద్ద సభలలో ఐకమత్యము, రహస్యము లేకపోవుటచే నిట్లు చిన్న సభ లేర్పడవలసివచ్చెను. చివరకు ప్రీవికౌన్సిల్ న్యాయస్థానముగను, క్యాబినెట్ కార్య నిర్వాహక వర్గముగను మారెను. ఈ క్యాబినెట్ రెండవ చార్లెస్ కాలమున నేర్పడెను. ఆంగ్లదేశమున రాజ్యాంగ కక్షలేర్పడిన పిమ్మట దీని ప్రాధాన్యము ఎక్కువాయెను. 3-వ విలియం కాలమున కన్సర్వేటివ్, లిబరల్, పక్షములనుండి సభ్యులు దీనిలో నుండెడివారు. ఈ యిరుకక్షుల ప్రతినిధులతో రాజ్యమేలుట అసంభవముగ నుండుటచే ఒకే కక్షలోని ప్రధాన నాయకులను క్యాబినెట్ సభ్యులుగ ఈయన నియమించెను. మఱియు ప్రథమ జార్జి ఆంగ్ల భాష నెఱుగక పోవుటచేతను, వారి సంప్రదాయములను గూడ నెఱుగక పోవుటచేతను, పరిధాన సమస్యల నన్నిటిని వాల్‌పోల్ హస్తగత మొనరించెను. ఈయనను ఆంగ్లదేశ ప్రథమ పరిధానామాత్య డన వచ్చును. అప్పటినుండియే క్యాబినెట్ పలుకుబడిని సంపాదించి 18-వ శతాబ్దాంతమునకు పూర్తిగ వాక్కులను పొందెను.

శాసనసభలు గూడ క్రమముగ అధికారములను సంపాదించెను. ముఖ్యముగ సామాన్య సభ్యుల సభయే ప్రధాన విషయములందు పెక్కు అధికారములను పొందెను.

ప్రస్తుత స్థితి.

నేడు ఆంగ్ల ప్రభుత్వ విధాన మంతయు పార్లమెంటు హస్తగతమై దానిచేతనే నడుపబడుచున్నది. ఆంగ్ల దేశము ఏక ప్రభుత్వమును గలిగియున్నది. పార్లమెంటే కేంద్ర ప్రభుత్వముగ నుండి సర్వ వ్యవహారములను తన చిత్తానుసారము, గావించుచుండును. ఈ దేశమున రాష్ట్రములు లేవు. ఆంగ్ల దేశము, వేల్సు, స్కాట్లండు, ఉత్తర ఐర్లండు (Ulster) కలసి ఏక ప్రభుత్వమును స్థాపించుకొనినవి. తమ సర్వ వ్యవహారములను కేంద్ర ప్రభుత్వమగు పార్లమెంటు ద్వారా గావించుకొనుచున్నవి. ఈ దేశము సౌలభ్య రాజ్యాంగ నిర్మాణమును గలిగియున్నది గావున సర్వ విషయములు ఒకే విధానముతో పార్లమెంటునందు నిర్ణయింపబడుచుండును.

పార్లమెంటన నేమి?

రాజు, ప్రభువుల సభ, ప్రజల సభ కలిసి పార్లమెంటుగ నేర్పడినవి. నేటి రాజ్యాంగవిధానమున రాజు నామ మాత్రుడె; సంప్రదాయ గౌరవముకొఱ కేర్పడిన వాడే. ప్రభుత్వాధికారములో రాజున కెట్టి జోక్యము లేదనియే చెప్పవచ్చును. శాసనసభలు గావించిన శాసనముల నామోదించి తన సంతకముతో చట్టములుగ గావించును.

ప్రభువుల సభ వంశపారంపర్యముగను, నామినేషనుల వలనను ఏర్పడినదే యగుటచే నీ సభకు గూడ నెక్కువగ అధికారము లేదనియే చెప్పవచ్చును. కాని ప్రీవీకౌన్సిల్ దీని నుండియే యేర్పడినది.

ఇక ప్రజల సభ నూటిగ ప్రజలచే నెన్నుకొనబడిన ప్రతినిధులను గలిగియుండును. దీనియందు 615 మంది సభ్యులు గలరు. వీరు ఆంగ్ల దేశము, వేల్సు, స్కాట్లండ్, ఉత్తర ఐర్లండు దేశములనుండి ఎన్నుకొన బడుచున్నారు. ఈ సభకే ప్రభుత్వపు సర్వాధికారములు గలవు. దీనినుండియే మంత్రులు ఎన్నుకొన బడుచున్నారు. ప్రభుత్వపు ఆదాయ వ్యయ సంబంధమగు సర్వ హక్కులు దీనికే గలవు.

రాజ్యాంగ విధాన ముఖ్య సూత్రములు.

1 రెండు శాసనసభలచే నామోదింపబడిన ప్రతి శాసనమును రాజు ఆమోదించి చట్టముగ నొనర్పవలయును. రాజు సమ్మతి నొసగనిచో వెంటనే రెండు శాసనసభలు సమావేశమై, రాజు తప్పక తన సమ్మతి నొసగవలయునని శాసనము గావించి అమలు జరపును.

2 ప్రజల సభయొక్క విశ్వాసమును గోల్పోయిన వెంటనే మంత్రులు రాజీనామా నొసగవలయును. 1924 సం॥ నను 1929 సం॥ నను కార్మిక మంత్రివర్గ మేర్పడినపుడు ఇతర కక్షుల విశ్వాసము మీదనే యాధారపడియుండెను. అధిక సంఖ్యా

కుల విశ్వాసమును గోల్పోయినపుడు మంత్రులు రాజీనామా నొసగవలయునను చట్టము లిఖితరూపముగ లేదు. మంత్రులు రాజీనామా నొసగనిచో ప్రభుత్వ వ్యయమునకు గావలసిన ధనమును పార్లమెంటంగీకరింపదు. మంత్రుల జీతములను నిరా కరించును. ఇట్టి స్థితిలో మంత్రులు నిస్సహాయులై ప్రభుత్వ మును నడుపలేరు. దేశములో అరాచక మేర్పడును. కావున అధిక సంఖ్యాకుల విశ్వాసమును గోల్పోయిన వెంటనే మంత్రులు రాజీనామా నొసగుదురు.

3 ఒక శాసనము రెండు సభలయందును, మూడు పర్యా యము లామోదింపబడిన తర్వాతనే చట్టముగ మారుటకు రాజు సంతకమునకు పంపబడును.

సంప్రదాయ రాజ్యాంగ నిర్మాణము.

రాజెట్టి తప్పిదమును చేయజాలడు. తన సంతకముతో గావింపబడిన ఏ చట్టమునకును బాధ్యుడుగాడు. రాజు తప్పు చేసిన ఆయనను విచారించుటకు చట్ట విధానములేదు. ఏదైన నొక తప్పిదమును రాజు చేయుమనెనని చెప్పినచో ఆ నేర మునకా వ్యక్తియే బాధ్యుడుగాని రాజుగాడు. రాజు గావించు ప్రతి వ్యవహారమునకు ఎవరో ఒకరు బాధ్యులగుదురు. రాజు గావించు చర్యలకు ఆయనయే బాధ్యుడని న్యాయస్థానము లొప్పుకొనవు. వీనికి ప్రధానామాత్యుడే బాధ్యుడు. కాని ఆ యా చట్టములకు సంబంధించిన మంత్రిలే వానికి బాధ్యు లగుదురు.

శాసనసభా చట్టములు (Statute laws).

ఒకచట్టమునకు విరుద్ధముగ నడచుకొన వచ్చునను అధికారము ప్రభుత్వములో నెచ్చటను లేదు. ఈ విషయము 1911 సంవత్సరములో గావింపబడిన హక్కుల చట్టములో స్పష్టముగ వివరింపబడెను. శాసనసభా చట్టముల పత్రము (Statute book) లో గల ఏ చట్టము నైనను, ఏ ప్రభుత్వమైనను ధిక్కరించుచో ఆ ప్రభుత్వము దోషియగును.

ప్రజల సభలో నొక శాసనము మూడు సారులు ఆమోదింపబడి, ప్రభువుల సభలో తోసివేయబడినపుడు మొదటి పర్యాయమునకు, మూడవ పర్యాయమునకు రెండు సంవత్సరముల కాలవ్యవధి యున్నచో నది రాజానుమతిని బడసి చట్టముగ మారును.

కోశసంబంధమైన శాసనములు ఒకసారి ప్రజల సభలో నామోదింపబడి, ప్రభువుల సభలో నిరాకరింపబడినపుడు ఒక మాసము కాలవ్యవధితో చట్టముగ మారి యమలులోనికి వచ్చును. కోశ సంబంధమైన శాసనములు అధ్యక్షునిచే (Speaker of the House) నిర్ణయింపబడును. ఈ విషయము లన్నియు 1911 వ సంవత్సరపు చట్టములో స్పష్టముగ వివరింపబడియున్నవి.

ప్రజల సభ 5 వత్సరముల కొక పరి రద్దు పఱుపబడి నూతనముగా ఎన్నికలు జఱుపబడును. ఇట్టి పై చట్టముల నెల్ల

సవరించుటకు గాని, పాత చట్టములను రద్దు పఱచుటకు గాని, నూతన చట్టములను గావించుటకు గాని పార్లమెంటునకే సర్వాధికారము గలదు.

ఆంగ్లదేశపు కార్య నిర్వాహక వర్గము పార్లమెంటు నుండియే యేర్పఱుపబడును. మంత్రు లందఱును పార్లమెంటు సభ్యులుగనుండి, ప్రజల సభకు లోబడియుందురు. ఈ మంత్రుల కూటమియే (Cabinet) కార్య నిర్వాహకవర్గ మనబడును. దీని నీక్రింది విధముగ నిర్వచింపనగును.

1 మంత్రులు పార్లమెంటు సభ్యులుగ నుండవలెను.

2 ఒకే విధమగు రాజ్యాంగ సిద్ధాంతముల నామోదించి (తఱచుగ నొకే కక్షకు జెందియుందురు) ప్రజల సభలో నధిక సంఖ్యాకుల సమ్మతిని బడసినవారుగ నుందురు.

3 నిర్ణీత విధానము నమలు జఱుపుచుందురు.

4 మంత్రులెల్ల రేకైక బాధ్యతను గలిగియుండి, ప్రజల సభ విశ్వాసమును గోల్పోయినపుడు అంద ఱొక గ్రీవముగ రాజీనామా నొసగుదురు.

5 ప్రధాన మంత్రికి లోబడి, ఆయన నాయకత్వము నామోదింతురు.

నేటి ఆంగ్లదేశ కార్యనిర్వాహక వర్గమునందు పై విషయముల నెల్ల గాంతుము. మంత్రులు కంట్రాక్టులు మున్నగు విషయము లందు జోక్యములను గలిగించుకొన జనదు. అట్టి

వానితో సంబంధమును, మంత్రు లైన వెంటనే మానుకొన వలెను. సివిలు సర్వీసు ఉద్యోగులు గూడ పార్లమెంటు సభ్యులుగ నుండరాదు. ప్రధాన మంత్రియే (First Lord of the Treasury) కోశా గారాధిపతిగ గూడ నుండును. ప్రధాన మంత్రి పదవికి వేతనములేదు. రెండవ పదవికి మాత్రము సంవత్సరమునకు 4000 జీతము గలదు. మంత్రుల జీవితము ప్రజల సభ ప్రతినిధుల విశ్వాసముపై నాధారపడి యుండును. వీరి విశ్వాసమును గోల్పోయినపుడు, తాము ఆ సభను రద్దు పఱచి నూతనముగా ఎన్నికలను మాత్రము తిరిగి జరిపించు అధికారమును మంత్రులు గలిగియున్నారు. ఈ ఎన్నికలు జరిగిన తదుపరి కక్షుల బలాబలములను బట్టి నూతన మంత్రి వర్గమేర్పడును. అనగా మంత్రి వర్గము కక్షుల బలమును బట్టి ఏర్పడును. కాని చాలవఱకు ప్రధానామాత్యుని వ్యక్తిత్వము పైన గూడ నాధారపడియుండు ననుటలో సందేహమే లేదు.

1918-వ సంవత్సరపు చట్టాను సారము, స్త్రీ పురుష విభేదము లేక, ప్రతి వ్యక్తియు ఓటరుగ నుండు అధికారమును గలిగియున్నాడు. కళాశాలలు మున్నగు స్థానములకు దప్ప తక్కిన స్థానములకు ఏక సభ్య నెన్నికొను విధానమే గలదు.

న్యాయ శాఖ.

ఇట న్యాయస్థానములు సామాన్య చట్ట విధానమునే గలిగియున్నవి. కావున ప్రజలు గాని, ప్రభుత్వోద్యోగులు గాని నేరముల గావించినపుడు విభేదము లేక ఒకే విధముగ

విచారింపబడి, [illegible]క్షింపబడుదురు. చట్ట దృష్టిలో నెల్లరు సమానులే. ఈ విషయమున, న్యాయాధిపతులు, కార్య నిర్వాహక వర్గమునకు లోబడక స్వతంత్రముగ నిష్పాక్షికముగ తమ ధర్మములను నిర్వహించు చుందురు. ఇందు వలననే ఆంగ్లదేశ న్యాయస్థానమునకు అపారమగు గౌరవము గలదు.

ఇట ఉన్నత న్యాయస్థానమును ప్రీవీ కౌన్సిల్ అందురు. దీనికి న్యాయాధిపతులు పరిభువుల సభ నుండియే యేర్పడుదురు. సర్వ విధములగు సివిలు, క్రిమినలు నేరములకు ఇదియే అంత్య న్యాయస్థానము. ఆంగ్ల సామ్రాజ్యములోని, అధినివేశన ప్రతిపత్తి ననుభవించుచుండిన దేశములకు, కాలనీలకు, హిందూ దేశమునకు ఇదియే అంత్య న్యాయస్థానము.

కెనడా (Canada)

కెనడా ఆంగ్ల సామ్రాజ్యములో అంతర్భాగమైన స్వాతంత్ర్యముతోనున్న సంయుక్త ప్రభుత్వమును గలిగియున్నది. ఇట ఫ్రెంచి వారును ఆంగ్లేయులును ఎక్కువగ గలరు. వీరు ప్రథమమున పరస్పర విరోధములను గలిగియుండిరి. కాని చివఱకు 1867-వ సంవత్సరములో సంయుక్త ప్రభుత్వ విధానమును నిర్ణయించుకొని, అప్పటినుండి స్నేహ భావముతో తమ ప్రభుత్వమును సక్రమముగ నడపుకొను చుండిరి. ఇందు (1) క్విబెక్ (2) ఆంటారియో (3) నవాస్కా-షియా, (4) న్యూబ్రున్స్‌విక్ (5) మ్యానిటోబా (6) శాస్కచెవాన్ (7) ఆల్బర్టా (8) ఓహియో (9) బ్రిటీషు కొలంబియా-యను 9 రాష్ట్రములు గలవు. కెనడాలో జన సంఖ్య 87 లక్షలు. తెల్లవారికి దప్ప తక్కిన వారికి ఓటు అధికారము గాని, రాజ్యాంగపు హక్కులు గాని లేవు.

ఆంగ్ల సామ్రాజ్యము క్రింద నుండినప్పటికిని, రక్షణలు, మినహాయింపులు మున్నగు షరతులను గలిగియుండక, శాంతి రక్షణ సుపరి పాలనము మున్నగు అన్ని హక్కులను, తన హస్తగతము గావించుకొని సక్రిమ పరిపాలనమును గావించు కొనుచున్నది. దేశము సర్వ విధముల అభివృద్ధిని గాంచి సుఖ జీవితము ననుభవించుచున్నది.

అధినివేశ స్వాతంత్ర్యమన నేమి?

1 ఆంగ్లదేశపు రాజే యీ దేశమునకును రాజు. కాబట్టి ఆయనను తమ రాజుగ భావించి ఆయన యెడ భక్తి విశ్వాసములను గలిగియుండవలెను. ఆంగ్ల దేశములో వలెనే, యిచటగూడ ప్రభువు నామమాత్రుడే. వంశపారంపర్యముగ గౌరవమును, మన్ననలను మాత్రము బడయుచుండును. తన ప్రతినిధిగ నొక గవర్నరు జనరలును నియమించి, యతని ద్వారా పాలించుచుండును.

2 ఆంగ్ల దేశముతో సంపూర్ణ స్నేహ భావమును గలిగి యుండి, పరస్పర సాహాయ్యము నొనరించుకొను చుండవలెను.

3 తన జాతీయ పతాకముతో బాటు, ఆంగ్లదేశ పతాక మగు యూనియన్ జాక్‌ను గూడ ఎగుర వేయు చుండవలెను.

4 తన ఉన్నత న్యాయస్థానమగు సుప్రీము కోర్టునుండి ఆంగ్లదేశపు ఉన్నత న్యాయస్థానమగు ప్రీవీ కౌన్సిల్‌కు సర్వ విషయములగు తగాదాలందును అపీలు చేసికొనవచ్చును.

తక్కిన సర్వ విషయములందును సంపూర్ణ స్వాతంత్ర్యమునుగలిగి, తన ప్రజేచ్ఛ ప్రకారము, ప్రభుత్వమును నడపుకొనుచుండును. మఱియు 1931-వ సంవత్సరమున ఆంగ్ల పార్లమెంటుచే నామోదింపబడిన (West minister act) వెస్ట్ మినిష్టరు చట్టాను సారము, ఆంగ్ల సామ్రాజ్యములో అధినివేశన స్వాతంత్ర్యము ననుభవించుచుండిన యే దేశమైనను, తన

యిష్టము వచ్చినప్పుడు, సామ్రాజ్యము నుండి విడిపోయి సంపూర్ణ స్వతంత్ర దేశముగ నుండవచ్చును (Right to Secede).

సంయుక్త పరిభుత్వము.

అమెరికాలో వలె మిగిలిన అధికారములను రాష్ట్రములకు విడచిపెట్టక, రాష్ట్రముల అధికారములను మాత్రము స్పష్టముగ నిర్ణయించి తక్కిన అధికారముల నెల్ల సంయుక్త పరిభుత్వమే గలిగియుండునట్లు రాజ్యాంగ నిర్మాణమును నిర్ణయించుకొనెను. కాని రాష్ట్రములు గూడ పెక్కు అధికారములను గలిగియున్నవి. ఒక్కొక్క రాష్ట్రమున కొక్కొక లెఫ్టినెంటు గవర్నరును, సంయుక్త పరిభుత్వమే నియమించుచుండును. ఈయన నూటిగ ఆంగ్ల పరిభుత్వముతో ఉత్తర ప్రత్యుత్తరములను జరుపరాదు. రాష్ట్రములలో 21-వ వత్సరమునకు పైబడిన ప్రతి తెల్ల స్త్రీ పురుషుడును ఓటు హక్కును గలిగియుండి తమ తమ శాసనసభలకు ప్రతినిధులను తమ తమ పరిజలనుండియే యెన్నుకొను చుందురు. రాష్ట్రములు తమ పరిజలపై నూటిగ పన్నులను విధించుకొనవచ్చును; తగ్గింపవచ్చును. స్థానిక పరిపాలన మంతయు రాష్ట్రములదే.

పార్లమెంటు

గవర్నరు జనరలు.

ఆంగ్లదేశ రాజుచే, ఈయన 5 వత్సరముల కొకపరి నియమింపబడును. ఈయనకు వత్సరమునకు పదివేల పౌనుల

జీతము. దీనిని కెనడా పరిభుత్వమే భరింపవలెను. ఈయనను తొలగించు అధికారము గూడ రాజుదే.

2 (Senate) పై సభ.

ఈ సభ సభ్యులు ఎన్నికల వలన నేర్పడిన వారుగారు. సంయుక్త పరిభుత్వపు మంత్రిల సలహాతో, దీనికి సభ్యులను గవర్నరు జనరలే నియమించును. ఇందు 96 సభ్యులు గలరు. పరితి సభ్యుడును జీవిత కాలమువఱకు నియమింపబడును. సభ్యుడు 35 వత్సరముల వయసును, నాలుగు వేల పౌనుల ఆదాయమును గలిగి, ఏ రాష్ట్రమునుండి సభ్యుడుగ నియమింప వాంఛించునో, ఆ రాష్ట్రమున మూడు వత్సరములు కాపుర ముండవలెను.

ప్రజా ప్రతినిధుల సభ (House of Commons).

ఈ సభకు సభ్యులు పరిజలచే నూటిగ అన్ని రాష్ట్రి ములనుండియు నెన్నుకొన బడుదురు. ఇందు జనసంఖ్యను బట్టి సభ్యులు ఎన్నుకొన బడెదరు. ప్రస్తుతము 235 సభ్యులు గలరు. పేరి ఎన్నికలు 5 వత్సరముల కొక పర్యాయము జరుగును. ఆయవ్యయ పట్టిక, యితర ఆర్థిక సంబంధములగు సర్వ చట్ట ములు ఈ సభానుమతి తోడనే గావింపబడును. ఈ సభలోని పెద్దకక్షనుండి కార్య నిర్వాహక వర్గముగ నేడుగురు మంత్రులు ఎన్నుకొనబడుదురు.

రెండు సభ లామోదించిన శాసనము చట్టముగ మారును. క్రింది సభచే నొక శాసన మామోదింపబడి, పై సభచే త్రోసిపుచ్చ బడినచో, మఱల నదే శాసనమును రెండు వత్సరముల కాల వ్యవధితో క్రింది సభ ఆమోదించుచో వెంటనే చట్టముగ మారును. క్రొత్త పన్నులను విధించునపుడు మాత్రము రెండు సభల సమ్మతిని తప్పక బడయవలెను.

ఆర్డినెన్సులను గావించు అధికారము గాని, శాసన సభలకు వ్యతిరేకముగ ఆర్డినెన్సులను సర్టిఫై చేయు అధికారము గాని, గవర్నరు జనరలునకు లేదు. ప్రజా ప్రతినిధుల సభను రద్దుపఱచు అధికారము గూడ ఈయనకు లేదు. ఈ అధికారము మంత్రుల హస్తగతమై యున్నది.

రెండు సభ లామోదించిన శాసనములను, గవర్నరు జనరలు అనుమతికి బంపుదురు. రాజ్యాంగ నిర్మాణ విధానానుసారము, ఈ శాసనములను ఆయన అనుమతింప వచ్చును; త్రోసిపుచ్చవచ్చును; లేదా ఆంగ్లదేశపు రాజుగారి విచారణకు బంపవచ్చును. కాని ఆచరణలో మాత్రము మంత్రులకు వ్యతిరేకముగ నెన్నడును జఱుగలేదు.

విదేశ రాయబారులు - ఉన్నత న్యాయస్థానములకు న్యాయాధిపతులు, సేనాధిపతి, మున్నగు పెద్ద ఉద్యోగులెల్లరును మంత్రుల సలహా ప్రకారము గవర్నరు జనరలుగారిచే

నియమింప బడుదురు. నేరస్థులను క్షమించు విషయమును గూడ ఆ యా శాఖలకు జెందిన మంత్రుల సలహా ప్రకారమే గావించును. విదేశ వర్తక, వ్యాపారములకు సంబంధించిన విషయములు, ఇతర సర్వ విదేశ వ్యవహారములు యుద్ధములను బ్రికటించుట, ఒడంబడికలను గావించుకొనుట, మున్నగు సర్వ విషయములందును, కెనడా ప్రభుత్వము స్వతంత్రించి, తన యిష్టానుసారము గావించుకొన వచ్చును. ఆంగ్లదేశపు సరకులపై గాని, సామ్రాజ్యములోని మఱి యే యితర దేశపు సరకులపైన గాని సుంకములను విధించు సంపూర్ణాధికారము గలదు. ఆంగ్ల దేశజుల గాని, యితర దేశజులను గాని వీరి దేశము లోనికి రానిచ్చుటకును, వీరి దేశమునుండి వెడల గొట్టుటకును సంపూర్ణాధికారము గలదు. కెనడాకు ముఖ్య పట్టణము ఒటూహా. ఈ ప్రిదేశము మాత్రిము ఏ రాష్ట్రిము నకును జెంది యుండక, సంయుక్త ప్రభుత్వాధికారమున నుండును.

న్యాయ శాఖ.

ఇట సర్వాధికార న్యాయస్థాన ముండినప్పటికిని, రాజ్యాంగ నిర్మాణమును నిర్వచించునట్టి అధికారము ఈ కోర్టు నకులేదు. ఏలన, 'మిగిలిన అధికారములు' సంయుక్త ప్రభు

త్వమునకే గలవు. రాష్ట్రములు గావించు శాసనములను, సంయుక్త ప్రభుత్వము ధిక్కరించు (Veto) నధికారమును గలిగియున్నదని రాజ్యాంగ నిర్మాణమునందే స్పష్టముగ గలదు.

సంయుక్త ప్రభుత్వమునకును, రాష్ట్ర ప్రభుత్వముల కును చిక్కులతో గూడిన వివాదము లేవైన నేర్పడుచో, ఆంగ్ల దేశమునందలి ప్రీవీ కౌన్సిల్‌కు మాత్రము అపీలు చేసి కొనవచ్చును. ఈ దేశమునకు సంబంధించిన విషయములను విచారించుటకు ప్రీవీ కౌన్సిల్ లో, కెనడా న్యాయాధికారి యొక డుండును.

ఆస్ట్రేలియా (Australia).

ఆంగ్ల సామ్రాజ్యములో అధినివేశన స్వాతంత్ర్యమును గలిగియుండి ఆంగ్ల పార్లమెంటు చట్టానుసార మేర్పడినప్పటికిని ఆంగ్ల పార్లమెంటు ఈ ప్రభుత్వమును రద్దు పఱచునధికారమును గలిగియుండి నప్పటికిని, ఆచరణలో మాత్రము సంపూర్ణ స్వతంత్ర పరిపాలనమును కలిగియున్నది. 1900 సంవత్సరమున ఆంగ్ల పార్లమెంటు చట్టానుసారము 1901 సంవత్సరమున ఈదేశమున సంయుక్త ప్రభుత్వ మేర్పడెను. సంయుక్త ప్రభుత్వపు ముఖ్య లక్షణములగు రాజ్యాంగ నిర్మాణ పత్రి సర్వాధికారత్వము, రాష్ట్రములకును, సంయుక్త ప్రభుత్వమునకును గల అధికార విభజన, రాజ్యాంగ పత్రిమును నిర్వచించుటకు ఉన్నత న్యాయస్థానము గలవు. ఆస్ట్రేలియా బాహుళ్యమగు వైశాల్యమును గలిగియున్నది. 2974581 చదరపు మైళ్లు వైశాల్యము. జనసంఖ్య 5400000 లు మాత్రమే. ఇందు 60 వేలు నల్లవారు. వీరికి రాజ్యాంగపు హక్కులు గాని, ఓటు అధికారము గాని లేవు. ఇది 1 న్యూ సౌత్ వేల్సు, 2 విక్టోరియా, 3 సౌత్ ఆస్ట్రేలియా, 4 క్వీన్సుల్యాండ్, 5 టాస్మేనియా, 6 వెస్టరన్ ఆస్ట్రేలియా యను రాష్ట్రములను గలిగియున్నది. ఈ రాష్ట్రములు ఎక్కువ విశాలమును గలిగి దూరదూరముగ నుండుటచే, తమ స్వరక్షణ కొఱకును, సాంఘిక వర్తక వ్యాపారముల అభివృద్ధి కొఱకును, కేంద్ర

ప్రభుత్వముగ సంయుక్త ప్రభుత్వమును ఏర్పరచుకొనినవి. కేంద్ర ప్రభుత్వపు అధికారములను స్పష్టపఱచి మిగిలిన యధికారములు రాష్ట్రముల కొసగబడినవి. ఒక్కొక రాష్ట్రమునకు గవర్నరును ఏ సం॥ ల కొకమారు రాజే నియమించుచుండును. కాని రాష్ట్రములకు సంబంధించిన సర్వ వ్యవహారములను, రాష్ట్ర శాసన సభానుమతితో మంత్రులమలు జరుపుచుందురు. గవర్నరు నామ మాత్రుడే. సర్వాధికారములు శాసన సభలకే గలవు. యుక్త వయస్కులగు తెల్లవారెల్లరు (స్త్రీ పురుషులు) ఓటు అధికారమును గలిగియుందురు.

పార్లమెంటు.

గవర్నరు జనరల్ సంయుక్త ప్రభుత్వము లోని రెండు శాసనసభలు కలసి పార్లమెంటనబడును. పై సభను సెనెట్ (Senate) అనియు క్రింది సభను ప్రజా ప్రతినిధుల సభ (House of representatives) అనియు అనెదరు. పై సభకు రాష్ట్రములనుండి సమానముగను, క్రింది సభకు జనసంఖ్యను బట్టియు, ప్రజలచేతనే సభ్యులు ఎన్నుకొనబడుదురు.

గవర్నర్ జనరల్.

ఈయన రాజుచే ఏ సంవత్సరముల కొక సారి నియమింపబడును. ఈయనను తొలగించు అధికారము కూడ రాజుదే. ఖీతము సంవత్సరమునకు 10 వేల పౌనులు. ఈ ధనము ఆస్ట్రేలియా బొక్కసము నుండియే చెల్లింపబడును.

పై సభ.

ఒకొక్కరాష్ట్రమునకు ఆయిగురు చొప్పున ఆయి రాష్ట్రములనుండి ముప్పది యాయిగురు సభ్యులు ప్రజలచే నెన్నుకొనబడుదురు. ఈ సభాజీవితము 6 సంవత్సరములు కాని 3 సం. ల కొకపరి నగముమంది సభ్యులు ఖాళీయై వీరిస్థాన ముల నూతన సభ్యు లెన్నుకొన బడుచుందురు. అనగా ఈ సభ ఎప్పుడు ఖాళీగా నుండదు. తమలో నొకని సభాధ్యక్షు నిగ నెన్నుకొనెదరు.

క్రింది సభ.

దీనికి జనసంఖ్యను బట్టి సభ్యు లెన్నుకొనబడుదురు. ప్రస్తుతము 75 గురు సభ్యులు గలరు. దీని జీవితము 3 సం. లు. ఏసభకైనను 21 సం. లు వయసును గలిగి 3 సం. లు ఈదేశ ములో నివసించు ప్రతి తెల్ల స్త్రీ పురుషుడును ఓటు అధికార మును గలిగియుండును. ప్రధానకక్షనుండి 7 గురు మంత్రులు కార్యనిర్వాహక వర్గముగ నేర్పడుదురు. ఆర్థిక విషయము లంచును, ఆదాయవ్యయ పట్టికను ప్రవేశపెట్టుటకును సంపూర్ణాధికారము ఈసభకే గలదు. మంత్రులు సభావిశ్వాస మును గోల్పోయినప్పుడు రాజీనామా లొసగి గవర్నరు జనరల్ చే సభను రద్దుపరపించి నూతనముగా ఎన్నికలను జరిపింతురు. ఈ రెండు సభల సభ్యులకు ఒకొక్కరికి సం. నకు వేయి పౌనుల జీత మొసగబడును.

రాజ్యాంగ నిర్మాణమును సవరణ గావించు విధానములు నిర్మాణపత్రము నందలి 8- వ అధ్యాయమున స్పష్టపరుపబడినవి. ఏదైన నొక శాసనముగాని, సవరణగాని రెండు శాసనసభలచే నామోదింపబడిన పిదప అధిక సంఖ్యాకములగు రాష్ట్రముల యొక్కయు, ప్రతి రాష్ట్ర శాసనసభకు ఓటర్లుగ నున్నవారి యొక్కయు అనుమతిని బడయవలయును. ఒక శాసనసభచే నామోదింపబడి రెండవ శాసనసభచే నిరాకరింపబడినచో, ప్రథమమున ఆమోదించిన శాసనసభ 3 మాసముల కాలవ్యవధితో మరల నామోదించిన వెంటనే గవర్నరు జనరల్ ఆ శాసనమును నిరాకరించినట్టి శాసనసభానుమతితోగాని, స్వతంత్రముగ గాని ప్రజానుమతికి బంపును. అప్పుడు అధిక సంఖ్యాకులగు ఓటరులు అధిక రాష్ట్రములలో నామోదించిన నది చట్టముగ మారును. కాని అట్టి సవరణ ఏదైన ఒక రాష్ట్రము యొక్క హద్దులను మార్పు గావించుట కేర్పడిన దగుచో, పైన జేరొక్కనబడిన అధిక సంఖ్యానుమతికి దోడుగ ఆ రాష్ట్రములోని అధిక సంఖ్యాకులగు ఓటరుల అనుమతిని గూడ బడయవలయును.

ఆయ వ్యయ పట్టిక, ఆర్థిక విషయములు తప్ప తక్కిన చట్టములు, సవరణలు ధిక్కరించుటకు (Veto) గవర్నరు జనరల్‌నకును, రాజునకును, అధికార మున్నప్పటికిని ఆచరణలో మాత్రము మంత్రి వర్గము యొక్క సలహా ప్రకారమే నడచుకొందురు. సంయుక్త ప్రభుత్వమునకు ముఖ్య పట్టణము

క్యాన్ బెర్రా (Cannberra). ఈ పట్టణమును, దీనికి చుట్టును 9 వందల మైళ్ల వైశాల్యము గల ప్రదేశమును సంయుక్త ప్రభుత్వాధికారము క్రిందనే యున్నవి.

న్యాయస్థానము.

ఇట ప్రధాన న్యాయస్థానము (Supreme Court) గలదు. దీని న్యాయాధిపతులు మంత్రుల సలహాతో గవర్నర్ జనరల్ చే నియమింపబడుదురు. దీనికి 7 గురు న్యాయాధికారు లుందురు. రెండు శాసనసభలు కలసి సమావేశమై, తీర్మానమును గావించినచేగాని వీరిని తొలగింప వీలులేదు. రాష్ట్రములకు మధ్య నేర్పడిన తగాదాలను ఈ న్యాయస్థానమునకు అపీలుచేసి కొనవచ్చును. లండనులోనున్న ప్రీవీ కౌన్సిల్ కు అపీలు చేయుట వలన గలుగు వ్యయమును, అనవసర కాలయాపనమును తగ్గించుటకు ఈ ఉన్నత న్యాయస్థానము ఏర్పఱచుకొనిరి. సామాన్య చట్ట విధానమే ఈ దేశమునం దమలులో నున్నది.

దక్షిణాఫ్రికా.

ఇది ఆంగ్ల సామ్రాజ్యములో అధినివేశ స్వాతంత్ర్యమును గలిగి యుండిన దేశము. దీనిని బెక్కుమంది సంయుక్త ప్రభుత్వమని భావించి పొరపడుచున్నారు. కాని వాస్తవమునకిది ఏకప్రభుత్వమే. ఈప్రభుత్వము కొన్ని రాష్ట్రముల సంయోగముచే నేర్పడినను, ఆ రాష్ట్రములకు స్వతస్సిద్ధమగు స్వతంత్రాధికారము లేదు. సర్వహక్కులను, అధికారములను, కేంద్రప్రభ్వమే గలిగియున్నది. రాష్ట్రములు స్థానిక సంస్థలను బోలియున్నవి. రాష్ట్రాధికారములలో కేంద్ర ప్రభుత్వము జోక్యమును గలిగించుకొనవచ్చును. రాజ్యాంగ నిర్మాణములో సంయుక్త ప్రభుత్వ విధానములోవలె రాష్ట్రముల హక్కులు నిర్వచింపబడి నప్పటికిని, అదే రాజ్యాంగ నిర్మాణమునందు "ఏరాష్ట్రముచే నైనను కావింపబడిన శాసనములు, సవరణలు కేంద్రప్రభుత్వమునకు వ్యతిరేకముగ నుండ నంతవఱకే అమలులోనుండును" అని నిర్వచింప బడుటచే రాష్ట్రములు తమ యధికారములను, కేంద్రప్రభుత్వమునకు లోబడియే చలాయించుకొనవలయునని స్పష్టమగుచున్నది. ఇందువలన నిది సంయుక్త ప్రభుత్వము గాదు. మరియు 152-వ సెక్షన్ ప్రకారము ఈ క్రింది విషయములలో దప్ప తక్కిన సర్వవిషయములందును, కేంద్రప్రభుత్వము జోక్యమును కలిగించుకొని తన యధికారమును చలాయింపవచ్చును.

1 ఇందు నివసించు నల్లప్రజల కొసగబడిన హక్కులకు, వారు భిన్నముగ నడువరాదు.

2 డచ్చి, ఆంగ్లభాషలను సమాన దృష్టితో జూచుచు దేశీయ భాషలుగ నమలు జరుపవలయును.

3 నల్లవారుగల ప్రదేశములకు సంబంధించిన పరిపాలనా విషయములను మార్పుగావింపరాదు.

ఈ పై మూడువిషయములను మార్పుగావించుటకు రెండు శాసనసభల యందును, రెండు పర్యాయములు అధిక సంఖ్యాకుల సమ్మతిని బడసిన పిదప మూడవవారు $\frac{2}{3}$వ వంతు సభ్యులు ఆమోదింపవలయును. నల్లవారి ప్రదేశముల పరిపాలనము పూర్తిగ గవర్నర్ జనరల్ స్వాధీనమందుండును. దక్షిణాఫ్రికా ప్రభుత్వమును సంయోగ ప్రభుత్వమని (Union of South Africa) అనెదరు. ఇచ్చట గల కేప్ ఆఫ్ గుడ్ హోప్ (Cape of good hope), ట్రాన్స్వాల్ (Transval) నేటాల్ (Natal), ఆరెంజి రివర్ కాలనీ (Orange river colony) అను నాలుగు రాష్ట్రములు కలసి సంయోగ ప్రభుత్వమును 1919 సం. లో ఏర్పరచుకొనెను. వీనిలో రెండు డచ్చివారి రాష్ట్రములును మిగిలిన రెండును ఆంగ్లేయులవియునై యున్నవి. వీరిలో వీరు పరస్పర విరోధములను గలిగి యుండి, చివరకు సంయోగ ప్రభుత్వమును గావించుకొని సఖ్యమును గలిగియుండిరి.

ఈ దేశపు జన సంఖ్య 69 లక్షలు. ఇందు 53 లక్షలు నీగ్రోలును, హిందూ దేశీయులునై యున్నారు. మిగిలిన 16 లక్షలలో 9 లక్షలు బోయర్లును, 7 లక్షలు ఆంగ్లేయులునై యున్నారు. ట్రాన్సువాలు, ఆరేంజిరివర్ కాలనీ రాష్ట్రిము లలో బోయర్లును, కేప్ ఆఫ్ గుడ్ హోపు నేటాల్ రాష్ట్రిము లలో ఆంగ్లేయులును అధికముగ నున్నారు. తెల్లవారగు బోయర్లకు, ఆంగ్లేయులకు దప్ప మిగిలిన నల్లవారికి ఓటు అధికారము గాని, రాజ్యాంగపు హక్కులు గాని లేవు. సం యోగ ప్రభుత్వ మేర్పడినప్పటి నుండియు బోయర్లలో నొకరు ప్రధానామాత్యుడుగ వచ్చుచుండెను. వీరే ప్రభుత్వమును నడపుచుండిరని చెప్పవచ్చును. స్మట్సు సేనాని, హెర్ట్జాగ్ మున్నగు ప్రధానామాత్యులు బోయరులే.

పార్లమెంటు.

పార్లమెంటను ఆంగ్లదేశపు రాజుగారి ప్రతినిధియగు గవర్నరు జనరలు, పైసభ (Senate), కిందిసభ (House of Assembly) యని భావము.

గవర్నరు జనరలు.

ఈయనను ఆంగ్ల దేశరాజు 5 వత్సరముల కొకపరి, సాలునకు పదివేల పౌనుల జీతముతో నియమించును. ఈ ధన మును దక్షిణాఫ్రికా ప్రభుత్వమే భరింపవలెను. ఈయ నను తొలగించు అధికారము గూడ రాజుదే.

ద్వితీయ ఖండము

పై సభ.

ఈ సభకు మొత్తము 40 మంది సభ్యులుందురు. వీరిలో 8 మంది మంత్రుల సలహాత్రో గవర్నరు జనరలుగారిచే నియమింపబడుదురు. మిగిలినవారు, రాష్ట్రమునకు 8 మంది చొప్పున, రాష్ట్ర శాసనసభల సభ్యులచేతను, కేంద్ర ప్రభుత్వము యొక్క కింది సభ సభ్యుల చేతను ఎన్నుకొనబడుదురు. ఎన్నికవలన నేర్పడిన సభ్యులు 35 సంవత్సరముల వయస్సును, ఏమువేల అయిదువందల పౌనుల విలువగల ఆస్తిని గలిగియుండి, ఏ రాష్ట్రమునుండి ఎన్నుకొన బడుదురో, ఆ రాష్ట్రమున కాపుర ముండువారుగ నుండవలెను. నియమింపబడిన సభ్యులకు ఆస్తి నియమములేదు. ఈ సభ సభ్యులు 10 వత్సరముల కొకపరి ఎన్నుకొనబడుదురు.

కింది సభ.

ఈ సభకు ప్రతినిధులను జనసంఖ్యను బట్టి ప్రతి రాష్ట్రమునుండియు తెల్లవారిని, తెల్లవారే ఎన్నుకొనుదురు. 22 వత్సరముల ప్రతి తెల్ల స్త్రీ పురుషుడును ఓటు అధికారమును గలిగియుండును. ఈ సభకు ప్రస్తుతము 121 మంది సభ్యులున్నారు. దీని జీవితము 5 వత్సరములు. ప్రధాన రాజకీయ కక్షనుండి పదిమంది మంత్రులు కార్య నిర్వాహక వర్గముగ నేర్పడును. మంత్రులు విశ్వాసమును గోల్పోయినపుడు రాజీనామాల నొసగి, దిగువసభ క్రొత్త ఎన్నికలను జఱిపించుచుందురు. సాలుసరి ఆయవ్యయ పట్టికయు, ఇతర ఆర్థిక వ్యవహారము

లును, పన్నుల విధానమును, పూర్తిగ నీ సభ హస్తగతమై యున్నవి. మిగిలిన వ్యవహారము లన్నియు రెండు సభలచే నిర్ణయింపబడును. రెండు సభల సభ్యులకు సమానముగ జీతములు గలవు. ఒక్కొక సభ్యునకు సంసత్సరమునకు నాలుగు వందల పౌనుల వేతనము.

ఏదైన నొక సభచే నొక శాసనము రెండు పర్యాయము లామోదింపబడి, రెండవ సభచే త్రోసిపుచ్చ బడుచో మూడవ పర్యాయము రెండు సభలును కలసి సమావేశమై అధిక సంఖ్యాకుల అనుమతిప్రకారము గావింపబడును. ఈ శాసనములను ధిక్కరించు (Veto) అధికారము గవర్నరు జనరల్ కును, రాజునకును ఉండినప్పటికిని, ఆచరణలో మాత్రము మంత్రుల సలహా ననుసరించు చుందురు. దేశము యొక్క శాంతి, రక్షణ, సుపరిపాలనమును గావించు అధికార మీదేశ పార్లమెంటునకే గలదు. విదేశములతో సంధి షరతులను గావించుకొనుట, ఎగుమతి దిగుమతి సుంకముల విధించుట, సేనపై సర్వాధికారము, విదేశజుల వలసకు రానిచ్చుట, వారిపై షరతుల విధించుట మున్నగు సర్వవ్యవహారములును, ఈ ప్రభుత్వ హస్తగతమై యున్నవి. గవర్నరు జనరలును, కార్యనిర్వాహక వర్గమును ప్రెటోరియాలో (Pretoria) నుందురు. కాని శాసనసభల సమావేశము మాత్రము కేప్‌టౌన్ (Cape Town) లో జరుగును.

రాష్ట్రములు.

ప్రతి రాష్ట్రమున కొక శాసనసభ గలదు. దీనికి సభ్యులు మూడు సం॥ ల కొకమారు 21 సం॥ ల పై బడిన ప్రతి తెల్ల స్త్రీ, పురుష ఓటరుచే నెన్నుకొన బడుదురు. వీరిలో ప్రధాన కక్షనుండి 4 గురు మంత్రులు కార్య నిర్వాహక వర్గముగ నియమింపబడుదురు. ఒక్కొక రాష్ట్రమునకు ఒక పరిపాలకుని (Administrator) గవర్నర్ జనరల్ నియమించును. రాష్ట్రములు గావించు శాసనములన్నియు గవర్నర్ జనరల్ ఆమోదించినచే గాని చట్టములు గావు. రాష్ట్రములు కొన్ని పన్నులను విధింపవచ్చును; తగ్గింపవచ్చును. విద్య, వ్యవసాయము, స్థానిక సంస్థలు, ధర్మాదాయములు, వైద్య శాలలు, రోడ్లు, పబ్లిక్ వర్క్సు మున్నగునవి రాష్ట్రముల పరిపాలనము క్రింద నుండును.

ఉన్నత న్యాయస్థానము. (Supreme Court)

దీనికి న్యాయాధిపతులను మంత్రుల సలహాతో గవర్నర్ జనరల్ నియమించును. సివిల్, క్రిమినల్ కేసు లన్నియు ఈ కోర్టుచే పరిష్కరింపబడును. ఆంగ్ల దేశమునందున్న ప్రీవీ కౌన్సిల్‌కు అప్పీలు చేసికొనవచ్చును.

ఐర్లండు.

ఆంగ్లదేశముచే జయింపబడి ఆప్రభుత్వముతో నైక్యమై చాలకాలమునుండియు ఆంగ్లేయుల పాలనము క్రిందనే యుండెను. ఇందువలన ఐరిష్ జాతీయత, నాగరికత, భాష మున్నగు ప్రధాన లక్షణములు నశించినవి. రైతులు తమ భూముల హక్కులను గోల్పోయి, ఆంగ్లేయులచే బీల్చి పిప్పిచేయబడిరి. సామాన్య ప్రజలు అజ్ఞానమునకును, దారిద్ర్యమునకు గురి యైరి. పరపాలనము వలన దేశము తన జీవకళను గోల్పోయి నది. తత్ఫలితముగ దేశమున నసంతృప్తి ప్రబలి ప్రభుత్వముపై ప్రజలు తిరుగుబాటు గావించిరి. దేశములోని ప్రముఖులు పెక్కురు విప్లవోద్యమమును నడపిరి. దీనినే సిన్‌ఫీన్ (Sinnfein) ఉద్యమ మందురు. ఈ సమయమున దేశమున రెండుకక్షలేర్పడెను. అందు ఉత్తర ఐర్లండు (Ulster) లో గల వారు చాలమంది ఆంగ్లేయ భూస్వామంపములును, జమీందారులును అగుటచే వీరు దేశస్వాతంత్ర్యమును వాంఛింపక, ఆంగ్లేయ ప్రభుత్వము క్రిందనే యుండగోరిరి. ఇందు 6 జిల్లాలు గలవు. దక్షిణ ఐర్లండువారు మాత్రము నిజదేశ స్వాతంత్ర్య బద్ధకంకణులై విప్లవమును సాగించిరి. దీనికి గ్రిఫిత్, కాలిన్స్, డివెలరా, మాక్స్వినీ, పేటర్, మైకేల్ మున్నగు వారు నాయకులు. ఇందు 26 జిల్లాలును, 30 లక్షలు ప్రజలును గలరు. ఐరోపా మహాసంగ్రామ కాలములో విప్లవోద్యమము తీవ్ర

రూపమును దాల్చుటచే 1921 సం. డిశంబరులో రాజీ జరిగెను. అప్పుడు ఉత్తర ఐర్లండును విడదీసి, దక్షిణ ఐర్లండునకు మాత్రము స్వతంత్ర ఐర్లండు (Irish free state) అను పేరుతో రాజ్యాంగవిధాన మొసగిరి. కాస్గ్రేవ్, గ్రిఫిత్సు, కాలిన్సు అనువారు సంధిని గావించుకొనుటకు లండను వెళ్లిరి. ఉత్తర ఐర్లండును విడదీయుట, మరికొన్ని ప్రధాన రాజ్యాంగ విషయములందును ఇష్టపడలేదు. కాని ఆంగ్ల ప్రభుత్వపు మోసపు వాగ్దానముల వలనను, విషమ పరిస్థితుల వల్లను సంధిపత్రములందు సంతకములను గావించిరి. వీరు తిరిగి తమ జన్మభూమికి వచ్చి జరిగిన విషయముల నెల్ల ప్రజల కెరిగించిరి. ప్రజలు రాజీ కిష్టపడక ఉద్రేకపూరితులై కాలిన్సు, గ్రిఫిత్సులను చంపిరి. ఐరిష్ రిపబ్లిక్ కక్షకు జొందిన డివెలరా, మాక్స్వినీ సోదరి యీ సంధి కిష్టపడలేదు. కాస్గ్రేవ్ మాత్రము ప్రభుత్వమును నడుప నిశ్చయించుకొనెను.

సంధిషరతులు.

1 ఐర్లండు పాలనాధికారము రాజు హస్తగతమైయుండి కెనడాలో వలెనే చట్టము, ఆచరణ, సంప్రదాయములను అనుసరించి రాజప్రతినిధి యగు గవర్న జనరల్ చే నిర్వహింప బడును. స్వతంత్ర ఐర్లండు పరిపాలనా విధానమును నిర్వహించుటకు ఒక కార్యనిర్వాహకవర్గ ముండును. ఇది క్రిందిసభకు (Dail Eireann) బాధ్యతను వహించును. ప్రజలచే నెన్ను కొనబడిన ఈసభాధ్యక్షుని నిర్ణయానుసారము కార్యనిర్వాహక

వర్గమునకు 5 గురకు తక్కువ గాకుండను, 7 గురకు మించకుండను మంత్రులు గవర్నర్ జనరల్ చే నియమింపబడుదురు.

2 ఐర్లండు పాలనాధికార మంతయు ఆదేశపు ప్రజదే యనియు, వీరివల్లనే పార్లమెంటునకును, మంత్రివర్గమునకును న్యాయస్థానము నకును అధికారము లొసగబడె ననియు లిఖింపబడెను. బ్రిటిష్ పార్లమెంటుచే నధికారము లొసగబడి నట్లెచటను వ్రాయబడి యుండలేదు.

3 స్వతంత్ర - ఐర్లండు సమాన స్వరాజ్య హక్కులను గల జాతుల సమితి (British Common Wealth of Nations) లో నొక సభ్యురాలని వ్రాసిరి. కాని బ్రిటిష్ సామ్రాజ్యములో నొక భాగమని వ్రాసియుండలేదు.

4 ఆంగ్లసామ్రాజ్య మను పదమును తొలగించి సమాన స్వరాజ్య హక్కులు గల జాతుల సమితిలో నొక సభ్యు రాలను పదమును వాడుటకు ఆంగ్లమంత్రులు సమ్మతించిరి.

5 ఐరిష్ జాతికి చెందినట్టియు, శాస్త్రప్రకారము ఐరిష్ జాతీయతను పొందినట్టియు, ప్రతి స్త్రీపురుషుడును సమాన మగు హక్కులను, ధర్మములను గలిగి యుండును. ఈ దేశ మున 7 సం. లు నివసించిన ప్రతివారును పౌరత్వమును పొందుదురు. (Citizenship).

6 గెయిలిక్ భాష ప్రభుత్వభాషగ నుండవలయును.

3803

342
350.5 – నా

7 వాక్స్వాతంత్ర్యము, పత్రికాస్వాతంత్ర్యము, మతస్వేచ్ఛ ఆయుధములను ధరించుట మున్నగు హక్కు-లు ప్రతి పౌరుడు గలిగి యుండును.

8 "పంచమ జార్జికిని, వారి వారసులకును, ఐర్లండు రాజ్యాంగ విధానమునకును భక్తిని గలిగి ప్రవర్తించెదను" అను రాజభక్తి ప్రమాణము వ్రాయబడి యుండెను.

ప్రజలచే నెన్నుకొనబడిన ప్రతిసభ్యుడును, ఈప్రమాణమును నిర్బంధముగ గావింపవలయునని యెచటను లిఖింపబడి యుండ లేదు. ఇందువలననే డివెలరా నేడు ఈప్రమాణమును ప్రతి సభ్యుడు గావింప నవసరము లేదనియు, ఇష్టమున్నవారు మాత్రమే గావింపవచ్చుననియు ఆంగ్లప్రభుత్వముతో వాదించు చున్నాడు. తత్ఫలితముగ నీ రాజభక్తి ప్రమాణము రద్దు పఱచబడెను.

పరిభుత్వము.

ఆంగ్లదేశములో వలెనే ఇందు ఏకప్రభుత్వము గలదు. రాష్ట్రములు లేవు. కేంద్రప్రభుత్వమును గలిగి, దీనిక్రింద స్థానిక సంస్థలను స్థాపించుకొని, తన పరిపాలనమును నిర్వహించుకొను చున్నది. ఇచ్చట పార్లమెంటు గవర్నర్ జనరల్‌ను, రెండు శాసనసభలను గలిగియున్నది.

జి. గ్రం. పం.
శా ఖా గ్రంథాలయము
కూచిపూడి

S.R. Thuraisingam

గవర్నరు జనరల్.

ఈయన ఆంగ్లదేశ రాజుచే నియమింపబడును. వేతనము సం. నకు 10 వేల పౌనులు. దీనిని ఐరిష్ బొక్కసము నుండియే చెలింపవలయును.

సై న భ (Senad Eireann)

ఈ సభాసభ్యునిగ 35 సం. లు గల ప్రతి ఐరిష్ స్త్రీ పురుషుడును ఉండుట కర్హులు. దీనియందు 60 మంది సభ్యులు గలరు. ఈ సభకు ఎన్నుకొనవలసిన సభ్యులకంటె 3 రెట్లు సభ్యులను ప్రజ లెన్నుకొందురు. వీరినుండి కావలసిన సభ్యులలో 2/3 వంతు (40) సభ్యులను క్రింది సభ యెన్నుకొనును. మిగిలిన 20 మందిని సైసభయే యెన్నుకొనును. దీని జీవితము 12 సంలు. కాని 3 సంల కొకపరి 4-వ వంతు సభ్యులు ఖాళీయై వీరి స్థానముల నూతన సభ్య లెన్నుకొన బడుదురు. ఇది ఎప్పుడును ఖాళీగానుండదు.

క్రిం ది స భ (Dail Eireann)

ఈ సభకు 21 వత్సరముల వయసుగల ప్రతి ఐరిషు స్త్రీ పురుషుడు ఓటరుగనుండి, సభ్యుడుగ నెన్నుకొనబడు అవకాశమును గలిగియుండును. 30 వేల ప్రజల కొక ప్రతినిధి చొప్పునను, ప్రతి విశ్వ విద్యాలయమునుండి ఒక సభ్యుడును ఎన్నుకొనబడుదురు. ప్రజలే నూటిగ అధ్యక్షుని ఎన్నుకొందురు. ఈయనయే ప్రధాన మంత్రిగనుండి, తక్కిన మంత్రులను

తాను నియమించి, గవర్నరు జనరలు సమ్మతికి బంపును. వీరు కార్యనిర్వాహక వర్గముగ నేర్పడుదురు. కాని ప్రధాన మంత్రికి ఎక్కువ పలుకుబడియు, రాజ్యాంగ విధానమున బెక్కు అధికారములును ఉండును. ఈ మంత్రి పదవ్రులు గవర్నరు జనరలు అమోదమును బడసిన పిదప, క్రింది సభ ఆమోదించిననే గాని భాయపడవు. ఈ సభ జీవితము నాలుగు వత్సరములు. ఈ లోపల సభను రద్దు పఱచవలసి యుండిన, మంత్రుల సలహా ప్రకారము గవర్నరు జనరలు గావింపవచ్చును. ఆదాయవ్యయపట్టిక, ఆర్థిక విషయములందు ఈ సభకే సర్వాధికారము గలదు.

ఒక శాసనము క్రింది సభచే నామోదింపబడి, పై సభచే త్రోసిపుచ్చబడిన-చో, 270 దినముల కాల వ్యవధితో మఱల క్రింది సభ ఆమోదించిన వెంటనే చట్టముగ మారును.

ఏ దైన నొక సవరణను గావింపవలసి యుండిన, దానిని రెండు సభ లామోదించిన పిదప ప్రజల యెదుట పెట్టబడి, ఓటరుల పట్టికలో గల వారి సంఖ్యలో సగము కంటె నెక్కువగ గాని, ఓట్లు నొసగిన వారిలో 2/3 వ వంతు సంఖ్యగాని ఆమోదించిన-చో, వెంటనే సవరణ అమలు లోనికి వచ్చును.

ప్రతి శాసనమును గవర్నరు జనరలు ధిక్కరించు (Veto) అధికారమును గలిగియున్నాడు. కాని మంత్రుల సలహా ననుసరించియే నడచుకొనుచుండును. యుద్ధ సమయ

మునను, ఆయుధ సహిత విప్లవము దేశమున వ్యాపించి నప్పు డును దప్ప సైనిక శాసనము (Marshal Law) ను బ్రకటించి అమలు జరుపజనదు.

రైతుల భూస్వాత్వ చట్టము (Land Tenancy Act)

అనాది కాలము నుండియు దక్షిణ ఐర్లండు భూములు రైతుల స్వాధీనమునననున్నవి. వీనిపై రైతులు పరిపూర్ణమగు హక్కు-లను గలిగియుండిరి. ఈ హక్కు-లు వంశ పరంపరగ రైతు సంతతికి జెందుచుండెను. కాని ఆంగ్ల ప్రభుత్వము ఐర్లండును జయించి, తమ ఏలుబడి క్రింద నుంచు కొనిన పిదప, ఆంగ్ల దేశపు భూఖామందులు జమీందారు లీ దేశమునకు వచ్చి, తమ ప్రభుత్వ సాహాయ్యమున నీ భూము లను తమ స్వాధీనము గావించు కొనిరి. అప్పటి నుండియు రైతులకు జిరాయితీ హక్కు-లు గూడ లేకుండ చేసిరి. రైతులు కౌలుదారులుగ మాఱిపోయిరి. ఇందుపై కొంత కాలము నుండి రైతులు తీవ్రాందోళనమును గావించుటచే, ఆంగ్ల పార్లమెంటు భూస్వాత్వ చట్టము నామోదించి, కొన్ని నియమముల నేర్పఱిచెను. అందుపై రైతులకు పూర్వము వలెనే భూములపై సర్వాధికార ముండునట్లును, భూఖామం దులకు నష్టపరిహార మొసగునట్లును ఆంగ్లప్రభుత్వ మేర్పాటు గావించెను. ఈ నష్టపరిహారపు మొత్తమును ఆంగ్లప్రభుత్వ మొక్క-సారిగ భూఖామందులకు చెల్లించి, రైతులవద్ద నుండి మాత్రము సాలుసరి వాయిదాలపై వసూలుపఱచుకొను

చుండెను. ఈ విధముగ నేటికిని ఐర్లండు రైతులు సాలుసకు ముప్పది లక్షల పౌనులను ఆంగ్ల ప్రభుత్వమునకు చెల్లించు చుండిరి. డీవెలరా అధ్యక్షుడుగ నెన్నుకొనబడి, ప్రధాన మంత్రియై అధికారము లోనికి వచ్చిన వెంటనే, యిట్టి అక్రమ మగు పన్నులను తమ రైతులు చెల్లింపజాలరనియు, తాము వసూలు పఱచి ఆంగ్ల ప్రభుత్వమునకు బంపమనియు తెలియ పఱచెను. అనాదినుండియు నీ భూములు రైతులవే యనియు, 16, 17 శతాబ్దములలో ఆంగ్లేయుల దండయాత్రలవలన, ఆంగ్ల భూభామందులు, జమీందారులు రైతుల నక్రమముగ తొల గించి, తమ హక్కుభుక్తము గావించుకొనిరనియు, ఈ అన్యా యము, అక్రమమంతయు నాంగ్లప్రభుత్వముదే గాన్పున, ఈ నష్టపరిహారమును వారే చెల్లింపనలయుననియు, తమ రైతులు మాత్రము చెల్లింపవలసిన బాధ్యత లేదనియు, డీవెలరాగారు గట్టిగ వాదించుచున్నారు. ఇందుపై రెండు దేశముల ప్రభుత్వ ములకు పూర్తిగ మనస్పర్థలేర్పడెను. ఒకరి నొకరు సాధింప తీవ్రకృషి సలుపుచున్నారు. ఈ సమస్యను బరిష్కరింప ఆంగ్ల సామ్రాజ్యములోని కొంతమంది న్యాయాధిపతుల సంఘమును నియమించి వారి తీర్మానానుసారము గావింతమని ఆంగ్లప్రభుత్వ మనుచున్నది. ఆంగ్ల సామ్రాజ్యముపై తమకు విశ్వాసము లేదుగాన, వివిధదేశములనుండి కొంతమంది పెద్దల నెన్నుకొని వారి యిష్టానుసారము గావింతమని డీవెలరా నుడువుచు

న్నాడు. ఇది తమ ప్రతిష్ఠకు లోపమని ఆంగ్లేయులు భావించు చున్నారు. దీని పర్యవసాన మింతవఱకును తేలలేదు. ముందెట్లు పరిణమించునో చూడవలసియున్నది.

న్యాయశాఖ.

న్యాయాధిపతులను మంత్రులే నియమింతురు. బహు స్వల్పములగు నేరములను దప్ప మిగిలినవానిని జ్యూరీ విచారించు చుండును. న్యాయ విచారణకు అంత్యకోర్టు ఉన్నత న్యాయస్థానమే. సివిలు, క్రిమినలు కోర్టులన్నియు దీనిక్రిందనే గలవు. కొన్ని సందర్భములలో ఆంగ్లదేశ ప్రీవీకౌన్సిలునకు అపీలు చేసికొనవచ్చును.

అమెరికా.

అమెరికా ప్రథమమున ఆంగ్ల దేశమునకు లోబడియే యున్నది. కాని కొన్ని ఆర్థికపు చిక్కులవలనను, పరిస్థితుల వలనను ఆంగ్ల దేశముపై తిరుగుబాటును గావింపవలసివచ్చెను. ఈ విప్లవమునకు ప్రధాన కారణములు:- (1) ప్రజా సర్వాధికారము:- సర్వాధికారము ప్రజల నుండియే యుద్భవించెను. వీరి యిష్టాను సారమే దీనిని నడుపవలెను. వీరి సౌకర్య, లాభములకే దీనిని వినియోగింపవలెను. (2) సమానత్వము:- ప్రజలెల్లరు సమానమగు రాజ్యాంగపు హక్కులను గలిగియున్నారు. అందువలన ప్రభుత్వ దృష్టిలో నందఱు సమానులే; బాధ్యతను వహించుట కర్హులే. (3) ప్రాతినిధ్యము లేనిదే పన్ను లొసగబడవు. ఇట్టి సిద్ధాంతములతో 1775 లో తిరుగుబాటును గావించి, 1783 వఱకు యుద్ధమును గావించి జయమును గాంచిరి. ఇది ప్రపంచమునకు నూతనాదర్శమును, నవీన రాజ్యాంగ నిర్మాణ పత్రమునకు ప్రథమాధారమునాయెను. అమెరికా రాష్ట్రముల రక్షణకొఱకు ఆంగ్ల దేశము 7 వత్సరముల యుద్ధమును (7 years War) 1756-63 వఱకు ఫ్రెంచి మున్నగు వారితో గావించెను. ఈ కారణముచే అమెరికా రాష్ట్రములపై ఆంగ్ల ప్రభుత్వము అధికముగ పన్నును విధింపవలసివచ్చెను. అమెరికా వారికి ఆంగ్ల పార్లమెంటులో ప్రాతినిధ్యము లేదు. అట్టి ప్రాతినిధ్యము నొసగుట కనుకూల

మగు వాతావరణముగూడ లేదు. అందుపై అమెరికా ప్రజలు, పన్నులను చెల్లింపమని తిరుగుబాటును గావించిరి. 1775 లో సాగించి, 1783 లో సంపూర్ణ స్వాతంత్ర్యమును స్థాపించుకొనిరి. 1776 లో స్వాతంత్ర్య ప్రకటనమును అమెరికనులు గావించిరి. 1778 లో బెంజమిన్ ఫ్రాంక్లిన్ నాయకత్వమును వహించి, ఫ్రెంచివారి సాయముతో నాంగ్లేయుల నోడించెను. 1781 లో జార్జి వాషింగ్టన్ సేనానికి ఆంగ్లేయులు యార్క్ పట్టణము నప్పగింపవలసి వచ్చెను. 1783 లో వర్సెలీస్ సంధిలో ఆంగ్లేయులు అమెరికా వారి పరిపూర్ణ స్వాతంత్ర్యము నామోదించిరి. ఆంగ్ల ప్రభుత్వపు బానిసత్వము నుండి విముక్తులైన వెంటనే వివిధ రాష్ట్రములు గలసి యొక రాజ్యాంగ నిర్మాణ పత్రమును నిర్మించుకొనిరి. ఇదియే పరిపూర్ణ సంయుక్త ప్రభుత్వమునకు ప్రథమ సోపానము. ఈ పత్రము నందిట్లు గలదు.

"భగవంతునిచే ప్రజలందఱు సమానముగ సృష్టింపబడిరి. ఇతరుల హస్తగతము గావింపజాలని కొన్ని హక్కులను ప్రతి వానికి భగవంతు డొసగెను. ఈ హక్కులలో జీవితము, స్వాతంత్ర్యము, సుఖము నొసగు విధానము ననుసరించుట మున్నగునవి గలవు. ఈ హక్కులను లభ్యపఱచుకొని, సురక్షితముగ గాపాడుకొనుట కొఱకే ప్రజలచే ప్రభుత్వములు స్థాపింపబడినవి. ప్రభుత్వములు తమ న్యాయ బద్ధాధికారములను ప్రజలనుండియే పడసినవి. ఈ సిద్ధాంతముల నేప్రభుత్వ

మైనను ధిక్కరించిన వెంటనే దానిని సవరించుటకు, త్రోసి పుచ్చుటకు, నూతన ప్రభుత్వమును స్థాపించుకొనుటకు ప్రజలకు సంపూర్ణాధికారము గలదు."

అమెరికా ప్రభుత్వము.

ఈ దేశమున స్పష్టమగు సంయుక్త ప్రభుత్వ విధాన మేర్పడెనని లోగడ నుడివి యుంటిమి గదా! నేటి అమెరికా సంయుక్త ప్రభుత్వములో 48 రాష్ట్రములు గలవు. ఈ రాష్ట్ర ములన్నియు గలసి యీ ప్రభుత్వాధికారములను ద్వివిధము లుగ విభజించుకొనెను.

(1) సంయుక్త ప్రభుత్వ ప్రధానాంగములగు, శాస నాధికార, కార్య నిర్వాహకాధికార, న్యాయాధికార శాఖ లను విడివిడిగ, స్పష్టముగ విభజించుకొనెను.

(2) సంయుక్త ప్రభుత్వమున కొసగిన అధికారము లను స్పష్టముగ, లిఖితరూపముగ వివరించుచు, 'మిగిలిన అధి కారముల'ను అన్నింటిని రాష్ట్రములకు విడిచిపెట్టెను. 1791-వ వత్సరపు, 10-వ సవరణము నందిట్లు గలదు.

"రాజ్యాంగ నిర్మాణముచే సంయుక్త ప్రభుత్వమున కొసగబడని అధికారములు - లేక రాష్ట్రములకు లేవని స్పష్టపఱుపబడినట్టి అధికారములు గాక తక్కిన సర్వాధికార ములును రాష్ట్రములకే—రాష్ట్రప్రజలకే యొసగబడినవి."

కావున రాజ్యాంగ నిర్మాణముచే నొసగబడిన అధికారములను మాత్రమే సంయుక్త ప్రభుత్వము చలాయించుకొనవలెను. తక్కినవానిని రాష్ట్రములే చలాయించుకొనును.

సంయుక్త ప్రభుత్వము, పైసభ (Senate), క్రిందిసభ (House of Representatives) అను రెండు శాసనసభలను గలిగి యున్నది. ఈ రెండు సభలును కలసి కాంగ్రెస్ అనబడును. మఱియు ప్రజలచే నెన్నుకొనబడిన అధ్యక్షుడు ఒకడు ఉండును.

పైసభ.

ప్రతిరాష్ట్రము నుండియు సమానసంఖ్యగ నిద్దఱు సభ్యులు ఆరు వత్సరముల కొకపరి ప్రజలచే నెన్నుకొనబడుదురు. ఇట్లు పైసభ 96 సభ్యులను గలిగి యుండును. రెండు వత్సరముల కొకపరి ⅓ వ వంతు సభ్యులు ఖాళియై వీరిస్థానమున నూతనసభ్యు లెన్నుకొనబడుదురు. ఈ సభ యెప్పుడును పూర్తిగ ఖాళీగా నుండదు. విదేశములతో నధ్యక్షుడు గావించుకొనిన ఒడంబడికలను, సంధిషరతులను ఆమోదింపవచ్చును; లేదా త్రోసిపుచ్చనచ్చును. వీని ఆమోదమునకు ⅔ వ వంతు సభ్యులు సమ్మతింపవలెను. సంయుక్త ప్రభుత్వోద్యోగులను అధ్యక్షుడు నియమించిన. సెనేటు వారు నామోదింపవచ్చును; త్రోసివేయవచ్చును. సంయుక్త ప్రభుత్వ ఉపాధ్యక్షుడే, దీని సమావేశములకు అధ్యక్షుడుగ నుండును. ఈయన సెనేటు సభ్యుడు గాడు కావున ఓటింగులో పాల్గొనగూడదు. కాని

సమానసంఖ్య కల ఓట్లు వచ్చినప్పుడు మాత్రము తన అంత్య నిర్ణయపు ఓటును (Casting Vote) ఒసగవచ్చును. ఈసభ ప్రత్యేక వ్యవహారములకు, ప్రత్యేక కమిటీలను నియమించి, తన వ్యవహారములను సక్రమముగ వీనిద్వారా నడపుకొనుచు నుండును.

కింది సభ.

జన సంఖ్యను బట్టి సభ్య లెన్నుకొనబడు చుందురు. ఓటరు 25 సంll ల వయస్సు గలిగి, 7 వత్సరములు అమెరికా పౌరుడుగ నుండవలెను. సభ్యుడు ఎన్నుకొనబడిన రాష్ట్ర ములో నివసించువాడుగ నుండవలెను. సభ్యులు తమనుండి అధ్యక్షుని (Speaker) ఎన్నుకొనుదురు. ఈ సభా జీవితము రెండు వత్సరములు. కోశ సంబంధమగు సర్వ వ్యవహారములు ప్రథమమున ఈ సభలోనే ప్రవేశ పెట్టవలయును. కాని పై సభ వీనిని సవరింపవచ్చును.

అధ్యక్షుడు.

అధ్యక్షుడు స్వతస్సిద్ధముగ అమెరికా వారికి జన్మించిన పౌరుడుగ - నుండవలెను. అధ్యక్షుని, ఉపాధ్యక్షుని, నాలుగు వత్సరముల కొకపరి ప్రజలు ఎన్నుకొనుదురు. అధ్యక్షుని ఎన్నికలో ఒక్కొక్క రాష్ట్రమునకు కాంగ్రెసులో నెంత మంది సభ్యులు గలరో అన్ని ఓట్లు ఉండును. ఎన్నికల అనంత

రము వోట్లు గత అధ్యక్షుని సమ్మఖమున లెక్కింపబడి, జయమును గాంచిన వారిని అధ్యక్షునుగ ప్రకటింతురు. ఉపాధ్యక్షుని విషయమున గూడ నిట్లే జఱుగును.

అధ్యక్షుడే కార్య నిర్వాహకాధికారి. ఈయనకు బెక్కు అధికారములు గలవు. మంత్రుల నందఱిని నియమించును. కాంగ్రెసుచే నామోదింపబడిన శాసనము లన్నియు నీయన సంతకమును బడసిననే గాని చట్టములుగ మాఱి అమలులోనికి రావు.

ప్రతి సంవత్సరమును, తన రాజ్యాంగ విధానము నొక సందేశము ద్వారా కాంగ్రెసుకు బంపుచుండును; లేదా కాంగ్రెసు సభ్యుని ద్వారా ప్రవేశ పెట్టించును. అధ్యక్షుడు గాని, మంత్రులు గాని శాసనసభలలో పాల్గొనరాదు. కాంగ్రెసుచే నామోదింపబడిన శాసనములు ఈయన సంతకమును బడయవలెను. ఈ శాసనములను నిరాకరించుచో, తన యుద్దేశమును పది దినములలో కాంగ్రెసుకు తెలియపరచవలెను. అప్పుడు అ శాసనము మరల కాంగ్రెసులో ప్రవేశ పెట్టబడి $\frac{3}{4}$ వ వంతు సభ్యుల ఆమోదమును బడసిననే గాని చట్టము గాదు. ఇట్టి అధిక సంఖ్యను బడయుట చాల కష్టము గావున సామాన్యముగ అధ్యక్షుని అనుమతిని బడయని శాసనములు చట్టములగుట అరుదు.

అధ్యక్షుడు సేనకును, నావికా యానమునకును (స్టీమర్లు ఎయిరోప్లేనులు మున్నగునవి) ప్రధాన సేనానిగ

(Commander-in-chief) నుండును. సంయుక్త ప్రభుత్వము నకు సంబంధించిన పెద్ద ఉద్యోగులనెల్ల నీయనయే నియమించును. పరదేశములకు సంబంధించిన వ్యవహారములు చాలవఱకు నీయన హస్తగతమై యుండును. కాని సంధిషరతులు, ఒడంబడికలు మాత్రము పైసభకు జెందిన 2/3 వ వంతు సభ్యుల ఆమోదమును బడయవలెను. పరదేశములపై యుద్ధములు గావించు అధికారము మాత్రము పూర్తిగ కాంగ్రెసుదే.

రాజ్యాంగ నిర్మాణపు సవరణలు.

కాంగ్రెసులోగల రెండు సభలలో 2/3 వ వంతు సభ్యులు సవరణను వాంఛించినపుడుగాని; రాష్ట్రములలో 2/3 వ వంతు రాష్ట్రములు సవరణకొఱకు ప్రత్యేకసమావేశము (Convention) ను కోరినప్పుడుగాని, సవరణను ప్రతిపాదింపవచ్చును. అప్పుడు శాసనసభల సభ్యులలో 3/4 వంతు సభ్యులుగాని; రాష్ట్రములచే నేర్పఱుపబడిన ప్రత్యేకసమావేశములోని 3/4వ వంతు సభ్యులుగాని, ఆమోదించుచో సవరణ నెగ్గును. ఇట్లు పరిషమమున సంయుక్త ప్రభుత్వమునకు కారకులైనవారి అధికారమునందే సవరణను గావించు అధికారము లీనమై యున్నది.

రాష్ట్రప్రభుత్వము.

ప్రతి రాష్ట్రమును రెండు శాసన సభలను గలిగియున్నది. క్రిందిసభకు రెండు వత్సరముల కొకపరియు, పై సభకు

నాలుగు వత్సరముల కొకపరియు ఎన్నికలు జఱుగును. పై సభలో రెండు వత్సరముల కొకపరి సగము మంది సభ్యులు ఖాళీయై వారి స్థానమున నూతన సభ్యులు ఎన్నుకొన బడుచుందురు. క్రింది సభ తన అధ్యక్షుని (Speaker) ఎన్ను కొనును. పై సభకు రాష్ట్ర గవర్నరే అధ్యక్షుడుగ నుండును. ప్రతి రాష్ట్రమునకును ప్రధాన కార్యనిర్వాహకుడు గవర్నరే. ఈయన ప్రజలచే నూటిగ నెన్నుకొనబడును. కొన్ని రాష్ట్ర ములకు మాత్రము లెఫ్టినెంటు గవర్నరులు గలరు. అన్ని రాష్ట్రములకును కార్య దర్శులు గలరు. వీరు గవర్నరులు గావించు చర్యల నెల్ల క్రమ విధమున నుంచుట, రికార్డుల జాగ్రత్త పఱచుట, రాష్ట్ర ముద్రల భద్రపఱచి ముద్రలను వేయుచుండుట మున్నగు కార్యములను గావించుచుందురు. మఱియు ప్రతి రాష్ట్రమునకును కోశాధికారి, అటర్నీ జనరలు, లెక్క-లను తనిఖీ చేయు అధికారి (Auditor) మొదలగు ఉద్యోగులు గలరు. ఇట్టి ప్రధానోద్యోగు లందఱు ప్రజలచే నూటిగ నెన్నుకొనబడు చుందురు. రాష్ట్రసేనకు గవర్నరే ప్రధాన సేనాని. రాష్ట్రముల వ్యవహారములను సక్రమముగ నడపుచు, సర్వ వ్యవహారములను శాసనసభల యెదుట బెట్టుచుండును. స్వయముగ శాసనములను ప్రవేశ పెట్టరాదు. కొంతమంది సభ్యులు ప్రత్యేక సమావేశములను కోరుచో, వీనిని గావింపుచుండవ లెను. రెండు రాష్ట్రములలో దప్ప మిగిలిన రాష్ట్రములలో గవర్నరునకు శాసనములను ధిక్కరించు (Veto) అధికారమున్నది. కాని అట్లు ధిక్కరించిన

శాసనములను రెండు శాసనసభలు సమావేశమై $\frac{3}{4}$ వ వంతు గాని, $\frac{3}{4}$ వ వంతు గాని సభ్యులు ఆమోదించిన చట్టములుగ మాఱును. కొన్ని రాష్ట్రములలో శాసనసభలు గావించిన శాసనములు ప్రజల ఆమోదమును బడయవలెను. రాష్ట్ర న్యాయాధిపతులు శాసనసభలచే నియమింప బడుటయు; ప్రజలచే నూటిగ నెన్నుకొన బడుటయు గలదు.

ఉన్నత న్యాయ స్థానము.

రాజ్యాంగ నిర్మాణమును నిర్వచించును. రాష్ట్రములకు రాష్ట్రములకు మధ్యను, రాష్ట్రములకును సంయుక్త పరిభుత్వమునకును మధ్యను జనించు సర్వ వివాదములను పరిష్కరించును. సివిలు, క్రిమినలు నేరముల కిదియే అంత్య న్యాయస్థానము. న్యాయాధిపతులు పై సభ అనుమతితో అధ్యక్షునిచే నియమింప బడుదురు.

ఫ్రాన్సు.

ఈ దేశమున 1789 సం. లో మూడు ప్రధానము లగు మార్పులు జరిగెను.

1 కేంద్ర ప్రభుత్వమును, స్థానిక ప్రభుత్వమును రాజు తన హస్తగత మొనరించుకొని మంత్రుల నూతగ గొని నిరంకుశముగ బాలించుచుండెను.

2 పౌరులకే మాత్రమును వ్యక్తి స్వాతంత్ర్య మెసగకయు, వారి హక్కులను నిర్ణయింపకయు, తన యిష్టాను సారము పాలించుచుండెను.

3 భాగ్యవంతులకును, పేదలకును, గొప్ప కుటుంబముల వారికిని, సామాన్య ప్రజలకును, పరస్పర ద్వేషములు కలహములు పెంపొందెను.

ప్రజలకు నీ విధముగ బాధ్యతగాని, అధికారము గాని, గౌరవముగాని లేక పోవుటచే, ప్రజలలో ప్రథమ విప్లవము 1789 లో జరిగి, భాగ్యవంతుల యొక్కయు, గొప్ప కుటుంబ ములవారి యొక్కయు, గర్వమును నడచివేసిరి. రాజును గూడ 1792 సం. లో తొలగించి బోన పార్టీని రాజుగ జేసిరి. ఈయన ప్రభుత్వమును సక్రమముగ నిర్మాణము గావించి ప్రజల హక్కులను గౌరవించి ప్రజా రంజకముగ బాలించెను.

తదుపరి 1814 లో బోర్బను సంతతివారు రాజులై ప్రజా కంట కముగ పాలించిరి. అందుచే 1830 సం. జులైలో రెండవ విప్లవము జనించి వీపు తొలగింపబడిరి. పిమ్మట ఆర్లీన్సు రాజును ఏర్పఱచుకొనిరి. ఈయన కొంత సౌమ్యముగ పాలించినను దేశములోని దుర్భర పరిస్థితులవలన 1848 లో మూడవ విప్లవ ఫలితముగ ఈ రాజును గూడ తొలగించిరి. ప్రజ లందఱు ఎన్నిక హక్కులను సంపాదించిరి. తత్ఫలితముగ 1848 డిశం బరులో లూయి నెపోలియన్ బోన పార్టిని (మూడవ నెపోలి యను) స్వతంత్ర ఫెంచి దేశమునకు ప్రథమ అధ్యక్షునిగ నెన్నుకొనిరి. కొంత కాలమునకు సామ్రాజ్యమును స్థాపించి తన వంశ పారంపర్యపు హక్కును ప్రకటించెను. కాని 1870 లో జర్మనులతో పోరాటము సంభవించుటచే, అందు ఓడిపోయి జర్మనులకు ఖైదీగ చిక్కెను. ఈ విషమ పరిస్థితులలో మరల 4 వ. విప్లవము జరిగెను. విప్లవానంతరము అడల్ఫు థియర్సును అధ్యక్షునిగ నెన్నుకొనిరి. అప్పటి నుండియు దేశమున శాంతి ప్రబలి ప్రజలు సుఖము గడుపజొచ్చిరి.

ప్రథమ విప్లవానంతరము 1791 సం. ఆగష్టు మాస మున జాతీయ సమావేశమును గావించి, మానఫ్రులయు, పౌరవులయు హక్కులను బ్రకటించిరి.

1 మానవులు స్వాతంత్ర్య వాయువులతో జన్మించిరి. సర్వ మానవులకును సమాన హక్కులు గలవు.

2 మానవుల సహజ హక్కులగు స్వాతంత్ర్యము, ఆస్తి రక్షణ, అణచుటను ధిక్కరించుట, మున్నగు వానిని రక్షించుటయే ప్రతి రాజ్యాంగము యొక్క ఆదర్శమును, అభిమతమునయి యుండవలయును.

3 ఇతరుల కపకారము గావింపక సర్వ కార్యములను నికాటంకముగ నిర్వహించు కొనుటయే స్వాతంత్ర్యము. ఇదియే ప్రతి మానవునికిని గలదు.

4 సమష్టి ఇచ్ఛా ప్రకటనమే చట్టము.

5 సర్వాధికారము దేశము యొక్క హస్తగతమై యుండును. ఏ వ్యక్తిగాని దేశముచే, తన కొసగబడని అధికారమును చెలాయింప గూడదు.

6 తన ప్రత్యేక భావములను ప్రకటించినందులకు గాని, మతాభి ప్రాయములను విశ్వసించినందుకు గాని, ఏ వ్యక్తియు శిక్షాపాత్రుడు కాడు.

7 వ్యక్తులు తమలో తాముగాని, తమ ప్రతినిధుల ద్వారా గాని యేకీభవించి చట్టముల గావింప నధికారమును గలిగి యున్నారు. శాసన దృష్టిలో దేశీయు లెల్లరు సమానులే గావున అన్ని పదవులకు, బిరుదులకు, ఉద్యోగములకు అందఱు అర్హులే.

ద్వితీయ ఖండము

పై స భ.

ఈ సభకు సభ్యులుగ 40 సం. వయస్సుగల వారుండ వచ్చును. వీరిని ప్రజలే యెన్నుకొనెదరు. ఇందు 314 సభ్యులు గలరు. దీని జీవితము 9 సం. లు. 3 సం. ల కొకమారు $\frac{1}{3}$వ వంతు సభ్యులు ఖాళీయై వారి స్థానముల నూతన సభ్యు లెన్నుకొన బడుచుందురు. శాసనములు గావించుట యందు దిగువ సభకు గల అధికారములు గలవు. కాని కోశసంబంధమగు చట్టములను ప్రవేశపెట్టు అధికారము లేదు. కాని దిగువ సభ ప్రవేశపెట్టిన వానిని అంగీకరింప వచ్చును; సవరింప వచ్చును; త్రోసివేయవచ్చును. తటచుగ క్రిందిసభా విధానము నంగీకరించును. మంత్రులు దిగువసభా విశ్వాసమును గోల్పోయి నప్పుడు ఆ సభను రద్దుపఱచి నూతనముగా ఎన్నికలను జరిపింపవలయునని అధ్యక్షుని గోరుదురు. అప్పు డీ సభాను మోదనమునకు అధ్యక్షుడు పంపును. ఆకోరిక నీసభ సమ్మో తించిన, క్రొత్త ఎన్నికలు జరుగును. లేనిచో నిర్ణీతకాలాంతము వఱకు దిగువసభ యుండును. రాజద్రోహపు నేరములను విచారించుటకు అధ్యక్షుని కోరికపై ఈసభయే న్యాయస్థాన ముగ మారి నేరములను విచారించును. విదేశవ్యవహారము లలో గాని, ఉద్యోగుల నియామకమునందు గాని ఈసభకు అధికారములు లేవు. రెండుసభలకు భేదములు జనించినపుడు రెండుసభలు ప్రత్యేక కమిటీల నేర్పఱచుకొని వానిద్వారా సాధ్యమైనంత వఱకు తగాదాలను పరిష్కరించుకొను

చుండును. అప్పుడును పరిష్కారము గానిచో రెండుసభలు కలసి సమావేశమై అధికసంఖ్యాకుల నిర్ణయాను సారము గావించుకొనును.

దిగువ సభ.

ఈ సభకు 25 వత్సరములకు పై వయసుగల వారును, ఉద్యోగులును, మత గురువులును సభ్యులుగ నుండవచ్చును. ఒక ప్రదేశమునుండి తప్ప పెక్కు చోట్లనుండి సభ్యులుగ రాకూడదు. రాజ కుటుంబములకు జెందినవారు సభ్యులుగ నుండరాదు. జన సంఖ్యను బట్టి ప్రస్తుతము 626 గురు సభ్య లెన్నుకొన బడుచున్నారు. దీని జీవితము 4 వత్సరములు. సభ్యులనుండి ఒకని అధ్యక్షునిగ నెన్నుకొనుదురు. ఈయనకు సర్వ విషయములందు తోడ్పడుటకు 4 గురు ఉపాధ్యక్షులు, 8 మంది కార్యదర్శులు, ముగ్గురు కోశాధిపతులు గల కమిటీ నీ సభా సభ్యులనుండి యెన్నుకొనుదురు. ఫ్రాన్సులో పెక్కు రాజ్యాంగ కర్తృలు గలవు గాన, ఈ సభలోగూడ పెక్కు రాజ్యాంగ కర్తృ లుండును. వీరి నుండియే కార్య నిర్వాహక వర్గమునకు 17 గురు మంత్రులు ఎన్నుకొనబడుదురు. వీరిచే సూచింపబడిన కోశ విధానమును, 33 గురు సభ్యులుగల కమిటీ విచారించి, ఆ నిర్ణయములను ఈ సభానుమతికి పెట్టును. సభ్యుడు సర్వదా, తనను ఎన్నుకొనిన ఓటరులయు వారి నాయకులయు కార్యములను, వాంఛలను మంత్రుల ద్వారా యీడేర్చు చుండవలెను. వీరి కర్తృకు జెందిన వారికే యుద్యో

గముల నొసగవలెను. కంట్రాక్టులను, లైసెన్సులను ఒసగు చుండవలెను. ప్రతి సభ్యుడు తన నెన్నుకొనిన వోటరుల యెదుట తాను శాసనసభలో గావించిన చర్యల సారాంశ మును ప్రతి వత్సరమును బ్రవేశపెట్టవలెను. రెండు సభలలో గల ప్రతి సభ్యునకును, సంవత్సరమునకు 27,000 ప్రాంకులు జీత మొసగబడును.

రాజ్యాంగ నిర్మాణపు సవరణ.

రెండు శాసన సభలును కలసి సమావేశమై, అధిక సంఖ్యాకుల అనుమతి ప్రకారము రాజ్యాంగ నిర్మాణపు సవర ణలను, పునర్విమర్శనములను గావింపవచ్చును.

అధ్యక్షుడు.

రెండు సభల సమావేశమునందు, 7 వత్సరముల కొక పరి యెన్నుకొనబడును. తిరిగి అదే సభ్యుడు ఎన్నుకొనబడ వచ్చును. రాజ కుటుంబములకు జెందిన వారీ పదవికి అర్హులు గాము.

అధికారములు.

(1) శాసనసభలు గావించిన చట్టముల నమలు జఱుపుట.

(2) పరదేశములతో సంధి ఒడంబడికలను, రాయబార ముల జఱుపుట. పెక్కు విషయములలో శాసనసభల అనుమతి లేనిదే యిట్టి ఒడంబడికలు గావింపగూడదు. ముఖ్యముగ యుద్ధములను గావించుటకు తప్పక శాసనసభల అనుమతిని బడయవలెను.

(3) సేనను, నావికాబలము (స్టీమరులు, వాయువిమానములు మున్నగునవి) నడపుట.

(4) సివిలు, మిలిటరీ ఉద్యోగుల నియమించుట. నేరస్తులకు క్షమార్పణల నొసగుట.

(5) దేశమునకు సంబంధించిన గౌరవ సమావేశములందు బాల్గొని, అధ్యక్షతను వహించుట.

(6) శాసన సభ్యులతో బాటు సభలలో శాసనములను ప్రవేశపెట్టుట.

(7) పై సభానుమతితో క్రిందిసభను రద్దుపఱచి క్రొత్త ఎన్నికలను జఱుపుట.

(8) రాజ్యాంగ నిర్మాణ సవరణలకు రెండుసభలను కలిపి సమావేశ పఱచుట.

(9) తన విధానమును, సందేశరూపమున శాసన సభలకు బంపుట.

(10) ఒక మాసమునఱకు సభల సమావేశము నాపుదల గావించుట. ఇట్టి ఆపుదల నొకే సమావేశమున రెండు పర్యాయములకంటె నెక్కువగ జేయరాదు.

(11) శాసనసభలు గావించిన శాసనములను పునర్విచారణకు బంపుట.ధిక్కరించు (Veto)అధికారము మాత్రములేదు.

ఇట్టి పై అధికారములకు సంబంధించిన అధ్యక్షుని చర్యలన్నియు తచ్ఛాఖకు సంబంధించిన మంత్రుల, చేవ్రాలును

బడయవలెను. స్వయముగ బాధ్యతారహితుము. ఈయనను శాసనసభలు తొలగింపజాలవు. కాని, క్రిందిసభ ఏదైన నేరమును మోపినపుడు, పైసభ విచారించి, నేరస్తుడని ధ్రువ పడినచో, తొలగింపవచ్చును. కార్యనిర్వాహక బాధ్యత మంత్రులదే. వీరు అధ్యక్షునకు బాధ్యులుగారు. శాసనసభకే బాధ్యులు.

అధ్యక్షుడు మంత్రుల నియమములో మాత్రము, ప్రధాన కార్యనాయకుని బిలిచి, తక్కిన మంత్రులను నియమింపుమని కోరు నధికారమును గలిగియున్నాడు. ఈ విషయమున తఱచుగ శాసనసభల అధ్యక్షులను ఆలోచించి చేయునాచారము గలదు. కాని నిర్బంధము మాత్రము లేదు. పౌర వ్యవహారము లందును, పరదేశ వ్యవహారము లందును మంత్రులకు సలహా నొసగుచుండును. మొత్తము మీద నీయనకు పరిపాలనము నంగుగాని, ఏలుబడియందు గాని అధికారము లేదనియే చెప్పవచ్చును.

న్యాయ శాఖ.

ఫ్రాన్సులో రెండు విధములగు న్యాయశాఖలు గలవు. ప్రజలకు సంబంధించిన న్యాయ స్థానములు, ప్రత్యేకముగ ఉద్యోగుల కొఱకు 'పరిపాలనా న్యాయ స్థానములు' గలవు. ఉన్నత న్యాయస్థానములకు న్యాయాధిపతులను మంత్రులే నియమింతురు.

స్విట్జర్ ల్యాండు.

పదు నెనిమిద వ శతాబ్దాంతము నుండి పాశ్చాత్య దేశము లన్నిటి యందును ప్రజా పాలనమును స్థాపించుటకు బెక్కు ప్రయత్నములు, కల్లోలములు, విప్లవములు జరిగెను. ఫ్రెంచి విప్లవ కాలమున స్వాతంత్ర్యము, సమానత్వము, సౌభ్రాతృత్వము అను భావములు విరివిగ ప్రచారము గావింప బడెను. అనంతర మీ భావముల పరిణామమును ఆచరణము నందు నేటికిని గాంచము. అమెరికా విప్లవమున సర్వ మాన వులు సమానులను భావనాజ్వాలలు ప్రజ్వరిల్లెను. ప్రజలచే, ప్రజల కొఱకు గావింపబడు ప్రజా పాలనా ధ్వనులు మారు మూలల నుండియు ప్రతిధ్వనించెను. కాని ఆచరణలో నీ భావ ముల నామ రూపములనైన గాంచము. తెల్లవారికి దప్ప నీన మేలేదు. అందును పేదలు యథావిధిని నిరసింపబడుచునే యున్నారు. కాని గత 6 శతాబ్దముల నుండియు సహజముగ పోషింపబడి పరిపూర్ణ వికాసమును దినదినాభివృద్ధిని గాంచుచు నేటికిని నూటిగ ప్రజా పాలనమును గలిగియుండుటను స్విట్జర్ ల్యాండున గాంతుము. నేటి పాలనమును నిష్పాక్షికముగ బరికించిన, నిట్టి పరిపాలనము ప్రపంచమున మఱెట నైనను గలదా యను అద్భుత భావము గలుగుటలో నాశ్చర్య ముండదు.

జాతియందును, భాషయందును ఏకత్వములేదు. వివిధ జాతులను, తెగలను, మతములను, భాషలను నేటికిని గలిగి యున్నది. ప్రకృతిలో గూడ పర్వతము లొకే శ్రేణికి జెందక భిన్న త్వమును జూపుచున్నవి. ఇట్టి సర్వ విభేదములను సక్రమముగ గౌరవించుచు, పరస్పర స్నేహ భావమును, సహనమును బెంపొందించు కొనుచు, మఱే దేశము నందు గాంచని జాతీ యతను, దేశ భక్తిని బెంపొందింప జేసికొనుచు, తమ దేశ మున కొక నూతన వికాసము, విలక్షణత నొసగుటయే గాక ప్రపంచమున కొక ఆదర్శమును గూడ ప్రదర్శించుచున్నది. ప్రజలలో 2/3 వ. వంతు జర్మన్ భాషను, మిగిలిన వారిలో బెక్కు మంది ఫ్రెంచి భాషను, తక్కినవారు ఇటలీ భాషను మాట్లాడుదురు. ఈ మూడు భాషలను జాతీయ ప్రభుత్వ మామోదించెను. శాసన సభలలో సభ్యులు తమ యిష్టము వచ్చిన భాషలో మాట్లాడ వచ్చునను విశాల భావమును ప్రదర్శించెను. మతములో గూడ బెక్కు తెగలు గలవు. మత సహనమును ప్రజల యందును, ప్రభుత్వమునందును బూర్తిగ గాంతుము.

ప్రథమమున 5 రాష్ట్రముల కొండజాతిప్రజ లేకమైరి. వీరు ఒకచో సమావేశమై, తమ సర్వవ్యవహారములను శాంత ముగ చర్చించి, నిర్ణయముల గావించుకొని, వీని ననుసరించి, ద్వేషరహిత భావముతో శాంతజీవితమును గడపుచుండిరి. వీరు కేవలము వ్యవసాయము పైననే ఆధారపడి, జీవితమును

గడపుచుండెడి వారు. ఇట్లు క్రమముగ నిరుగుపొరుగు రాష్ట్ర్ర ములతో సఖ్యతను బెంపొందించుకొని, అన్ని రాష్ట్ర్రజులును 1648 లో వెస్టఫాలియాలో సమావేశమై ఒక విధమగు సంయుక్త ప్రభుత్వ విధానమును నిర్ణయించు కొనిరి. ఇందు రాష్ట్ర్రములు తమకు సంబంధించిన సర్వ వ్యవహారముల యందును సంపూర్ణ స్వాతంత్ర్యమును గలిగి, ప్రజానురంజక ముగ జక్కబెట్టుకొను నట్లును, దేశము మొత్తమునకు సంబంధిం చిన సర్వ వ్యవహారములను కేంద్ర ప్రభుత్వముచే ప్రజలు అమలు జఱపించు చుండునట్లును నిర్ణయించు కొనిరి. కాని తమలో తమకు జనించిన మతభేదముల వలనను, క్రొంచి విప్లవ ఫలితముగను, కాలానుగుణ్యముగ మార్పులను గావించు కొనుచు 1874 లో సుస్థిరములగు పునాదులపై సంయుక్త ప్రభుత్వమును స్థాపించుకొనిరి.

భాషలు, వృత్తులు, బాహ్యజీవిత విధానము, మతము, ఆచారము, సంప్రదాయము, ఆదర్శము మున్నగు వానియందు బెక్కు విభేదములను గలిగి యుండినను, దేశభక్తిని, జాతీయ భావములను బెంపొందించు కొనిరి. వ్యవసాయమున కూత్తగ వ్యాపారము నభివృద్ధి పఱచుకొనిరి. పరస్పర విరోధములను కష్టములను దరికి జేరనీయక అన్యోన్య సోదర భావమును గలిగి, ప్రజలు సుఖజీవనమును గావించుచున్నారు. నేతపరిశ్రమను, గడియారములు యంత్రములు మున్నగు వ్యాపారములను, అభివృద్ధి పఱచుకొనిరి. ఇట ఉప్పుగనులు మాత్రమే గలవు.

బొగ్గు, ఇనుము మున్నగు వాని నితర దేశములనుండి దిగుమతి గావించుకొనుచు తమ పరిశ్రమల నభివృద్ధిని గావించుకొనిరి.

పంచాయతీలు (Communes).

ఇని కొన్ని గ్రామముల సంయోగము వలనను, చిన్న పట్టణముల వలనను ఏర్పడినవి. ఇట్టి కొన్ని పంచాయతీలు గలసి రాష్ట్రములుగను (Cantous) రాష్ట్రములన్నియు గలసి సంయుక్త ప్రభుత్వముగను ఏర్పడెను.

ఫిర్కాలలో సంపూర్ణముగ నూటిప్రజా పాలనమును గాంతుము. ప్రజలెల్ల రొకచో సమావేశమై తమ సర్వవ్యవహారములను జక్కబఱిచు కొందురు. ప్రస్తుతము 3,64 పంచాయతీలు గలవు. తమకు సంబంధించిన సామాన్యవిద్య, రక్షకభటులు, నీటివసతులు, ఆరోగ్యము, రోడ్లు, భూములకు సంబంధించిన వ్యవహారములు, పేదల రక్షణము మున్నగు వానిని నిర్వహించుకొనుచుండురు. 18-వ శతాబ్దము వఱకు కొన్ని పంచాయతీలు రాష్ట్రములతోడను, కేంద్రప్రభుత్వము తోడను ఎట్టి సంబంధమును గలిగి యుండక సంపూర్ణ స్వాతంత్ర్యము ననుభవించెను. స్థానిక సంస్థలు పాలించుటయం దపారానుభవమును సంపాదించిన వారగుట చేతనే తమ దేశవ్యవహారములను జక్కబఱిచుకొన గలుగుచున్నారు. స్థానికపాలనము, కేంద్రప్రభుత్వమునకు పునాదిగ నుండుటయే గాక, ప్రజలందఱికిను పరిపాలనా దక్షత నొసగెను. ఇంగ్లీషువలన ప్రజాపాలనము పూర్తివిజయమును గాంచెను. ఇంత విశాల

ముగ, ప్రభుత్వపాలనము మఱెచటను ప్రజల హస్తగతమొన రింపబడలేదు. పౌరకార్యములను సక్రమముగ నెరవేర్చుటకు ప్రజలకు శిక్షనొసగెను. పౌరధర్మములను, స్వధర్మములుగ భావించి నిర్వహించు విజ్ఞాము నొసగెను. కేంద్రప్రభుత్వము పూర్తిగ బలవత్తరముగనుండి, నిరంకుశముగ నుండకుండు లాగున గావించెను. ప్రజల బుద్ధికుశలతా ప్రవేశమున కాటంక మొసగలేదు, ప్రభుత్వమును సక్రమ మార్గమున నడపించెను ఇందువలననే స్థానిక పాలనమును స్విస్ప్రజ హృదయపూర్వక ముగ ప్రేమించిరి.

రాష్ట్రములు (Cantous).

ఇచ్చట 22 రాష్ట్రములు గలవు. పరిపాలనా సౌకర్యార్థము 3 రాష్ట్రములను ఒకొక్కదానిని 2 గ విభజించిరి. ఇందుచే 25 రాష్ట్రములుగ నేర్పడినవి. ఇందు బెరన్, జ్యూరిక్ మున్నగునవి పెద్దరాష్ట్రములు.

15 రాష్ట్రములలో జర్మనీభాషయు, 3 రాష్ట్రములలో ఫ్రెంచిభాషయు, ఒక రాష్ట్రమున ఇటలీభాషయు నెక్కువగ మాట్లాడబడుచున్నవి. కేంద్రప్రభుత్వమున కొసగిన అధికారములుగాక 'మిగిలిన అధికారములు' రాష్ట్రములకే గలవు. పన్నులను విధించుట (వర్తక సుంకములను గాక) విద్య, వ్యాపారచట్టములు, క్రిమినల్ లా మున్నగు పెక్కు అధికారములను గలిగియున్నవి. రాష్ట్రములు ద్విసభలుగను ప్రజాపాలనమును గలిగి యున్నవి.

(1) సూటిగ ప్రజలవలన. (2) ప్రజలచే నెన్నుకొన బడిన ప్రతినిధుల వలన.

1 యూరి, గ్లారస్ మున్నగు రాష్ట్రములు సూటి ప్రజా పాలనమును గలిగియున్నవి. సంవత్సరమున కొకసారి ప్రజ లొకచో సమావేశమై, తమలో నొకని అధ్యక్షునిగ నెన్ను కొని, వీని అధ్యక్షత క్రింద తీర్మానములను (శాసనములను) గావింతురు. కోశ సంబంధమును, పరిపాలనా సంబంధమునగు సర్వ వ్యవహారములను నిర్ణయింతురు. ప్రధానోద్యోగులను, న్యాయాధిపతులను ఎన్నుకొనుదురు. కార్య నిర్వాహక వర్గ మును (మంత్రులను) ఎన్ను కొందురు. ఈ వార్షిక సమావేశ ములందు ప్రజలు తమ భావములను శాంతముగ ప్రకటింతురు. ఎన్నికలలో కక్షులకు తావేమాత్ర మొసగక, అర్హులనే ఎన్ను కొనుదురు. తమ సాంవత్సరిక విధానమును నిర్ణయించుకొని, దానిని మంత్రు లమలు జఱుపులాగున నిర్ణయింతురు. పెక్కు రాష్ట్రములలోని ప్రజలు వ్యవసాయకులే. నిరాడంబర జీవిత మున కలవడినవారు. పూర్తిగ భాగ్యవంతులు గాని, కడు పేదలుగాని పెక్కురు లేరు. ఎక్కువమంది మాధ్యమిక తరగ తికి జెందినవారు. ఇందువలన శాంతముగ, క్లుప్త జీవితమును గడపుచుందురు. కార్య నిర్వాహక వర్గమునకు బెక్కు అధి కారముల నొసగక, సర్వాధికారములను ప్రజలు తమ హస్త గతము గావించుకొందురు. అందుపై తమ కనుకూల విధాన మునే నిర్ణయించుకొని, దాని నాచరణమందించుట కలవడిరి.

2 మిగిలిన రాష్ట్రములు శాసనసభలను గలిగియుండి తమ ప్రతినిధుల ద్వారా ప్రభుత్వములను నడపుకొను చున్నవి. కాని కొంత నిర్ణీత సంఖ్యా ప్రజ కోరినచో, నీ సభలు గావించు సర్వ శాసనములును ప్రజల యెదుట పెట్టబడి, వారి ఆమోద మును బడసియే చట్టములగును. ప్రభుత్వ పరిపాలకులకును, ఉద్యోగులకును నొసగబడిన అధికారములు చాల తక్కువ. పెక్కు అధికారములు ప్రజలకే చెందియున్నవి. కార్య నిర్వాహక వర్గమునకు గాని, మజీయే ఉన్నత పరిపాలకోద్యోగికి గాని, శాసనములను ధిక్కరించు (Veto) అధికారము లేదు. ప్రజలుగాక మఱెవరును శాసనములను త్రోసి పుచ్చజాలరు. 7 రాష్ట్రములందు శాసనసభలను, కార్య నిర్వాహక వర్గ మును ప్రజలు తమ యిష్టము వచ్చినప్పుడు (ప్రజలకు విశ్వా సము లేనపుడు) తొలగించి, నూతన సభలను, మంత్రులను నియమించుకొను అధికారమును గలిగియున్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వములు.

కేంద్ర ప్రభుత్వాధికారములను నిర్ణయించుచు, తక్కిన అధికారము లన్నియు రాష్ట్రములకే విడచి పెట్టబడెనని లోగడ నుడివియుంటిమి గదా! కేంద్ర ప్రభుత్వము పరదేశ ములకు సంబంధించిన సర్వ వ్యవహారములను, యుద్ధములు గావించుట, సంధి ఒడంబడికలను గావించుకొనుట, జాతీయ సైన్య నిర్మాణము, తత్పరిపాలనము మున్నగు నధికారములను గలిగియున్నది. కేంద్ర ప్రభుత్వాను మతిని బడయనిదే, ఏ రా

ష్ట్రమును గూడ 300 కంటె నెక్కువగ సేన నుంచుకొనరాదు. కేంద్ర ప్రభుత్వము రైళ్లను స్థాపించి, వానిపై సర్వ పరిపాలనాధికారమును గలిగియున్నది. పోస్టాఫీసులు, తంతులు, కాఫీ తోటలు, నాణెములను ముద్రించి చలామణి గావించుట, బ్యాంకుల వ్యవహారములను నిర్వహించుట, వర్తక సుంకములు, మందు సామగ్రి, మత్తు పదార్థములు, జలయంత్రములు, మున్నగు వానిపై నధికారములను గలిగియుండెను. కేంద్ర ప్రభుత్వమునకు జెందిన, భూములు, ఆస్తి మున్నగు వానిని తన స్వాధీనమునసే యుంచుకొనును. వ్యాపార చట్టములను గావించును. భూముల విషయములందు దప్ప, మిగిలిన విషయములందు కంట్రాక్టులను దీసికొనుచుండును. రాజ్యాంగ నిర్మాణ సమస్యలను బరిష్కరించును. సివిలు చట్టములను గావించును. ఇవి యన్నియు కేంద్ర ప్రభుత్వమునకు గల ప్రత్యేకపు హక్కులు.

రాష్ట్రములతో సంబంధము గల హక్కులు.

రాష్ట్రములు గావించు వ్యాపారము, ఇన్సూరెన్సు, విద్య, ముద్రణాలయములు మున్నగు విషయములపై తనిఖీని కేంద్ర ప్రభుత్వము గావించుచుండును. ఈ విషయములందు కేంద్ర ప్రభుత్వ నిర్ణయములే అంత్య నిర్ణయములు. మత విషయములందు కేంద్ర ప్రభుత్వము జోక్యమును గలిగించుకొనదు. ఏ ప్రత్యేక మతాభివృద్ధికి గాని కేంద్ర ప్రభుత్వము ధనము నొసగరాదు. కాని నీతికిని, జాతీయతకును విరుద్ధము

గాని ఏ మతము నైనను ప్రచారము గావింపవచ్చును. రాష్ట్రములు మాత్రము, తమ తమ ప్రత్యేక మతముల నభివృద్ధి గావించుకొనవచ్చును.

సంయుక్త ప్రభుత్వము - రాజ్యాంగ నిర్మాణము.

నిర్మాణ పత్రములోని మూడవ నిబంధనలో నిట్లున్నది.

"సంయుక్త ప్రభుత్వమున కొసగబడిన అధికారములకు లోబడి మిగిలిన విషయములలో రాష్ట్రములు సర్వాధికారము గలిగియున్నవి. సంయుక్త ప్రభుత్వమున కొసగబడిన యధికారములు దప్ప తక్కినవాని నెల్ల చలాయించుటకు రాష్ట్రములకు అధికారము గలదు" దీనివలన జాతీయైక్యతకు కొంత భిన్నత్వము గాన్పించుచున్నది. కాని 5, 6 నిబంధనల ప్రకారము "రాష్ట్రముల రాజ్యాంగ నిర్మాణము సంయుక్త ప్రభుత్వాధికారము పైననే ఆధారపడి యుండును." అని నిర్వచింపబడెను. కాబట్టి అమెరికా రాష్ట్రములకున్న యధికారము స్విట్జర్లాండు రాష్ట్రములకు లేదు. రాజ్యాంగ నిర్మాణమునకే గాని, సంయుక్త ప్రభుత్వమునకు లోబడి రాష్ట్రము లుండ నవసరము లేదని సంయుక్త న్యాయస్థానము నిర్ణయించు నంత వఱకును, సంయుక్త ప్రభుత్వమునకే పెక్కు అధికారము లుండును. కాని యీ రెండు ప్రభుత్వాధికారములనుండియు ప్రజలకు మాత్రము పూర్తి రక్షణలు గలవు. ప్రజల సమ్మతి పైననే శాసనములు గావించుచుండ వలయును.

శాసనములు అమలు లోనికి వచ్చుటకు ముందు ప్రజాను మతిని పొందవలయును.

సంయుక్త ప్రభుత్వము.

దీనికి నాలుగు ప్రధానాంగములు గలవు. 1 జాతీయ సమావేశము. అనగా పై సభ (National Rath), క్రింది సభ (Stande Rath), 2. ఏడుగురు మంత్రులు గల కార్య నిర్వాహక వర్గము. (Federal Council). 3 న్యాయశాఖ. 4 ప్రజలు, సర్వాధికారములను తమ హస్తగత మొనరించు కొని శాసన సభల ద్వారా ప్రభుత్వమును నడిపించుచుందురు.

I అ. పై సభ.

ఈ సభకు సభ్యులను అన్ని రాష్ట్రముల నుండియు సమానముగ ప్రజలే మూడు సంవత్సరముల కొకమారు ఎన్ను కొనుదురు. 19 పెద్దరాష్ట్రములనుండి ఒక్కొకదాని కిరువుర చొప్పునను, 6 చిన్నరాష్ట్రములనుండి 6 గురను, మొత్తము 44 గుర సభ్యులను ఎన్నుకొనుదురు. ఎన్నికల విధాన నిర్ణయము రాష్ట్రములకే గలదు. దీని సభ్యులకు దిగువసభా సభ్యులతో సమముగనే జీతము లొసగుదురు.

ఇ. దిగువ సభ.

ఈసభా ప్రతినిధులను ప్రజలే 3 సం. కొకమారు ఎన్ను కొనుదురు. ప్రతి రాష్ట్రమునుండియు జనసంఖ్యనుబట్టి సభ్య

నెన్నుకొనబడుదురు. మొత్తము 189 మంది సభ్యులు గలరు. ఎన్నికలు ఆదివారమునాడే క్రైస్తవాలయములలో జరుగును. ఈ సభను నిర్ణీతకాలము లోపల రద్దుపరచు నధికార మెవరికి లేదు. సమావేశములు సామాన్యముగ సం. నకు నాలుగు పర్యాయములు (మార్చి, జూన్, సెప్టెంబరు, అక్టోబరు మాసములలో) జరుగును. ప్రతి సమావేశమునకు అధ్యక్షు, ఉపాధ్యక్షుల నెన్నుకొనుదురు. సభ్యులకు ప్రయాణపు ఖర్చులు సభాసమావేశ దినములలో రోజుకు 25 ఫ్రాంక్సు (సుమారు 20 రూ.) ఇచ్చెదరు.

మంత్రులను, అధ్యక్షుని, కోకాధ్యక్షుని, సేనాధిపతిని, న్యాయాధిపతుల నెన్నుకొనుటకును, పరిపాలకులు గావించు నేరములు విచారించుటకును, వారిని క్షమించుటకును, క్రింది సభాధ్యక్షుని యాజమాన్యమున రెండుసభలును కలసి సమావేశ మగును. శాసనములను గావించుటకును, పరిపాలనను నడుపుటకును, న్యాయవిచారణ చేయుటకును, రెండుసభలకు సమానాధికారము కలదు. క్రిందిసభ కే యెక్కువ పలుకుబడి యుండును. ప్రతిసభకు ఒక సంఘముండును. ఇందు అధ్యక్షుడు నలుగురు దిగువసభనుండియు, నిద్దఱు పైసభనుండి ఎన్నుకొనబడిన వారును ఉందురు. వీరు అవసరమగు కమిటీల నేర్పఱచి శాసనసభా వ్యవహారములను జక్కపఱచుచుందురు.

శాసనసభాసభ్యులు కష్ట్యావిభేదములు లేక సమావేశములందు శాంతముగ బాల్గొనెదరు. దేశ సౌభాగ్యమునే

పరిధానముగ భావించి తమ ధర్మముల నిర్వహించుచుందురు. మంత్రులకు గాని, కక్ష్యలకు గాని ప్రత్యేక నిర్ణీత ప్రదేశములు శాసనసభలందు లేవు. పెక్కు విషయములందు రెండు సభలు కలసి పరిపాలనా విధానమును, శాసనములను గావించు చుండును. అమెరికా, ఆంగ్ల దేశములలోవలె సభ్యులు తమ పార్టీ బలమునకు ధనవంతులనుండి ధనమును గైకొనును. శాసన సభలు బెర్లిలో సమావేశ మగును.

2. కార్య నిర్వాహక వర్గము.

దీనియందు నేడుగురు మంత్రు లుందురు. వీరు రెండు సభలచే 3 సం. లొకమారు నెన్నుకొన బడుదురు. వీరు శాసన సభా సభ్యులుగనుండ నవసరములేదు. ఒక వేళ సభ్యులుగనున్న తమ సభ్యత్వములకు రాజీనామా లొసగవలయును. ఆంగ్లదేశ మంత్రుల కూటమి (Cabinet) వలె శాసన సభలు నడపు అధికారము వీరికి లేదు. అమెరికా యధ్యక్షుని వలె పూర్తిగ శాసనసభకు బాధ్యులుగాకుండ యుండుటకును అవకాశములేదు మంత్రు లందఱకు సమానాధికారముగలదు. వీరిలో నొకరిని ప్రతి నత్సరము అధ్యక్షునిగ నెన్నుకొనెదరు. ఎవరును వరుసగ రెండు సార్లు అధ్యక్షులుగ నుండరాదు. ప్రతి మంత్రియు తన శాఖలకు బాధ్యులుగ నున్నను, ప్రధాన సమస్య లన్నిటిని అందఱు కలసియే పరిష్కరించు చుందురు. ఒక్కొక్క మంత్రికి సంవత్సరమునకు 25 వేల ఫ్రాంకులు జీతము. అధ్యక్షునికి మాత్రము 15 వందల ఫ్రాంకు లెక్కువ నొసగుదురు.

మంత్రులు శాసనసభలకు నాయకులుగ గాక సేవకులుగ మాత్రమే యుందురు. వీరు కార్య నిర్వాహకులుగ నుండి పరిపాలనమును గావించుచుందురు. వీరు పరదేశ వ్యవహారములను, సేనను, సివిల్ సర్విస్ ఉద్యోగుల పరిపాలనను జూచుచుందురు. జాతీయ కోశమును, ఆదాయవ్యయ పట్టికను, రైళ్ల పాలనను, రాష్ట్ర పాలనను, తనిఖీచేయుదురు. ప్రభుత్వము తరఫున చిత్తు శాసనములను తయారుచేసి శాసనసభల యెదుట బెట్టుచుందురు. ఉద్యోగులు గావించు నేరములను విచారించుచుందురు. కాని శాసనసభలకు అపీలు చేసికొనవచ్చును. వీరిలో అభిప్రాయ భేదములు జనించినపుడు శాసనసభలలో తమ యభిప్రాయములను నిర్భయముగ ప్రకటింతురు. కాని శాసన సభలు గావించిన నిర్ణయములకు బద్ధులై, సుహృద్భావములతో వాని నమలు జరుపుదురు. ఈ కార్య నిర్వాహక వర్గము వలన దేశమునకు మూడు ప్రధాన లాభములు గలవు.

1 ప్రజలకు బాధ్యతను వహించిన శాసనసభలకు తగిన సలహాల నొసగుచు, సభ్యులలో గల పక్షములకు స్నేహ భావమును బెంపొందింప జేయుచుందురు.

2 తమలో తమకు సిద్ధాంతముల యందును, కార్య నిర్వాహణము నందును అభిప్రాయ భేదము లున్నప్పటికిని, వానిని పాటింపక పరిపాలనము సక్రమముగ గావింతురు.

3 తమ విధానములయందు సంప్రదాయములకు గూడ నవకాశ మొసగుదురు. జాతీయ వికాసమును, సౌభాగ్యమును పెంపొందించుటకు తమ విజ్ఞానమును వినియోగించుదురు.

3. న్యాయ శాఖ.

ఉన్నత న్యాయాధికారులు రెండు శాసన సభలచే 6 సం. కొకమా రెన్నుకొనబడుదురు. ఉన్నత న్యాయ స్థాన మున 14 గురు న్యాయాధిపతు లుందురు. వీరిలో నొకరు ప్రధాన న్యాయాధికారిగ నియమింపబడుదురు. తమ ధర్మ మును నిష్పాక్షికముగ నెరవేర్చుచున్నంత వఱకు వీనినే నియ మించుచుందురు. ప్రధాన న్యాయాధికారికి 640 పౌనులును, మిగిలిన వారికి 600 పౌనులు జీతము. ఈ న్యాయస్థానము లాసేనులో ఉన్నది. పరిపాలన ఉద్యోగులకు సంబంధించిన నేరములను ఇది విచారింపగూడదు. సంయుక్త ప్రభుత్వము గావించిన చట్టములను విచారించుటకు దీని కధికారము లేదు. కాని రాష్ట్ర చట్టమునకు, సంయుక్త ప్రభుత్వ చట్టమునకు వ్యతిరేకమగు రాష్ట్ర చట్టములను త్రోసివేయు నధికారము లను గలిగియున్నది. రాష్ట్రముల మధ్య జనించు వివాదము లను పరిష్కరించును.

సివిల్ సర్విస్.

సంయుక్త ప్రభుత్వమునకు చెందిన ఉద్యోగులను 3 సం. కొకపరి మంత్రులు నియమించుచుందురు. ఉద్యోగులు సత్ప్ర

వర్తనమును గలిగి ప్రజాసేవను చేయుచున్నంత వఱకు వారినే నియమించు చుందురు. లేనిచో తొలగించెదరు. ఉద్యోగుల నియామకమునందు రాజ్యాంగ కట్టల నూతగా గొనక నిష్పాక్షికముగ నియమించుచుందురు. సంయుక్త ప్రభుత్వోద్యోగులు సంయుక్త శాసనసభలకును, రాష్ట్ర ఉద్యోగులు రాష్ట్ర శాసనసభలకును సభ్యులుగ నుండరాదు. కాని సంయుక్త ప్రభుత్వోద్యోగులు రాష్ట్ర శాసనసభలకును, రాష్ట్రోద్యోగులు సంయుక్త సభకును సభ్యులుగ నుండవచ్చును. కాని జ్యూరిక్ రాష్ట్రములో మాత్రము రాష్ట్రోద్యోగులు రాష్ట్ర సభకు సభ్యులుగ నుండవచ్చును. రాష్ట్ర న్యాయాధిపతులు మాత్రము తమతమ రాష్ట్ర సభలకు సభ్యులుగ నుండవచ్చును. కాని తాము గావించిన తీర్పులపై చర్చ జరుగునపుడు మాత్రము తటస్థముగ నుండవలయును. ఇట్టి విధానము ప్రపంచమున మఱెచట గాంతుము? దేశ సంప్రదాయము, ప్రజాభిప్రాయము ప్రభుత్వమును నిష్పాక్షికముగ నడపించు చున్నవి గదా! ఉద్యోగులకు స్వల్ప వేతనము లొసగబడును. సామాన్యముగ పెన్షనులు లేవు. కాని వీరి సేవ అపారము; ప్రజానురంజకమును.

సైన్యము.

దేశ పరిపాలనమునందు సేన ప్రధానాంగము. దేశమున ప్రతి పురుషుడును 20 సం. మొదలు 32 సం. వఱకు ప్రతి వత్సరము కొలది కాలము శిక్షణమును పొందవలయును.

32 సం. వయస్సు మొదలు 44 వత్సరముల వఱకు ప్రభుత్వము కోరినపుడు సైనిక సేవ చేయవలయును. ప్రజ లీ విధానమును తమ దేశ రక్షణకు ప్రధాన ధర్మముగ భావింతురు. కాని యితర దేశములపై దండెత్త వాంఛింపరు. రాష్ట్రీములు మేజరు పదవి వఱకు నియమింపవచ్చును. పెక్కు రాష్ట్రీములలో వీరిని ప్రజలే ఎన్నుకొనుదురు. పై తరగతి యుద్యోగులను సంయుక్త ప్రభుత్వము నియమించుచుండును. శైతులును, స్వామ్యవాదులును (Socialists) గూడ సేనలో సంతోషముగ జేరుదురు.

ఈ దేశమునకు సముద్రతీరములు లేనేలేవు. చుట్టును జర్మనీ, ఫ్రాన్సు, ఇటలీ మున్నగు దేశములు కలవు. తన ఆహారపదార్థములును, బొగ్గును, విదేశములతో ఎగుమతులను గావించుకొనుటకు వీరి స్నేహ మత్యవసరము. ఇట్టి స్థితిలో గూడ దేశరక్షణము నందును, పరదేశ సంబంధములందును వీరు ధైర్యమును స్నేహభావమును ప్రకటించు చుందురు. ఉద్యోగ కేంద్రీకరణముగాని, ఆడంబరముగాని ప్రజలు సహింపరు. ఉద్యోగులు స్వార్థము కొఱకును, పలుకుబడి కొఱకును తమ పదవి నుపయోగింపరు. ప్రజాసేవయే వారి పరమావధి.

ప్రభుత్వము—పరిపాలనము.

1 మితవ్యయముతో సక్రమపాలనము:—

సంయుక్త, రాష్ట్రీప్రభుత్వములందు కోశవ్యవహారములు జాగరూకతతో నిర్వహింప బడుచుండును. పరిపాలన

వ్యయము క్లుప్తముగ నుండును. అనవసర వ్యయములను ప్రజలు సహింపరు. సామాన్య ప్రజలపై పన్నుల భారము లేదు. ధనాఢ్యుల నుండియే యెక్కువ పన్నులు వసూలు చేయబడును. వర్తక సుంకములు, ఆదాయపు పన్నులు, భూస్వాములనుండి వసూలు చేయబడు పన్నులు మున్నగు పరోక్షపు (Indirect) పన్నులే ప్రభుత్వాదాయమునకు మూలాధారములు.

2 పవిత్రత; స్వచ్ఛందత:—

ఉద్యోగులు సామాన్యముగ లంచములను గైకొనరు. సత్ప్రవర్తనమును గలిగి యుందురు. వారి ప్రవర్తనలో లోప మును గాంచినపుడు ఉద్యోగమునుండి తొలగింపబడుదురు.

3 పేదరాష్ట్రములకు కేంద్రప్రభుత్వము ధనమొసగు చుండును. ఇది కేవలము ఆయా రాష్ట్రముల యభివృద్ధి కొఅకే గాని వాని యభిమానమును సంపాదించుటకు కాదు.

4 మంత్రుల కార్యభారము మెండు. ఇందుచే వీరికి బాగుగ విచారించు నవకాశ ముండదని కొందఱి యభిప్రా యము. మఱియు సంయుక్త ప్రభుత్వోద్యోగులకు పెన్షనులు లేవు గావున శ్రద్ధగ వీరుకూడ పనిచేయరని తలంపవచ్చును. కాని వీరు ధనముకంటె సేవనే ప్రధానముగ భావించుచున్నారు.

5 శాసనసభ్యులు తమ కక్ష్యకు జెందిన యుద్యోగుల యభివృద్ధికి మంత్రులద్వారా కృషి సల్పుదురను వదంతి గలదు. కాని సామాన్యముగ నట్లు జరుగుటలేదు.

4. ప్రజలు.

అ. ప్రజామోదము (Referendum).

ప్రతి శాసనమును ప్రజల యెదుట పెట్టబడి వారి యామోదమును పొందినపిదపనే చట్టమగును. ప్రాచీనకాలము నుండియు నిట్టి విధానము అమలునందున్నది.

సంయుక్త ప్రభుత్వము.

1 రాజ్యాంగ నిర్మాణపు మార్పులకును, సవరణలకును, అధిక సంఖ్యాకులగు వోటరుల సమ్మతికిదోడు అధిక రాష్ట్రముల సమ్మతికూడ అవసరము.

2 శాసనసభలు గావించు చట్టములను ప్రజల యెదుట బెట్టవలయునని 30 వేల వోటరులుగాని, 8 రాష్ట్రములుగాని కోరిన అట్లు గావించి వారి యామోదమును బడయవలయును.

3 అన్ని రాష్ట్రములందును రాజ్యాంగ నిర్మాణపు మార్పులును, సవరణలును, శాసనసభలు గావించు శాసనములును, ప్రజామోదమును బడయవలయును. కాని ఒక్క ఫ్రిబర్గు (Fribourg) రాష్ట్రమున మాత్రము శాసనసభల చట్టములు ప్రజామోదమును బడయ నవసరములేదు. మఱియు ప్రజలే స్వయముగ పరిపాలించు రాష్ట్రములకు ఈవిధాన మవసరము గాన అమలులోలేదు.

4 అత్యవసరముగ నమలులోనికి రావలసియుండు చట్టములు ప్రజామోదమునకు పెట్టబడవు. పరిపాలన విధానము,

ఆయవ్యయ పట్టికయు, ప్రజల యెదుట పెట్టబడక రెండు శాసనసభలచే నిర్ణయింపబడుచుండును.

ప్రజలే స్వయముగ శాసనముల ప్రవేశపెట్టుట (Initiative).

1 ఒక శాసనమును - 50 వేల ఓటరులు శాసనసభలలో ప్రవేశ పెట్టవలయు నని కోరిన వెంటనే, శాసనసభ లట్లు గావించును.

2 జినీవా రాష్ట్రములో దప్ప తక్కిన యన్ని రాష్ట్రములలోను రాజ్యాంగ నిర్మాణపు మార్పులను సవరణలను ప్రజలే ప్రవేశ పెట్టవచ్చును.

సంయుక్త ప్రభుత్వమున ప్రజల సమ్మతిని బడయు విధానము.

శాసనసభలచే నామోదింపబడిన ప్రతి శాసనమును ప్రభుత్వపు పత్రికలలో ప్రకటింపబడి రాష్ట్రములకును, వీని ద్వారా పంచాయతులకును పంపబడును. ఇది అమలులోనికి వచ్చుటకు 90 దినములు కాలవ్యవధి యొసగబడును. అభ్యంతరమున్న ఈ గడువు లోపల 30 వేల ఓటరులు గాని, 8 రాష్ట్రములు గాని ఆ శాసనమును ప్రజల యెదుట పెట్టవలయునని కోరవచ్చును. శాసనములను మార్పుగోరు కక్ష్యసంతకములకు ప్రచారము గావించును. తగు సంఖ్య కోరినచో మంత్రులు రాష్ట్రములకు తెలియబరతురు. ఈ విషయమును దేశమున ప్రకటించి ఎన్నికను నాలుగు వారములకు తక్కువ గాని కాలవ్యవధితో ప్రకటింతురు. శాసనము యొక్క నక

లును ప్రతి వోటరునకు పంపెదరు. సమావేశముల ద్వారా, పత్రికల మూలమునను ఇరు కక్ష్యలు తమ వాదములను ప్రచారము గావింతురు. ఎన్నికలు శాంతముగను సక్రమముగను గడచిపోవును. అనంతరము ఫలితములను ప్రకటించి ఆ విధముగ నమలు జరిపెదరు.

1 ప్రజలీ యధికారమును గత 50 సం. ల నుండియు దుర్వినియోగ పరచలేదు. స్విస్‌వోటరు కక్షాభావములకు గుటిగాక స్వతంత్రముగ తన కుచితమని తోచిన విధమునే వోటు చేయుచుండును.

2 మితవ్యయము :-

ప్రజలు నిరాడంబర జీవితమును గడపుదురు. అనవసర వ్యయములను సహింపరు. ప్రభుత్వ మీ భావముల కనుగుణ్యముగ తన కోశవిధానమును గావించుచుండును.

3 ఉద్యోగ నిరంకుశత్వమును, ప్రజాశ్రేయమునకు భిన్నమగు పాలనమును ప్రజలుగర్హింతురు. అనవసర వ్యయములకు ప్రభుత్వము ప్రవేశపెట్టుచిత్తుశాసనములనుప్రజలుత్రోసిపుచ్చుదురు.

4 రాష్ట్రప్రభుత్వముల వ్యవహారములయందు కేంద్రప్రభుత్వపు జోక్యమును ప్రజలు లేశమేనియు సహింపరు.

శాసనములను గావించునపుడు వివేకము ఉదారస్వభావము అవసరము. ప్రజలు యుద్ధనిపుణులైనప్పటికిని శాంత స్వభావులు. అందఱు విద్యావంతులు. విద్యాభిమానము మెండు.

నిరంతర కృషిచే నభివృద్ధి గావించుకొందురు. సూక్ష్మబుద్ధి గలవారు. పేరి యాలోచనలు ఊహాప్రపంచములనే గాక క్రియారూపమును దాల్చును. ప్రజలు చాలకాలమునుండియు రాజ్యాధికారము తమదేయని విశ్వసించుచుండిరి. పూర్వము రాష్ట్రముల వ్యవహారముల ప్రజలంద ఱొకచో సమావేశమై నిర్ణయించుచుండెడివారు. తమ ప్రతినిధుల ననాలోచితముగ ననుకరింపరు. ప్రతినిధులు గావించు చర్యలను జాగరూకతతో పరిశీలించుచుందురు.

శాసనములను ప్రజలయెదుట పెట్టుటవలన లాభములు.

1 శాసనములన్నియు ప్రజల యెదుట పెట్టవలయును గాన ప్రజాభిప్రాయమును గమనించియే ప్రతినిధులు శాసనములను గావింతురు. ప్రతి పౌరుడును ప్రభుత్వ విధానము నెఱిగియుండ వలయును గనుక వారి కట్టి యవకాశము లభించును.

2 దేశభక్తి, బాధ్యత, ప్రజలలో గాఢముగ నాటుకొని అభివృద్ధిని గాంచును. ప్రభుత్వ శాసనములతోడను, పరిపాలనా విషయము లందును తమకు బాధ్యత గలదని ప్రజలు గమనించినపుడు వానిని గ్రహించి, తమ బాధ్యతను సక్రమముగ నెఱవేర్తురు. ఇట్లు ప్రజలలో రాజ్యాంగవిధాన మభివృద్ధి గాంచును. మంత్రులు, శాసనసభ్యులు ప్రవేశపెట్టిన శాసనము లను ప్రజలు నిరాకరించుచో, తమ పదవులకు రాజీనామా నొసగ నవసరములేదు. తమపై ప్రజలకు విశ్వాసములేదని

భావింప జనను. ఏలయన పొరపడుట మానవస్వభావము. దానిని సవరించుటయే ప్రజోద్దేశము.

ప్రజాపాలనమున శాసనాధికారులకు కొన్ని హద్దులుండవలయును. ప్రతివిషయమునకు అంత్యనిర్ణయాధికారము ఒకచో నుండవలయును. ఈ రెండును ఈదేశమున ప్రజల హస్తగతమై యున్నవి. ఇందుచే శాసన సభలకుగాని, మంత్రులకుగాని పరస్పర సంబంధములేక ప్రజల యిష్టానుసారమే సకల వ్యవహారములు జరుగుచుండును.

3 శాసనములను గావించుటయందు కొంత యాలస్యమును, వ్యయప్రయాసలును ఉండినప్పటికిని ప్రజలందఱి బాధ్యతపై గావింపబడు చట్టములు గావున వీనికి ఎక్కువ విలువయుండును. ప్రజలలో నసంతృప్తి, ద్వేషము, కష్టనష్ట భావములు రగుల్కొనక శాంతజీవనమునకు తావొసగును. ప్రభుత్వము విప్లవములకు గుఱిగాక సుస్థిరములగు పునాదులపై స్థాపింపబడును. సకల జాతులను, వృత్తులను సమభావముతో నాదరించును.

II. శాసనములను ప్రజలే ప్రవేశపెట్టుట (Initiative)

ఈ విషయముగూడ సర్వాధికారము ప్రజలదేయను సిద్ధాంతమును ధ్రువపరచును. ప్రతినిధుల వలనను, రాయబారుల వలనను సదా పరిపాలింపబడు జాతి స్వయముగ పరిపాలనమును గావించుకొనజాలదు. బుద్ధిపూర్వకముగగాని,

పొరపడుట వలన గాని ప్రతినిధులు ప్రజాభావముల నాదరింపక పోవచ్చును. తన భావములను దేశాభ్యుదయమునకై స్వయముగ ప్రకటించుటకు ప్రతిపాయనకు హక్కుగలదు. స్వయం నిర్ణయాధికారము వలననే దీనిని వ్యక్తపరచగలము. వ్యక్తులు తమ భావములను ఉపన్యాస వేదికలందును, పత్రికాముఖమునను, ప్రకటించినంత మాత్రమున నవి శాసనముపై అమలు జరుగవు. కావున ప్రజలు స్వయముగ పాలించుటయన తాము శాసనములను స్వయముగ ప్రవేశపెట్టుటయే. స్విట్జర్లాండు ప్రజలు చిరకాలమునుండియు దీనికలవడిన వారగుటచే నేటికిని తమ ధర్మములను జయప్రదముగ నెరవేర్చుచున్నారు.

బలవత్తరమగు కక్ష్యావిధాన మేలలేదు?

1 గత 50 సం. ల నుండియు నీ దేశమును కలవరపరచు ప్రధానసమస్య లంతగలేవు.

2 ప్రజల యార్థికస్థితి తృప్తికరముగ నున్నది. ఆర్థికవిషయములందును ఇతర విషయములందును అసమానత్వ మంతగలేదు. కార్మికులుకూడ మంచిస్థితిలో నున్నారు.

3 మతకక్ష్యలు, విరోధములు లేవనవచ్చును.

4 భాగ్యవంతులు పెక్కురులేరు. వర్ణవిభేదములంతగలేవు.

5 స్వార్థపరత్వమునకును, నాయకత్వమునకును పెనగులాడువా రంతగలేరు. నాయకులను గౌరవింతురు గాని అసాధారణ ప్రాముఖ్యము నొసగరు.

6 రాజ్యాంగ వ్యవహారములను జూదముగ పరిగణింపక సక్రమ వ్యాపార లక్షణముగ భావింతురు.

7 ప్రభుత్వోద్యోగులకు గాని, ప్రజానాయకులకు గాని తమ ధర్మములను సక్రమముగ నిర్వహించినందులకు బిరుదులు, గౌరవపదవులు, ధనలాభము మున్నగునవి లేవు.

8 రెండుతరముల నుండియు శాసనసభలలో ఒకే పక్షము బలముగ నున్నప్పటికిని వీరు తమ స్వార్థము కొఱకు ఏమియు చేసికొనలేదు.

9 స్థానిక సంస్థలకంటె జాతీయ సమస్యలనే ప్రధానముగ గలిగి ప్రజలు దేశాభిమానమును ప్రకటింతురు.

రాజ్యాంగమే వృత్తిగ గలవారు లేరు.

రాజ్యాంగమే తమ వృత్తిగ భావించువా రరుదు. తమ జీవనోపాధి నొసగు వృత్తినిగూడ చక్కఁ జెట్టుకొందురు. ఉద్యోగులకు జీతములు స్వల్పము. వీరు తఱచుగ మారుచుందురు. శాసనసభ్యులుగ నుండిన మాత్రమున లాభములబొంద నవకాశము లేదు. ప్రజాసేవకొఱకే రాజ్యాంగములలో ప్రవేశింతురు. ఇందువలన ప్రజాగౌరవమునకు పాత్రులగుదురు. ధనము, కుటుంబ గౌరవము రాజకీయములలో సాధనములుగ నున్నను, సత్ప్రవర్తనమువలనను, వ్యక్తిత్వమువలనను మాత్రమే ప్రజాప్రతినిధిగ నెన్నుకొనబడును. ధనవంతులు వాణిజ్యమునందే లీనమై యుందురు. మధ్యతరగతికి జెందిన విద్యావంతులే

సంయుక్త శాసనసభలకు సభ్యులుగ నుందురు. విజ్ఞానమునందును కార్యదక్షత యందును పెక్కు దేశములకంటె మించియున్నప్పటికిని, సభ్యులు వాక్చతురులుగ నుండక మితభాషులుగ నుందురు. శాసనసభలు ఆడంబరముగ నుండవు. అనవసర అలంకారములతో బ్రదర్శింపబడవు. సభ్యుల యుపన్యాసములు ద్వేషమును, ఉద్రేకమును గలిగి యుండవు. సదా పరస్పర గౌరవమును కలిగి యుందురు. సభాకార్యక్రమము శాంతముగ జరుగును.

ప్రజలు.

వీరెల్లపుడు స్వతంత్రభావములను గలిగి యుందురు. నైతులు, కార్మికులు తమ శక్తిపైననే యాధారపడి స్వతంత్ర జీవనము గడుపుచుందురు. ప్రజలు తమ ధర్మములను సక్రమముగ నిర్వహింతురు. తమ హక్కులను రక్షించుకొనుచు, నితరుల హక్కులను గౌరవింతురు. అభిప్రాయ భేదము లున్నను పరస్పర సహానమును కలిగి ఐకమత్యమును కలిగి యుందురు. పెక్కురకు సేద్యమే ప్రధాన వృత్తిగాన నిరాడంబర జీవితమున కలవడిరి. పరుల ధనమున కాశింపక తమకున్నదానితో దృప్తిని జెందుదురు. కూటసాక్ష్యముల వలనను, కుటిల వృత్తుల వలనను, ధనమును గడింపరు. కాయకష్టముల కోర్చి స్వయంకృషి చేతనే జీవితమును గడపెదరు.

ప్రజలు స్థానిక సంస్థలలో పాల్గొని తమ కార్య దక్షతను ప్రకటింతురు. ప్రతి విషయమునందును సత్యమునే గౌరవించుట

కలవఁకిరి. సాంఘిక సమానత్వము సుస్థిరముగ స్థాపింప బడు టచే పరస్పర గౌరవమును గాంతుము. ధనమున్న మాత్రము ననే యెవరును గౌరవింపబడరు. సత్ప్రవర్తన కలవానినే గౌరవింతురు. విద్యను ప్రేమింతురు. విద్వాంసుల నాద రింతురు. పన్నుల భారమును సహింపరు. మత ద్వేషము మృగ్యము.

ప్రభుత్వ సులక్షణములు.

1 మంత్రు లొకసారి యెన్నుకొనబడిన పిమ్మట నిర్ణీత కాలములో మార్పబడరు. కార్య నిర్వాహక వర్గమునందు విభేదములు లేక తమ ధర్మమును ఆదర్శ ప్రాయముగ నెర వేర్చు చుందురు.

2 పరిపాలనా విధానమునందు అనవసర వ్యయము లేదు. ప్రజలకు విద్యా సౌకర్యములు పెక్కుగలవు. ఆయమును మించి వ్యయమిండదు.

3 రోడ్లు, వంతెనలు మున్నగునవి అన్ని ప్రదేశము లందును గలవు. శాంతి చక్కగ కాపాడ బడుచున్నది. న్యాయాధి పతులు నేరములను నిష్పాక్షికముగ విచారింతురు. కోర్టుల వ్యయము బహు స్వల్పము. స్థానిక ప్రభుత్వమును పవిత్ర వంత ముగ భావించి దేశ శ్రేయము నొనగూర్చు నట్లు నిర్వహించు చుందురు.

3803
342
320.5-సా

4 వ్యక్తి స్వాతంత్ర్యమును గౌరవింతురు. ధన భేదములు, వంశ గౌరవములు పాటింపబడవు. అందుచే శాంతి, ఐకమత్యము, దేశములో బెంపొందు జాతీయతను వికసింప జేయు చున్నవి.

సంపూర్ణము.

S. Thumuala.
కాణి. వి. గ్రం. భం.
గ్రంథాలయము
S. Thumuala.

—♦ సవరణ ♦—

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
127	6	Cantous	Cantons
,,	I0	3 64	3164

L. R. Thurmala.

E. R. Thurmond.

1 కైతు రాజ్యాంగ నిర్మాణ సంఘము

వెల రు. 1—0—0.

2 నానాదేశ రాజ్యాంగ నిర్మాణములు

వెల రు. 0—10—0.

పోస్టేజి ప్రత్యేకము.

గ్రంథములు లభించుతావు:—

కల్లూరి చంద్రమౌళి,

బి. యస్. సి. (ఎబర్డీన్)

మోపర్రు పోస్టు.

(Via) తెనాలి (గుంటూరు జిల్లా).

లేక

కృష్ణా ఫ్యానీస్టోర్సు,

తెనాలి.